




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 03 సోమవారం ఫిబ్రవరి 2025 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 139
Navabhoomi daily fallows..
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur


# విశ్వవిజేత భారత్

- జయహెూ వండర్ వుమెన్
- అండర్ -19 ఉమెన్స్ టీ20లో భారత్ విజేత
- సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో భారత్ అఖండ విజయం
- బ్యాటింగ్,బౌలింగ్‌లో సత్తా చాటిన త్రిష

2



**కేప్‌టౌన్-నవభూమిబ్యూరో**

అండర్ -19 ఉమెన్స్ టీ20 లో భారత్ విశ్వవిజేతగా నిలిచింది. 2025 వరల్డ్ కప్ లో గెలిచింది. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో అఖండ విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ సాధించిన సఫారీ జట్టు కేవలం 82 పరుగులకే ఆలౌటైంది. మన బౌలర్లు సఫారీ జట్టుపై విజృంభించారు.త్రిష 3, పరునిక, ఆయూషి, వైష్ణవి తలో 2, షబ్నమ్ 1 వికెట్ దక్కించుకున్నారు.దీంతో సౌతాఫ్రికా జట్టు కేవలం 82 పరుగులే చేసి ఆలౌట్ అయింది. ఇక సఫారీలు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని టీమ్‌ఇండియా 11.2 ఓవర్లలో 1 వికెట్‌కోల్పోయి ఛేదించారు. తొలి ఓవర్లోనే 18 పరుగులు రాబట్టారు. తెలుగమ్మాయి గొంగడి త్రిష (44 పరుగులుబీ 33 బంతుల్లో: 8-4) దూకుడుగా ఆడి అదరగొట్టింది. సనికె చక్లె (26 పరుగులు)కూడా రాణించింది. సౌతాఫ్రికా బౌలర్లలో రెనెకె 1 వికెట్ దక్కించుకుంది. ఈ విజయంతో భారత్ రెండోసారి ఛాంపియన్ గా నిలిచింది.తెలుగు క్రీడాకారిణి గొంగడి త్రిష టోర్నీ మొత్తం బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటింది.

# సీబీఐ మెరుపుదాడి

- యూనివర్శిటీ వీసీ సహా 10 మంది అరెస్ట్
- కోనేరు లక్ష్మయ్య యూనివర్శిటీ(కెఎల్‌యూ)లో తనిఖీలు
- నాక్ రేటింగ్స్ కోసం ముడుపులు ఇచ్చినట్లు ఫిర్యాదులు
- ఇది రుజువవ్వడంతో వీసీ జీవీ సారథి వర్మ అరెస్టు
- దేశవ్యాప్తంగా 20 ప్రాంతాల్లో సీబీఐ అధికారులు




**గుంటూరు-నవభూమిబ్యూరో**

గుంటూరులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అధికారులు మెరుపుదాడికి దిగారు. గుంటూరులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అధికారులు మెరుపుదాడికి దిగారు. ఇందులో భాగంగా.. కోనేరు లక్ష్మయ్య యూనివర్శిటీ (కే.ఎల్.యూ)లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో.. మెరుగైన నాక్ రేటింగ్స్ కోసం లక్షల రూపాయలు ముడుపులు ఇచ్చినట్లు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది. గుంటూరులో కే.ఎల్.యూనివర్శిటీపై సీబీఐ అధికారులు మెరుపుదాడికి దిగారు. నాక్ కు లక్షల రుపాయల మేర ముడుపులు ఇచ్చారనే ఫిర్యాదుల నేపథ్యంలో ఈ దాడులు చేపట్టగా.. అవి రుజువైనట్లు తెలుస్తోంది. దీంతో... కేఎల్ యూనివర్శిటీ వీసీ జీవీ సారథి వర్మను అధికారులు అరెస్ట్ చేశారని అంటున్నారు. %ూశ్రీంశీ =ఝు౧% - ముద్రగడను తట్టి లేపుతున్నారా ? ఈ క్రమంలో గుంటూరుతో పాటు దేశవ్యాప్తంగా పలు ఉన్నత విద్యాసంస్థలపై ఏకకాలంలో ఈ దాడులు కొనసాగాయి. దీనికోసం దాదాపు 15 కు సీబీఐ అధికారుల టీమ్స్ రంగంలోకి దిగినట్లు చెబుతున్నారు. ఈ ముడుపులు అందుకున్నట్లు చెబుతున్న నాక్ టీమ్ సభ్యులపైనా సీబీఐ చర్యలకు ఉపక్రమించినట్లు చెబుతున్నారు. కాగా.. గుంటూరులోని వడ్డేశ్వరంలో కేఎల్ యూనివర్శిటీ ఉంది. దీనికి బెస్ట్ అక్రిడేషన్ రేటింగ్ కోసం లంచం ఇచ్చారంటూ పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో ఆ ఫిర్యాదులకు సంబంధించి కొన్ని సాక్ష్యాలు తమ చేతికి చిక్కడంతో సీబీఐ అధికారులు మెరుపుదాడులకు దిగారని అంటున్నారు. ఈ క్రమంలో గుంటూరుతో పాటు విజయవాడ, బెంగళూరు, చెన్నై, భోపాల్, బిలాస్ పూర్, న్యూఢిల్లీ సహా దేశవ్యాప్తంగా 20 ప్రాంతాల్లో సీబీఐ అధికారులు సోదాలు నిర్వహించినట్లు చెబుతున్నారు. ఈ సమయంలో... యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ జీవీ సారథి వర్మతో పాటు మరో 10 మందిని అరెస్ట్ చేయగా.. మరో 14 మందిపై కేసు నమోదు చేసినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో.. సుమారు 37 లక్షల రూపాయల నగదుతో పాటు ఆరు ల్యాప్ టాప్ లు, ఒక ఐఫోన్ 16ప్రో ఫోన్, ఒక బంగారు నాణెం, అమెరికన్ టూరిస్టర్ ట్రాలీ బ్యాగ్‌ను సీజ్ చేసినట్లు తెలుస్తోంది.

# బీసీలే టాప్!



- బీసీలకు న్యాయం చేయాలనేదే తమ ఆకాంక్ష: మంత్రి ఉత్తం
- కులగణన అంశంపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ
- తెలంగాణ రాష్ట్రంలో బీసీల సంఖ్యే ఎక్కువ
- కులగణన సర్వేలో బీసీల జనాభా 46.25 శాతం
- రాష్ట్రంలో ఎస్సీల జనాభా 17.43 శాతం
- ముస్లిం మైనారిటీల బీసీల జనాభా 10.08 శాతం

2




**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

వెనుకబడిన తరగతులకు న్యాయం చేయాలనేదే తమ ఆకాంక్ష అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ప్లానింగ్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా .. రాష్ట్రంలో కుల గణన అంశంపై మంత్రివర్గ ఉప సంఘానికి నివేదిక అందజేశారు. కులగణన అంశంపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ ముగిసిన అనంతరం ఉత్తంకుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకు రాష్ట్రంలో సామాజిక, కులగణన సర్వే చేపట్టామన్నారు. "స్వాతంత్ర్యం పూర్వం నుంచి మనదేశంలో జనగణన జరుగుతోంది. అసలైన పేదలను గుర్తించేందుకు కులగణన మాత్రం జరగలేదు. రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులగణన చేయాలని అసెంబ్లీ తీర్మానించింది. బలహీనవర్గాల అభ్యున్నతికి అవసరమైన వివరాల సేకరణకు కులగణన చేపట్టాం. సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9 శాతం (3.50 కోట్ల మంది) మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం (16లక్షల మంది) వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి ఇతర అంశాలపై సమగ్ర అధ్యయనం జరిగింది. సర్వేను అడ్డుకోవాలని కొందరు ప్రయత్నించినా.. అధికారులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈనెల 4న మంత్రివర్గం ముందు కులగణన సర్వే నివేదిక ప్రవేశపెడతాం. కేబినెట్లో చర్చించి వెంటనే శాసనసభలో ప్రవేశ పెడతాం. సమాజంలో విప్లవాత్మక

# ముద్రగడ నివాసంపై దాడి

- జనసేనకు కౌంటర్‌గా ముద్రగడ గతంలో కీలక వ్యాఖ్యలు
- చంద్రబాబుతో పవన్ పొత్తు పెట్టుకోవడాన్ని జీర్ణించుకోలేని ముద్రగడ
- వైసీపీ ఓటమి తర్వాత నిమ్మకుండా ఉండిపోయిన ముద్రగడ
- ట్రాక్టర్‌తో ముద్రగడ నివాసంపై జనసైనికుడి దాడి
- ముద్రగడ అనుచరులు అతన్ని పట్టుకొని పోలీసులకు అప్పగింత



**గుంటూరు-నవభూమిబ్యూరో**

జనసేనకు కౌంటర్‌గా ముద్రగడ గతంలో కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో కీలకంగా వ్యవహరించినట్లు కనిపించిన కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి, వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం.. ఇటీవల కాస్త కామ్ అయినట్లు కనిపిస్తున్నారని అంటున్నారు. ప్రధానంగా జనసేనకు కౌంటర్‌గా ముద్రగడ గతంలో కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ప్రధానంగా చంద్రబాబుతో పవన్ కల్యాణ్ పొత్తు పెట్టుకోవడాన్ని ఏమాత్రం జీర్ణించుకోలేకపోయిన ముద్రగడ పద్మనాభం ఆ సమయంలో సంచలన వ్యాఖ్యలు చేశారని అంటారు. ఇదే సమయంలో... ముద్రగడ వర్సెస్ జనసేన అనే ఎపిసోడ్ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తన పేరుతో ఫేక్ వార్తలు క్రియేట్ చేస్తున్నారని ముద్రగడ ఆరోపించిన సంగతి తెలిసిందే.తనపై సోషల్ మీడియా వేదికగా జనసైనికులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు! తనకు ఫోన్ చేసి బూతులు తిడుతున్నారని ఆయన గతంలో చెప్పిన పరిస్థితి! అయితే.. 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం ఈ రభసకు సంబంధించిన వార్తలు పెద్దగా కనిపించలేదు. వైసీపీ ఘోర ఓటమితో ముద్రగడ సైలెంట్ అయిపోతే.. పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం అవ్వడంతో జనసైనికులు కామ్ అయిపోయినట్లు ప్రచారం జరిగింది. ఈ సమయంలో ఓ కీలక పరిణామం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... ముద్రగడ పద్మనాభం నివాసంపై ఓ వ్యక్తి దాడి చేశాడు. ఎవరూ ఊహించని విధంగా ట్రాక్టర్ వేసుకుని వచ్చి ఇంటిని గుద్దేశాడు. మాజీ మంత్రి, కాపు ఉద్యమ నాయకుడు, వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం నివాసంపై ఆదివారం తెల్లవారుజామున దాడి జరిగింది. ఈ సమయంలో... జై జనసేన అంటూ ఓ వ్యక్తి ట్రాక్టర్ డ్రైవ్ చేస్తూ వచ్చి కిర్లంపూడి లోని ఆయన ఇంటి గేటును గట్టిగా ఢీకొట్టి, తోసుకుంటూ లోనికి వెళ్లాడు. అనంతరం అదే ట్రాక్టర్ తో కారును బలంగా ఢీకొట్టాడు. ఈ సమయంలో పెద్ద శబ్దం రావడంతో ముద్రగడ పద్మనాభం ఇంటిలో నుంచి బయటకు వచ్చారు. ఆ ట్రాక్టర్ డ్రైవర్‌ను పోలీసులకు అప్పగించారు. ఈ విషయం ఒక్కసారిగా స్థానికంగా సంచలనంగా మారింది.. విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు పెద్ద ఎత్తున ఆయన నివాసానికి చేరుకున్నారు.

# విదేశాల్లో చికిత్సకు శ్రీతేజ్?

- కంట కన్నీరొలికిస్తున్న శ్రీతేజ్ పరిస్థితి
- 56 రోజుల నుంచి కిమ్స్‌లో చికిత్స
- ఆరోగ్య పరిస్థితిపై మార్పులేని శ్రీతేజ్
- విదేశాలకు తరలించి,చికిత్స జరిపిస్తామని ప్రకటించిన నిర్మాత బన్నివాసు

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో నాలుగోతేదీ రాత్రి జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే 32 సంవత్సరాల మహిళ మృతి చెందింది. అదే ఘటనలో ఆమె తొమ్మిదేళ్ల కుమారుడు శ్రీతేజ్ గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో 56 రోజుల నుంచి చికిత్స పొందుతున్నారు. ఈరోజు వరకు ఆ బాలుడి ఆరోగ్య పరిస్థితిలో ఎటువంటి మార్పు చోటుచేసుకోలేదు. దీనిపై ఆ బాలుడి కుటుంబ సభ్యులంతా ఆందోళన చెందుతున్నారు. పుష్ప2 సినిమా బెనిఫిట్ షో చూసేందుకు సంధ్య థియేటర్ కు అల్లు అర్జున్ రావడం.. అభిమానులంతా తోసుకోవడంతో తొక్కిసలాట జరిగింది. ఆ తర్వాత జరిగిన పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. సొంతంగా ఊపిరి తీసుకుంటుండటంతో శ్రీతేజ్ చికిత్స కోసం చేస్తున్న ఖర్చును తామే భరిస్తున్నామని అల్లు అర్జున్ టీం ప్రకటించింది. అయితే అదంతా అబద్ధమని, ఖర్చును ప్రభుత్వమే భరిస్తోందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ప్రకటించారు. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న శ్రీతేజ్ పరిస్థితిలో ఎటువంటి మార్పు లేకపోవడంతో మెరుగైన చికిత్స కోసం విదేశాలకు తరలించాలనే నిర్ణయాన్ని తీసుకున్న నిర్మాత బన్నీవాసు ప్రకటించారు. కొంతకాలం ఐసీయూలో ఉన్న శ్రీతేజ్ తర్వాత సొంతంగా ఊపిరి పీల్చుకుంటుండటంతో వేరే గదికి మార్చారు. ఇప్పటివరకు ఆ బాలుడిని పేరు పెట్టి పిలిచినా కళ్లు తెరిచి చూడలేకపోతుండటంతోపాటు నోరు విప్పి ఏమీ మాట్లాడలేకపోతున్నాడు. శ్రీతేజ్ కు ఆహారాన్ని ద్రవరూపంలో అందిస్తున్నారు. ఇందుకు ముక్కు దగ్గర సన్నని గొట్టం ఏర్పాటుచేసి దానిద్వారా ఆహారాన్ని పంపిస్తున్నారు. ఎప్పటిలోగా కోలుకుంటాడు అనే విషయాన్ని వైద్యులు కూడా చెప్పలేకపోతున్నారు. వాస్తవానికి తొక్కిసలాట జరిగిన సమయంలో శ్రీతేజ్ స్పృహ తప్పి పడిపోయాడు. శ్రీతేజ్‌ను గమనించిన పోలీసులు ఆ బాలుడి ఊపిరి ఆగిపోయిందని గమనిం

# వైసీపీ ఫీజు పోరుకు ఈసీ బ్రేక్?

- 5న రాష్ట్రవ్యాప్తంగా ఫీజు పోరు తలపెట్టిన వైసీపీ
- వైఎస్ఆర్సీపీ నేతలు పోస్టర్లను సైతం విడుదల
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావడంతో ఈసీ బ్రేక్
- మళ్లీ ఎప్పుడు ఫీజు పోరు తలపెడతారో నిర్ణయించని వైసీపీ

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం-జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధపడుతోంది వైఎస్ఆర్ కాంగ్రెస్. ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ మరో ఉద్యమానికి సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ నెల 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఫీజు పోరుకు తలపెట్టింది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, పార్టీ శ్రేణులు సిద్ధపడుతున్నారు. దీనికి సంబంధించి వైఎస్ఆర్సీపీ నేతలు పోస్టర్లను సైతం విడుదల చేశారు. అన్ని జిల్లాల్లోనూ పోస్టర్ల కార్యక్రమాన్ని ఇదివరకే చేపట్టారు. జగన్‌కు మోదీ అస్త్రం-చంద్రబాబుపై గురి తల్లికి వందనం కింద 3,900 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించకుండా చంద్రబాబు వేధిస్తోన్నారంటూ వైసీపీ నాయకులు మండిపడుతున్నారు. బకాయిలు ఉన్నందున విద్యార్థులకు కళాశాలు,

# రేపు తెలంగాణ అసెంబ్లీ..

- సభ ముందుకు కీలక నివేదికలు
- కులగణన, నివేదిక, ఎస్సీ వర్గీకరణ అంశాలపై చర్చించి కేబినెట్ నిర్ణయం


**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి ప్రత్యేక సమావేశాలను ఫిబ్రవరి 4న నిర్వహించనున్నారు. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి నరసింహాచార్యులు ఆదివారం ప్రకటన జారీ చేశారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు.. మంగళవారం 10 గంటలకు తెలంగాణ కేబినెట్ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో బీసీ సబ్ కమిటీ కులగణన నివేదిక, ఎస్సీ వర్గీకరణపై ఏక సభ్య కమిటీ కమిషన్ నివేదికను కేబినెట్‌కు అందజేస్తారు. కులగణన, నివేదిక, ఎస్సీ వర్గీకరణ అంశాలపై చర్చించి కేబినెట్ నిర్ణయం తీసుకుంటుంది. మంత్రివర్గ సమావేశం అనంతరం 11 గంటలకు 2లో

# మండే ఎండలు

- చలి కాలం వెళ్లక ముందే సూర్యుడి భగభగలు
- ఫిబ్రవరి మాసం మొదటి రోజే గరిష్ట ఉష్ణోగ్రతలు
- హైదరాబాద్‌లో గరిష్ట ఉష్ణోగ్రత 34.4 డిగ్రీలు ఉండగా.. కనిష్ట ఉష్ణోగ్రత 17.7 డిగ్రీలుగా
- ఉక్కబోత..కరెంటు కోతల కాలం ప్రారంభం

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

అప్పుడే ఎండలు.. మంట పుట్టిస్తున్న సూరీడు అందుకు భిన్నంగా జనవరి చివరి నుంచే భానుడి భగభగలు ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. చలికాలం తరవాత ఎండా కాలం మామూలే. మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా చలికాలం పూర్తిగా కాకుండానే ఎండాకాలం ఎంట్రీ ఇచ్చేసిందా? అన్నట్లుగా ఎండలు మండుతున్నాయి. సాధారణంగా ఎండా కాలం మొదలైన కొద్ది రోజులకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. అందుకు భిన్నంగా జనవరి చివరి నుంచే భానుడి భగభగలు ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఫిబ్రవరి మొదటి రోజున రెండు తెలుగు రాష్ట్రాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శనివారం హైదరాబాద్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రత 34.4 డిగ్రీలు ఉండగా.. కనిష్ఠ ఉష్ణోగ్రత 17.7 డిగ్రీలుగా నమోదైంది. ఉదయం వేళలో పొగ మంచు దట్టంగా కమ్మేస్తున్నా.. పది గంటల తర్వాత నుంచి ఎండలు మండుతున్నాయి. సరాసరిన గరిష్ఠ.. కనిష్ఠ ఉష్ణోగ్రతల విషయానికి వస్తే.. రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ఉక్కపోతతో పాటు.. ఎండా కాలం అప్పుడే వచ్చేసిందన్న భావన వ్యక్తమవుతోంది. సాధారణంగా ఎండా కాలం

# బాబా రాందేవ్‌పై అరెస్ట్ వారెంట్..

- పతంజలి ఎండీ ఆచార్య బాలకృష్ణపైనా జారీ
- తప్పుడు ప్రకటనల కేసులో కోర్టు ఆదేశాలు
- 15న మరోసారి కేసు విచారించనున్న కేరళ కోర్టు

**తిరువనంతపురం-నవభూమిబ్యూరో**

ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్‌పై కేరళ కోర్టు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. 3

## ఏపీలో పెన్షనర్లకు

# మరో షాక్

- ఈసారి 18 వేల మంది అవుట్?
- రాష్ట్రవ్యాప్తంగా వెరిఫికేషన్‌లో బయటపడిన నకిలీలు
- వేలాది మంది నకిలీలున్నట్లు తేల్చిన సర్కార్
- అనర్హులతో కలిసి 18వేల మందికి చెక్

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** పీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దాదాపు 65 లక్షల మందికి అసరా పెన్షన్లు లభించేవి. ఆరు నెలల క్రితం



# గ్రామ సింహం దెబ్బకు పరుగులు పెట్టిన చిరుత..

**కొమురంభీమ్:-నవభూమి:**ఇటీవల కాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో చిరుతలు, పెద్దపులులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాల సంచారం గ్రామాల్లో బాగా పెరిగిపోయింది. అటవీ ప్రాంతాలు తగ్గిపోతుండడం, ఆహార సమస్య తలెత్తుతుండడంతో అవి జనావాసాల్లోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఆవులు, గేదెలు, కుక్కలు వంటి జంతువులపై చిరుతలు, పెద్దపులులు దాడి చేస్తూ తినేస్తున్నాయి. పశువులు మేపేందుకు



వెళ్లిన పలువురు కాపరులు, రైతులపైనా దాడులు చేసిన ఘటనలు అనేకం కనిపిస్తున్నాయి.

ఇలాంటి ఘటనలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. గతంలో ఎప్పుడో ఓసారి మాత్రమే వన్యమృగాల సంచారం గురించి వార్తలు వినిపిస్తుండేవి. కానీ ఇటీవల కాలంలో రెండు, మూడు రోజులకోసారి చిరుతలు, పెద్దపులుల సంచారంపై కథనాలు వెలువడుతున్నాయి. వాటికి సంబంధించిన వీడియోలు సైతం సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారుతున్నాయి.

## హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేజ్.. ఇప్పట్లో ట్రైన్ పట్టాలెక్కే ఛాన్స్ లేదా..?



**హైదరాబాద్-నవభూమి:**హైదరాబాద్ ప్రజా రవాణాలో మెట్రోది కీలక పాత్ర. నగరంలో ప్రతి రోజూ దాదాపు 5 లక్షల మంది మెట్రోలో ప్రయాణాలు సాగిస్తుంటారు. నగరం ఓ మూల నుంచి మరో మూలకు వేగంగా, సుఖవంతంగా చేరుకునేందుకు ఎక్కువ మంది ప్రయాణికులు మెట్రోను ఆశ్రయిస్తుంటారు. ప్రస్తుతం ఎల్బీనగర్- మియాపూర్, జేబీఎస్- ఎంజీబీఎస్, నాగోల్- రాయదుర్గం మూడు కారిడార్లలో మెట్రో పరుగులు పెడుతోంది. దాదాపు 30కి పైగా ట్రైన్లు ప్రయాణికులకు అందుబాటులో ఉన్నాయి. నగర విస్తరణ దృష్ట్యా మరిన్ని ప్రాంతాలకు మెట్రోను విస్తరించాలని రేవంత్ సర్కార్ డిసైడ్ అయ్యింది. మెట్రో సెకండ్ ఫేజ్‌లో భాగంగా.. కొత్తగా ఐదు కారిడార్లకు సిద్ధమయ్యారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్-హయత్‌నగర్‌కు, ఎల్బీనగర్ నుంచి శివరాంపల్లి మీదుగా శంషాబాద్ విమానాశ్రయానికి, ఎంజీబీఎస్ నుంచి ఓల్డ్ సిటీ మీదుగా చాంద్రాయణగుట్టకు, మియాపూర్ నుంచి పటాన్‌చెరు, మైండ్ స్పేస్ నుంచి ఎయిర్‌పోర్టు వరకు మెట్రోను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు ప్రాజెక్టు డీపీఆర్ సైతం సిద్ధం చేసి ఆమోదం కోసం కేంద్రానికి పంపారు. పలుమార్లు సీఎం రేవంత్ రెడ్డి సహా, ఇతర మంత్రులు కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తులు చేశారు. అయితే కేంద్ర బడ్జెట్‌లో మెట్రోకు కేటాయింపులు పూర్తి స్థాయిలో జరగలేదు. దేశవ్యాప్తంగా మెట్రో రైలు ప్రాజెక్టులకు కేవలం రూ.31వేల కోట్ల కేటాయింపులు మాత్రమే జరిగాయి. హైదరాబాద్ మెట్రోకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అడిగినప్పటికీ బడ్జెట్‌లో ఎక్కడా ప్రత్యేక ప్రస్తావన జరగలేదు. రూ.24 వేల కోట్ల అంచనా వ్యయంతో హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేజ్ నిర్మించతలపెట్టగా.. బడ్జెట్‌లో నిధులు మాత్రం కేటాయించలేదు. దేశవ్యాప్తంగా రూ.31 వేలు కేటాయిస్తే అందులో హైదరాబాద్ మెట్రోకు ఏ మేరకు నిధులు దక్కుతాయోనన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. కేంద్ర ప్రభుత్వం చేయూత అందిస్తేనే మెట్రో సెకండ్ ఫేజ్ పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు. కానీ బడ్జెట్‌లో కేటాయింపులు లేకపోవటంతో.. ఇప్పట్లో ప్రాజెక్టు పట్టాలెక్కే అవకాశం లేకుండా పోయిందని అధికారులు అంటున్నారు. ఇక హైదరాబాద్ రూపురేఖలను మార్చేసేందుకు మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టు చేపట్టగా.. ఆ ప్రాజెక్టు నిధులు కేటాయించాలన్న ప్రభుత్వ వినతులను కూడా కేంద్రం పట్టించుకోలేదు. వేలాది కోట్ల రూపాయల మూసీ ప్రాజెక్టుకు.. బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా దక్కలేదు.

## పాతబస్తీ, జీడిమెట్లలలో అగ్ని ప్రమాదం..



**హైదరాబాద్-నవభూమి:**రాష్ట్రంలో వరుస అగ్ని ప్రమాదాలు నగరవాసులను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఎప్పుడు ఎటువైపు నుంచి అగ్నిప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. తాజాగా పాతబస్తి జీడిమెట్ల లో అగ్నిప్రమాదాలు జరిగాయి. పాతబస్తి, కిషన్ బాగ్ ఎక్స్ రోడ్ సమీపంలోని ఆదివారం తెల్లవారుజామున ఓ భవనంలోని సెల్లార్‌లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, కిషన్ బాగ్ కార్పరేటర్ సంఘటన ప్రదేశానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఆ భవనంలో ఉన్న వారిని పోలీసులు క్షేమంగా బయటకు తీసుకువచ్చారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్ని ప్రమాదం వల్ల భవనం పై అంతస్తులోనూ దట్టమైన పొగ అలుముకుంది. బహదూర్ పురా ఎంఐఎం ఎమ్మెల్యే దగ్గరుండి సహాయక చర్యలు సమీక్షిస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. కాగా పాతబస్తీలో తరుచూ అగ్ని ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. గత కొద్ది రోజుల క్రితం మాదన్నపేట చౌరస్తాలో ఓ తుక్కు గోదాంలో మంటలు చెలరేగాయి. మంటలను అదుపు చేయడానికి.. అగ్నిమాపక సిబ్బంది దాదాపు ఆరుగంటల పాటు శ్రమించారు. ఇక రానున్నది వేసవికాలం కావడంతో అగ్నిప్రమాదాలు మరింత పెరిగే అవకాశం ఉంటుందని.. అందరూ జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. మరోవైపు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దాసరి సంజీవయ్య కాలనీలోని ఓ ఇంటిలో ఆదివారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. జలగం సాయి సత్య శ్రీనివాస్ (32) ఇంటిలో మంటలు చెలరేగడంతో తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఆంధ్రప్రదేశ్, రాజమండ్రికి చెందిన సత్య శ్రీనివాస్, పటాన్‌చెరు, రుద్రారంలోని ఓ కెమికల్ కంపెనీలో పని చేస్తున్నాడు. మృతుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా, లేక ప్రమాదవశాత్తు చెలరేగిన మంటలకు అగ్నికి ఆహుతయ్యాడా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అరెస్టు.. విచారణ చేస్తున్న పోలీసులు..

**హైదరాబాద్-నవభూమి:**గచ్చిబౌలి ప్రిజమ్ పబ్‌లో శనివారం రాత్రి జరిగిన కాల్పుల ఘటన తెలంగాణ వ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. పోలీసులపై కాల్పులకు తెగబడిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్‌ను పోలీసులు ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు ఇవాళ(ఆదివారం) విచారణ చేస్తున్నారు. నిందితుడు ప్రభాకర్‌పై తెలుగు రాష్ట్రాల్లో 80 కేసులు ఉన్నాయన్న వార్త ఇప్పుడు సంచలనంగా మారుతోంది.

హైదరాబాద్ మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల ఓ చోరీ జరిగింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అక్కడ దొరికిన వేలిముద్రలు, సీసీ కెమెరాలను పరిశీలించారు. నిందితుడు మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ప్రభాకర్‌గా గుర్తించారు. అతనిపై 80 కేసులు ఉన్నాయని, 2023 నుంచి తప్పించుకుని తిరుగుతున్నట్లు తేల్చారు. తెలివిగా దొంగతనాలు చేయడంతో ప్రభాకర్ దిట్ట. ముఖానికి మాస్క్ ధరిస్తూ.. ఏ చిన్న క్లూ లేకుండా చోరీలకు పాల్పడుతుంటాడు. అలా సంపాదించిన నగదుతో జల్సాలు చేస్తుంటాడు.

# సిరిసిల్ల జిల్లాలో అమానవీయ ఘటన.. సొంతిల్లు లేక రాత్రంతా అంబులెన్స్‌లోనే మృతదేహం..!



వారిది రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద చేనేత కుటుంబం. సొంత ఇల్లు కూడా లేదు. అద్దె ఇంట్లోనే కాలం వెల్లదీస్తున్నారు. ఇంటి పెద్ద అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతదేహాన్ని అద్దె ఇంట్లోకి తీసుకెళ్లలేని పరిస్థితి. సొంత గూడు లేకపోవటంతో.. రాత్రంతా అంబులెన్స్‌లోనే మృతదేహాన్ని ఉంచారు. కుటుంబ సభ్యులు కూడా అంబులెన్స్‌లోనే తెల్లవారే వరకు గడిపారు. ఆ తర్వాత మృతదేహాన్ని నడి వీధిలోనే ఉంచి అంత్యక్రియలకు ఏర్పాటు చేశారు. ఈ హృదయవిదారకర ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటు చేసుకుంది.

వివరాల్లోకి వెళితే.. సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన సంతోష్ అనే వ్యక్తి చేనేత కార్మికుడు. అతడికి భార్య, ముగ్గురు ఆడ పిల్లలు, ఓ కుమారుడు సంతానం. సంతోష్‌ది నిరుపేద కుటుంబం కావటంతో సొంతిల్లు కట్టుకోలేదు. పట్టణంలోని అద్దె ఇంట్లోనే ఉంటూ చేనేత కార్మికుడిగా జీవనం సాగిస్తున్నాడు. అయితే గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సంతోష్.. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడు. దీంతో హాస్పిటల్ సిబ్బంది మృతదేహాన్ని అప్పగించారు. అయితే వారికి పట్టణంలో సొంతిల్లు లేదు. అద్దె ఇంట్లోకి తీసుకువెళ్లలేని పరిస్థితి. ఏం చేయాలో తోచని ఆ కుటుంబ సభ్యులు.. అంబులెన్స్‌లోనే రాత్రంతా శవాన్ని ఉంచారు. మృతదేహంతో పాటు కుటుంబ సభ్యులు కూడా రాత్రంతా నడిరోడ్డుపైనే గడిపారు.

ఈ ఘటన చూసి చలించి పోయిన కొందరు స్థానికులు తోచినంత సాయం చేసి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. విషయం తెలుసుకున్న సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి సంతోష్ కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పించారు. ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. కాగా, జిల్లా కలెక్టర్ ఘటనపై స్పందించారు. ఆ కుటుంబ పరిస్థితికి చలించిపోయి డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేశారు. అంత్యక్రియలకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో స్థానికులు, అధికారుల సాయంతో సంతోష్ అంత్యక్రియలు పూర్తి చేశారు.

# భర్తకు తెలియకుండా వ్యక్తికి అప్పు.. అతడు తిరిగి చెల్లించకపోవటంతో కఠిన నిర్ణయం..!



**హైదరాబాద్-నవభూమి:** భర్తకు తెలియకుండా ఓ వ్యక్తికి అప్పు ఇచ్చింది. ఆపదలో ఉన్నానంటే పెద్ద మనసుతో డబ్బులు ఇచ్చింది. అయితే అప్పు తీసుకున్న వ్యక్తి డబ్బులు తిరిగి ఇవ్వలేదు. ఈ విషయం భర్తకు తెలిసి ఇంట్లో గొడవలు మొదలయ్యాయి. దీంతో మనస్తాపం చెందిన మహిళ.. కఠిన నిర్ణయం తీసుకుంది. ఇక బతకటం కష్టమని ఉరేసుకొని ప్రాణాలు తీసుకుంది. ఈ ఘటన హైదరాబాద్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. చందు, లావణ్య దంపతులు టీఎస్ఐఐసీ కాలనీలో ఉంటున్నారు. చందు ఓ ప్రైవేటు కంపెనీలో జాబ్ చేస్తుండగా.. లావణ్య టైలర్‌గా పని చేస్తోంది. అయికే వీపిరి తొమ్మిది నెలల క్రితం శివరామ్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. అతడికి రూ.2 లక్షలు అప్పుగా ఇచ్చారు. ఆ తర్వాత మరోసారి మరోసారి డబ్బులు కావాలని శివరామ్ లావణ్యను కోరాడు. వడ్డీకి ఆశపడ్డ లావణ్య ఈ సారి భర్తకు తెలియకుండా బంగారు నగలు తాకట్టుపెట్టి రూ.3 లక్షలు అప్పుగా ఇచ్చింది. అయితే తీసుకున్న అప్పు అతడి తిరిగి ఇవ్వలేదు. ఆ తర్వాత విషయం భర్త చందుకు తెలిసింది. గతంలో ఇచ్చిన రెండు లక్షలే ఇంకా ఇవ్వలేదని.. మళ్లీ డబ్బులు ఎందుకు ఇచ్చావని చందు లావణ్యపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. డబ్బు ఇవ్వాలని శివరామ్ గట్టిగా అడగ్గా.. అతడు దాటవేస్తూ వస్తున్నాడు. గత నెల 30న డబ్బుల విషయంలో భార్యభర్తల మధ్య తీవ్ర స్థాయిలో గొడవ జరిగింది. దీంతో శివరామ్‌కి లావణ్య ఫోన్ చేసి డబ్బులు ఇవ్వాలని కోరింది. నీ వల్లే తన భర్తతో గొడవలు జరుగుతున్నాయని చెప్పింది. అనంతరం జనవరి 31న ఇంట్లోని తన గదికి వెళ్లి ఫ్యాన్‌కు ఉరేసుకుంది. కొద్ది నిమిషాల్లోనే ఇంటికి వచ్చిన భర్త ఫ్యాన్‌కు వేలాడుతున్న ఆమెను చూసి షాకయ్యాడు. ఆమెను వెంటనే సమీపంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఆమె మృతి చెందింది. తన భార్య లావణ్య చావుకు శివారమే కారణమని చందు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.


## బీసీలే టాప్!

(1వపేజీ తరువాయి)మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ముందుకెళ్తోంది” అని మంత్రి ఉత్తమ్ వివరించారు. సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

**కులగణన సర్వేలోని ముఖ్యాంశాలు...**

- తెలంగాణలోని 3,54,77,554 మంది వివరాల నమోదు.
- మొత్తం 1,12,15,131 కుటుంబాల వివరాలు నమోదు
- కులగణన సర్వేలో పాల్గొన్న జనాభా 90,90 శాతం
- సర్వేలో పాల్గొనని జనాభా 3.10 శాతం
- కులగణన సర్వే ప్రకారం రాష్ట్రంలో ఎస్సీల జనాభా 17.43 శాతం
- ఎస్టీల జనాభా 10.45 శాతం
- ముస్లిం మైనారిటీల బీసీల జనాభా 10.08
- ముస్లిం మైనారిటీ బీసీలు సహా మొత్తం బీసీల జనాభా 56.33 శాతం
- ముస్లిం మైనారిటీ ఓసీల జనాభా 2.3 శాతం
- రాష్ట్రంలో మొత్తం ముస్లిం మైనారిటీల జనాభా 12.56 శాతం
- రాష్ట్రంలో మొత్తం ఓసీల జనాభా 15.79 శాతం

## బత్తుల ప్రభాకర్ నేరాలు చిట్టా మామూలుగా లేదు



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్ నగరం గచ్చిబౌలిలోని ప్రిజం పబ్ వద్ద శనివారం రాత్రి పోలీసులపై కాల్పులకు పాల్పడిన నేరస్తుడు బత్తుల ప్రభాకర్ గురించిన సంచలన విషయాలు వెల్లడయ్యాయి. మోస్ట్ వాటెంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్ నేరాల గురించి మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియాకు వెల్లడించారు. బత్తుల ప్రభాకర్ అలియాస్ రాహుల్ రెడ్డి నివాసంలో పోలీసులు తనిఖీలు చేయగా 428 బుల్లెట్లు దొరికాయని తెలిపారు. విచారణలో ప్రభాకర్ ఇచ్చిన సమాచారం మేరకు సోదాలు నిర్వహించినట్లు చెప్పారు. చిత్తూరు జిల్లాకు చెందిన బత్తుల ప్రభాకర్ పాత నేరస్థుడు. 2022 మార్చిలో విచారణ నిమిత్తం ఏపీలోని అనకాపల్లి కోర్టుకు తీసుకెళ్లిన సమయంలో తప్పించుకుపోయాడు. అప్పట్నుంచి పరారీలోనే ఉన్నాడని డీసీపీ తెలిపారు. త శనివారం రాత్రి గచ్చిబౌలిలోని ప్రిజం పబ్ దగ్గర ఉన్నాడనే సమాచారంతో పట్టుకునేందుకు వెళ్లిన కానిస్టేబుల్‌పై కాల్పులు జరిపాడు ప్రభాకర్. దీంతో హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డికి కాలికి బుల్లెట్ గాయమైంది. నిందితుడిని అదుపులోకి తీసుకుని రెండు తొపాకులు, 23 తూటాలు సీజ్ చేశామని డీసీపీ వినీత్ వెల్లడించారు. 2013 నుంచి ప్రభాకర్ నేరాలు చేయడం ప్రారంభించాడని.. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 80 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని డీసీపీ తెలిపారు. తెలంగాణలో 11, ఏపీలో 12 కేసుల్లో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నాడని చెప్పారు. అంతేగాక, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఏపీ, తెలంగాణలో నేరాలకు పాల్పడినట్లు వెల్లడించారు. ఇళ్లలో చోరీ చేయడం రిస్క్ అని శివార్లలోని విద్య సంస్థల్లో దొంగతనాలు చేస్తున్నాడని, దొంగతనం చేసే ముందు రెక్కీ చేస్తాడని డీసీపీ చెప్పారు.

## సెల్ఫీ అడిగిన యువకులపై అఘోరీ దాడి



**సూర్యాపేట-నవభూమిబ్యూరో:** కొన్ని నెలలుగా వివాదాస్పద వ్యాఖ్యలు, చేష్టలతో తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపుతున్న అఘోరీ ఈసారి సూర్యాపేట జిల్లాలో వీరంగం సృష్టించింది. సెల్ఫీలు అడిగిన యువకులపై ‘సెల్ఫీ దిగడానికి నేనేమైనా హీరోయిన్‌నా’ అంటూ దాడికి తెగబడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం కారులో విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న అఘోరీ రాత్రి 9.30 గంటల సమయంలో సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం ఉండ్రుగొండ వద్ద ఉన్న గంగ గుడి, పెద్దమ్మ గుడి స్టేజీ వద్ద ఆగింది. అప్పుడు ఇద్దరు యువకులు అడగడంతో వారితో సెల్ఫీ దిగింది. ఆ తర్వాత మరికొందరు యువకులు కూడా అఘోరీని సెల్ఫీ అడిగారు. దాంతో వారితో దురుసుగా ప్రవర్తించి అర్ధరాత్రి 1.39 గంటల వరకు వీరంగం సృష్టించింది. కారులో నుంచి తల్వార్‌ను తీసుకొచ్చి ఓ యువకుడిపై దాడికి పాల్పడింది. దాంతో అతడికి స్వల్ప గాయాలయ్యాయి. ఆ తర్వాత ఆదివారం ఉదయం రహదారి పక్కన అమరావతి హోటల్ దగ్గర టిఫిన్ కోసం ఆగిన అఘోరీని మరికొందరు యువకులు సెల్ఫీ అడిగారు. ‘సెల్ఫీ దిగడానికి నేనేమైనా హీరోయిన్‌నా’? అంటూ వారిపై దాడి చేసింది. పోలీసులు అక్కడికి చేరుకుని అఘోరీని అక్కడి నుంచి పంపించారు.

## సీఐ నుంచి రూ.1.10 లక్షల వసూల్

### ఇద్దరు విలేకరుల అరెస్టు



**మిర్యాలగూడ-నవభూమి:** సర్కిల్ ఇన్‌స్పెక్టర్(సీఐ)ని బెదిరించి రూ.1.10 లక్షలు వసూలు చేసిన ఇద్దరు జర్నలిస్టులను నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ రాజశేఖర్‌రాజు వివరాలను వెల్లడించారు. మఠ్రిగూడ మండలం వట్టిపల్లికి చెందిన తప్పరి రఘు ఓ డిజిటల్ పేపర్‌లో జిల్లా రిపోర్టర్‌గా, మాడ్గులపల్లి మండలం పాములపాడుకు చెందిన పేరబోయిన ఆంజనేయులు అలియాస్ అంజి రెండు మండలాలకు రిపోర్టర్‌గా చలామణి అవుతున్నారు. ఆ డిజిటల్ పత్రిక బ్యూరో ఎడిటర్ ఆనంద్‌కుమార్ సహకారంతో వీరిద్దరూ జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ.. అధికారులను టార్గెట్‌గా చేసుకుంటూ.. నిరాధారమైన కథనాలను రాసి, బెదిరింపులకు దిగుతున్నారని డీఎస్పీ వివరించారు. “ఈ క్రమంలో మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబును లక్ష్యంగా చేసుకుని, ‘వీరగాథ’ పేరుతో వరుస కథనాలను ప్రచురించి, బెదిరింపులకు దిగారు.

## రేపు తెలంగాణ అసెంబ్లీ..

(1వపేజీ తరువాయి)అసెంబ్లీ, శాసన మండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. శాసనమండలి, అసెంబ్లీలో ఈ రెండు నివేదికలను ప్రవేశపెట్టి చర్చించనున్నారు. అయితే, ఈ సమావేశాలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరవుతారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ రావాలంటూ ఇప్పటికే రేవంత్ రెడ్డి ఆహ్వానించిన విషయం తెలిసిందే. కేబినెట్ సబ్ కమిటీ చేతికి కులగణన నివేదిక ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా రాష్ట్రంలో కులగణన అంశంపై మంత్రివర్గ ఉపసంఘానికి నివేదిక అందజేశారు. ఈ అంశంపై ఉత్తమ్ కుమార్ నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం చర్చించింది. ఈ సమావేశం అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, దామోదర రాజనర్సింహతో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. “లక్ అంటే ఈ రాశులదే ...బృహస్పతి నుంచి ఊహించని గిఫ్ట్” వెనుకబడిన తరగతుల ప్రజలకు న్యాయం చేయాలనేదే తమ ఆకాంక్ష అని తెలిపారు. స్వాతంత్ర్యం ముందు నుంచీ మనదేశంలో జనగణన జరుగుతోందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులగణన చేయాలని అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతికి అవసరమైన వివరాల సేకరణకు కులగణన చేపట్టామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారని చెప్పారు. 96.9 శాతం (3.50 కోట్ల మంది) సర్వేలో పాల్గొని వివరాలు అందించారని మంత్రి ఉత్తమ్ తెలిపారు. 3.1 శాతం మంది అంటే 16 లక్షల మంది వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదని వెల్లడించారు. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి ఇతర అంశాలపై సమగ్ర అధ్యయనం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ఏ వర్గం జనాభా ఎంత ఉందో ప్రభుత్వం దగ్గర డేటా ఉందని.. బీసీ జనాభా 46.25 శాతం ఉందని తెలిపారు. సామాజిక న్యాయం కోసమే సర్వే చేసినట్లు మంత్రి తెలిపారు. సర్వేను అడ్డుకోవాలని కొందరు ప్రయత్నించినా.. అధికారులు విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఫిబ్రవరి 4న మంత్రివర్గం ముందు కులగణన సర్వే నివేదికను ప్రవేశపెడతామన్నారు. కేబినెట్‌లో చర్చించి వెంటనే శాసనసభలో ప్రవేశపెడతామని తెలిపారు. సమాజంలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి ఉత్తమ్ వివరించారు.

## మండే ఎండలు

(1వపేజీ తరువాయి)శివరాత్రి రోజు నుంచి మొదలవుతా యన్న సంగతి తెలిసిందే. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు ఎండాకాలాన్ని మరింత త్వరగా వచ్చేలా చేశాయని చెప్పాలి. జనవరి చివరి వారం నుంచి ఉష్ణోగ్రతలు పెరిగిన వేళ.. వేసవి కాలంలో కీలకమైన మార్చి.. ఏప్రిల్.. మే నెలల సంగతేంటి? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. ప్రస్తుతం ఉపరితల గాలులు దక్షిణ.. ఆగ్నేయ దిశగా గంటకు నాలుగు కి.మీ. వేగంతో వీస్తున్నాయని.. మరో రెండు మూడు రోజుల పాటు గరిష్ఠ.. కనిష్ఠ ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. ఎంట్రీలోనే ఇంత ఎండలంటే.. ఈ వేసవి మహా హాట్ అని అనుకోవాలేమో?

## వైసీపీ ఫీజు పోరుకు ఈసీ బ్రేక్?

(1వపేజీ తరువాయి)విద్యాసంస్థల యాజమాన్యాలు సర్టిఫికేట్లు కూడా ఇవ్వట్లేదంటూ ఆరోపిస్తోన్నారు. ఫలితంగా- ఉన్నత విద్యను అభ్యసించాల్సిన విద్యార్థులు కూలీగా మారిపోతున్నారంటూ వైసీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. 2014-19లో కూడా చంద్రబాబు ఇలాగే బకాయిలు పెడితే ఆ తరువాత అధికారంలోకి వచ్చిన తరువాత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ నిధులను విడుదల చేశారని గుర్తు చేశారు. ఈ పరిణామాల మధ్య ఫీజు పోరు ఉద్యమానికి ఎన్నికల కోడ్ అడ్డుపడటం ఖాయంగా కనిపిస్తోంది. గుంటూరు-కృష్ణా, ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గాలు, శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేయడమే దీనికి కారణం. ఈ నేపథ్యంలో వైఎస్ఆర్సీపీ అప్రమత్తమైంది. ఎన్నికల ప్రవర్తన నియమావళి అడ్డు లేకుండా ఉండటానికి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ క్రమంలో- కేంద్ర ఎన్నికల కమిషన్‌కు వైఎస్ఆర్సీపీ లేఖ రాసింది. ఫీజు పోరును నిర్వహించడానికి అనుమతి ఇవ్వాలంటూ వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి లేఖ రాశారు.

## ఏపీలో పెన్షనర్లకు మరో షాక్

(1వపేజీ తరువాయి)అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వీటిని క్రమంగా తగ్గిస్తూ వస్తోంది. అనర్హుల్ని పెన్షన్ల జాబితాలో నుంచి తొలగించేందుకు పలు సర్వేలు చేస్తున్న అధికారులు.. ప్రతీ నెలా కోత పెడుతున్నారు. ఇందులో భాగంగా తాజాగా ఫిబ్రవరి నెలకు ఇస్తున్న పెన్షన్లలో 18 వేల మంది లబ్దిదారుల్ని కోత పెట్టారు. రాష్ట్రంలో తాజాగా దివ్యాంగుల పెన్షన్లపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా దివ్యాంగులకు జారీ చేసే సదరం సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయడం మొదలుపెట్టింది. డాక్టర్లు వారికి జారీ చేసిన సర్టిఫికెట్లలో నకిలీలు గుర్తించడం ప్రారంభించారు. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా వేల మంది నకిలీలు ఉన్నట్లు తేలింది. దీంతో వీరిని లబ్దిదారుల జాబితా నుంచి అధికారులు తొలగించారు. వీరితో పాటు మరికొందరు అనర్హుల్ని కూడా తొలగించడంతో ఏకంగా 18 వేల మంది జాబితా నుంచి అవుట్ అయ్యారు. ఈ ఏడాది జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ లబ్దిదారుల జాబితాలో 63,77,9443 మంది ఉన్నారు. వీరి సంఖ్య ఫిబ్రవరికి వచ్చే సరికి 63, 59,907కి తగ్గింది. దీంతో మొత్తం 18 వేల 036 మందిని తొలగించినట్లు అర్థమవుతోంది. వివిధ జిల్లాల్లో అధికారులు సేకరించిన వివరాల ప్రకారం వీరిని లబ్దిదారుల జాబితా నుంచి తప్పించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ తొలగింపు తర్వాత అర్హులకు మాత్రం ఇవాళ చురుగ్గా అధికారులు పెన్షన్లు పంపిణీ చేశారు. సీఎం చంద్రబాబు అన్నమయ్య జిల్లాకు వెళ్లి మరీ స్వయంగా పెన్షన్ పంపిణీ చేశారు.

## విదేశాల్లో చికిత్సకు శ్రీతేజ్?

(1వపేజీ తరువాయి)చి వెంటనే సీపీఆర్ చేశారు. తర్వాత ఊపిరి తీసుకోవడంతో వెంటనే కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అవసరమైతే మెరుగైన చికిత్స కోసం విదేశాలకు కూడా తరలిస్తామని గతంలోనే ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు బన్నీ వాసు వచ్చి విదేశాలకు తరలిస్తామని చెప్పడంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుం టుందో చూడాలి. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై తండ్రి భాస్కర్, చెల్లి శాన్వి ఆందోళన చెందుతున్నారు. అన్నయ్య మాట్లాడతాడనే ఉద్దేశంతో శాన్వి ఆసుపత్రి దగ్గరే ఉంటోంది.

## నేటి నుంచి ఎమ్మెల్సీ నామినేషన్లు

**నల్లగొండ-నవభూమి:** పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సోమవారం నోటిఫికేషన్ విడుదల కానుంది. దాంతో.. సోమవారం నుంచే నామినేషన్ల ప్రక్రియ మొదలవుతుంది. 10వ తేదీ వరకు నామినేషన్లకు అవకాశం ఉండగా.. 11న స్క్రూటినీ నిర్వహిస్తారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 | హైదరాబాద్ సోమవారం 03 । ఫిబ్రవరి । 2025



## అదుపుతప్పి లోయలో పడ్డ బస్సు.. ఏడుగురు దుర్మరణం



**న్యూఢిల్లీ- నవభూమి:**ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. యాత్రికులతో వెళ్తున్న ఓ ప్రైవేట్ బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ప్రమాదంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గుజరాత్ రాష్ట్రం డాంగ్ జిల్లా లోని సపుతర హిల్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం జరిగింది. తెల్లవారుజామున 5.30 గంటలకు బస్సు అదుపుతప్పి 200 అడుగుల లోతు లోయలోకి దూసుకెళ్లింది. %బ్రేకులు ఫెయిల్ కావడం వల్లనే బస్సు అదుపుతప్పి లోయలో పడిందని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో డ్రైవర్ సహా ఏడుగురు మృతి చెందారు. ప్రమాదం జరగగానే సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకొని క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. యాత్రికులు మహారాష్ట్రలోని త్రయంబకేశ్వర్ నుంచి గుజరాత్‌లోని ద్వారకకు వస్తుండంగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.బాధితులంతా మధ్యప్రదేశ్‌లోని గుణ, శివపురి, అశోక్ నగర్ జిల్లాలకు చెందినవారని డాంగ్ జిల్లా కలెక్టర్ మహేశ్ పటేల్ తెలిపారు. వారంతా 2025 డిసెంబర్ 23న మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లోగల పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు 4 వేర్వేరు బస్సుల్లో బయలుదేరారని చెప్పారు. వాటిలో ఒక బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయిందని, బ్రేక్ ఫెయిల్యూర్ వల్లనే డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలిందని అన్నారు.

## ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తిన భక్తులు.. త్రివేణీ సంగమంలో 42 లక్షల మంది పుణ్యస్నానాలు



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌కు భక్తులు పోటెత్తారు. వసంత పంచమి నేపథ్యంలో మహాకుంభ మేళాకు భారీగా తరలివచ్చారు. మూడోది, చివరి అమృత్ స్నాన్ కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు త్రివేణీ సంగమానికి చేరుకుని పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఆదివారం ఉదయం 8 గంటల వరకు 41.90 లక్షల మంది భక్తులు నదీ స్నానాలు ఆచరించినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు.ఇక కుంభమేళా ప్రారంభమైన జనవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 1 వరకు 33.61 కోట్ల మందికిపైగా పుణ్యస్నానాలు చేసినట్లు తెలిపారురు. ఫిబ్రవరి 26వ తేదీ వరకూ కొనసాగే ఈ కుంభమేళాకు 50 కోట్ల మంది హాజరయ్యే అవకాశం ఉందని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తున్నది. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేసింది. కాగా, వసంత పంచమి నేపథ్యంలో భక్తులు హరిద్వార్‌లోని హరి కి పౌరీ వద్ద గంగా నదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తెల్లవారుజామునే పెద్ద సంఖ్యలో చేరుకున్న భక్తులు పవిత్ర స్నానం చేసి గంగమ్మకు హారతి సమర్పించారు.

## కాల్వలోకి దూసుకెళ్లిన పెండ్లి జీపు.. 9 మంది దుర్మరణం




**చండీగఢ్-నవభూమి:** హర్యానాలోని ఫతేహాబాద్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. పెండ్లి వేడుక ముగించుకుని తిరిగి వస్తుండగా ఓ జీపు అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లింది. దీంతో 9 మంది మరణించారు. మరో ముగ్గురు గల్లంతయ్యారు. 14 మందితో కూడిన బృందం పంజాబ్‌లోని ఫజిల్కాలో జరిగిన వివాహానికి హాజరై క్రూజర్‌లో తమ స్వస్థలాలకు తిరుగుపయణమయ్యారు. ఈ క్రమంలో ఫతేహాబాద్‌లోని భాఖడా కాలువ దాటుతుండగా అదుపుతప్పిన జీపు బ్రిడ్జిపై నుంచి నీళ్లలో పడిపోయింది. దీంతో 9 మంది మంది చనిపోయారు. మరో ముగ్గురు గల్లంతవగా, ఇద్దరు సజీవంగా ఉన్నారని జిల్లా సబ్‌కలెక్టర్ జగదీశ్ చంద్ర చెప్పారు.గల్లంతైన వారికోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ సిబ్బంది ముమ్మరంగా గాలిస్తున్నారని తెలిపారు. మృతుల్లో ఏడాదిన్నర చిన్నారితోపాటు పదేండ్ల బాలిక, ఓ మహిళ ఉన్నారని వెల్లడించారు. కాలువలో నీటి ప్రవాహం తక్కువైతే గాలింపు సులభమవుతుందని, దీనికోసం నీటిపారుదల శాఖ అధికారులను సంప్రదించామన్నారు.

## 22 భాషల్లో 22 వేల పుస్తకాలు




**న్యూఢిల్లీ- నవభూమి:**తాజా బడ్జెట్‌లో సరికొత్త పథకానికి కేంద్ర ప్రభుత్వం అంకురార్పణ చేసింది. భారతీయ భాషా పుస్తక్ పేరిట తీసుకొస్తున్న ఈ పథకం ద్వారా స్కూల్, హయ్యర్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు ఉపయోగపడేలా డిజిటల్ పుస్తకాలను అందుబాటులోకి తీసుకురానున్నారు.ఈ పథకం ద్వారా ప్రాంతీయ భాషల్లోకి డిజిటల్ పుస్తకాలు అందుబాటులోకి వస్తాయని, తద్వారా అనేక మంది చదువుకునేందుకు అవకాశాలు లభిస్తాయని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. కేంద్ర విద్యాశాఖ, యూజీసీ సంయుక్తాధ్వర్యంలో 2024 జూలైలో ప్రారంభమైన ఏఎస్ఎంఐటీఏ పథకం ద్వారా రానున్న ఐదేండ్లలో 22 ప్రాంతీయ భాషల్లో 22 వేల పుస్తకాలు అందుబాటులోకి తీసుకురానున్నారు.

## ఈ ఏడాదీ జనగణన లేనట్టే.. బడ్జెట్‌లో కేటాయింపులు నామమాత్రమే





**న్యూఢిల్లీ- నవభూమి:** కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలను పరిశీలిస్తే ఈ ఏడాది కూడా జనగణన చేపట్టే అవకాశం లేదు. దీనికోసం 2025 సంవత్సరానికి బడ్జెట్‌లో కేవలం 574.80 కోట్లను మాత్రమే కేటాయించారు.దేశంలో జనాభా లెక్కల కోసం 8,754.23 కోట్లు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ (ఎన్‌పీఆర్) కోసం 3,941.5 కోట్లు కేటాయించాలని 2021లో నిర్ణయించారు. 2020 ఏప్రిల్‌లో నుంచి ప్రారంభించాలని నిర్ణయించినా కొవిడ్ వల్ల అది కార్యరూపం దాల్చలేదు.

## గూగుల్ మ్యాప్‌ను గుడ్డిగా నమ్మితే కొండల్లోకి.. రాత్రంతా భయం భయంగా!



**చిక్‌మంగళూరు-నవభూమి:** గూగుల్ తల్లిని గుడ్డిగ నమ్ముకుని ప్రమాదంలో పడిన ఘటనలు ఉన్నాయి. కేరళలో ఇద్దరు వైద్యులు నదిలోకి కారు నడిపి ప్రాణాలు కోల్పోయారు. అలాగే, ఓ లారీ డ్రైవర్ కూడా గూగుల్ నమ్ముకుంటే గోదారిలోకి తీసుకెళ్లింది. తాజాగా, అలాంటి ఘటనే ఒకటి చోటుచేసుకుంది. ఐరన్ లోడ్‌తో వెళ్తోన్న కంటెయినర్ డ్రైవర్.. గూగుల్ మ్యాప్‌ను నమ్ముకుని మోసపోయా డు. అడ్రస్ కోసం అతడు గూగుల్‌ను నమ్ముకుంటే.. నట్టేట ముంచింది. ఏకంగా కొండల్లోకి తీసుకెళ్లింది. చిమ్మచీకట్లో అతడు రాత్రంగా బిక్కుబిక్కుమని గడిపాల్సి వచ్చింది. తెల్లారిన తర్వాత స్థానికుల సాయంతో అతడు అక్కడ నుంచి బయటపడ్డాడు. ఈ ఘటన కర్ణాటకలోని చిక్‌మంగళూరు సమీపంలో చోటుచేసుకుంది.
వివరాల్లోకి వెళ్తే.. కర్ణాటకలోని చిక్ మంగళూరు నుంచి అనంతపురం జిల్లా యాడికి మండలంలోని సిమెంట్ ఫ్యాక్టరీకి ఐరన్ లోడుతో కంటైనర్ రాత్రి 11 గంటలకు బయలుదేరింది. వాహనం నడుపుతోన్న డ్రైవర్ ఫరూక్‌కు అడ్రస్ తెలియకపోవడంతో గూగుల్ మ్యాప్స్‌పై ఆధారపడ్డాడు. తన మొబైల్ ఫోన్‌లో గూగుల్ మ్యాప్ పెట్టుకుని ప్రయాణం మొదలుపెట్టాడు. తాను చేరాల్సిన గమ్యానికి వెళుతున్నానని అనుకున్నాడు. కానీ, నేవిగేషన్ తప్పుగా చూపించడంతో కంటెయినర్ కొండల్లోకి వెళ్లింది. యాడికి మండలంలోని రామన్న గుడిసెలు సమీపానికి చేరాడు. అక్కడ లారీ అదుపుతప్పి గోతిలో ఇరుక్కుపోయింది. రాత్రిపూట కావడంతో చుట్టూచిమ్మచీకట్లలో భయం భయంగా కంటెయినర్‌లోనే గడిపాడు. ఉదయాన్నే స్థానికుల అక్కడకు వచ్చి సాయం చేయడంతో బతుకుజీవుడా అంటూ బయట పడ్డాడు.ఇక, 2023 అక్టోబరు 1న భారీ వర్షాలు కురుస్తుండగా.. ఐదుగురు స్నేహితులు కారులో వెళుతున్నారు. రాత్రివేళ కావడంతో వారు గూగుల్ మ్యాప్ ఆధారంగా గమ్యాన్ని చేరుకోవాలని భావించారు. మ్యాప్ తిన్నగా కోచి సమీపంలోని పెరియార్( నదిలోకి తీసుకెళ్లింది. దీంతో కారు నదిలో పడి అందులోని ఇద్దరు డాక్టర్లు మృతి చెందారు. మరో ముగ్గురు గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనలో కోచిలోని ప్రయివేట్ ఆసుపత్రిలో పనిచేస్తోన్న యువ వైద్యులు అద్వైత్(29), అజ్మల్(29)లు ప్రాణాలు కోల్పోయారు. ఎడమవైపునకు తిరగాలని గూగుల్ మ్యాప్ సూచించడంతో.. కారు అటుగా వెళ్లి నీట మునిగింది.ఇక, గతేడాది డిసెంబరులో చెన్నైకు చెందిన ఓ డాక్టర్ దంపతులు తమ నాలుగు నెలల చిన్నారితో కారులో వెళ్తూ గూగుల్ మ్యాప్ తప్పుగా చూపడంతో బురదలో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పళని ఆలయానికి వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఓ నాలుగురోడ్ల కూడలిలో కారు ఎటువైపు నడపాలో తెలియక గూగుల్ మ్యాప్ ఆన్ చేశారు అది చెప్పినట్టు కారును కుడి వైపు తిప్పడంతో బురదగా ఉన్న మట్టిరోడ్డులో చిక్కుకుంది. ముందుకు, వెనుకకు కదలలేక బురదలో కూరుకుపోయింది.

## భర్త కిడ్నీని రూ.10 లక్షలకు అమ్మేసి.. డబ్బు తీసుకుని ప్రియుడితో పారిపోయిన భార్య



**న్యూఢిల్లీ- నవభూమి:**భార్యాభర్తలు అంటే పెళ్లి అయిన క్షణం నుంచి ప్రాణం పోయే వరకు కలిసి ఉండే బంధం. కానీ కొందరు చేస్తున్న పనులు.. ఆ బంధానికే కళంకం తెచ్చేలా ఉంటున్నాయి. భర్త కిడ్నీని అమ్మేసిన ఓ భార్య.. వచ్చిన డబ్బుతో తన ప్రియుడితో కలిసి పారిపోయిన సంఘటన ఇప్పుడు తీవ్ర విమర్శలకు కారణం అవుతోంది. కుమార్తె పై చదువుల కోసం కిడ్నీ అమ్మేద్దామని భర్తను నమ్మించిన భార్య.. రూ.10 లక్షలకు విక్రయించింది. వచ్చిన డబ్బును తీసుకుని.. తన లవర్‌తో వెళ్లిపోయింది. వారిద్దరినీ దొరకబట్టినా.. ఆమె మనసు కరగలేదు.పశ్చిమ బెంగాల్‌లోని హౌరాలో సమాజం సిగ్గుతో తలదించుకునే ఘటన ఒకటి చోటు చేసుకుంది. తాళి కట్టిన భర్త ప్రాణాలనే ఫణంగా పెట్టిన ఓ భార్య.. అతడి కిడ్నీని విక్రయించి.. వచ్చిన డబ్బుతో లవర్‌తో వెళ్లిపోయింది. భర్తను బలవంతపెట్టి కిడ్నీని అమ్మేలా ఒత్తిడి తీసుకువచ్చిన ఆ భార్య.. వచ్చిన డబ్బుతో తన కుమార్తెను మంచి చదువులు చదివించుకుందామని చెప్పింది. అయితే తన భార్య చెప్పిన విషయాలన్నీ గుడ్డిగా నమ్మిన ఆ అమాయక భర్త.. కిడ్నీని ఇచ్చేశాడు. ఆ కిడ్నీ అమ్మగా.. రూ.10 లక్షలు వచ్చాయి. ఆ డబ్బు తీసుకువచ్చిన తర్వాత రాత్రి ఎవరికీ తెలియకుండా ఆ రూ.10 లక్షలు తీసుకుని.. ప్రియుడితో కలిసి పారిపోయింది. అయితే అసలు విషయం బయటపడిన తర్వాత ఆ భర్త.. వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారికి 10 ఏళ్ల కుమార్తె ఉంది. ఇక భార్య, ఆమె లవర్ ఆచూకీ తెలిసి అక్కడికి వెళ్లగా.. వారి ముందే గడియపెట్టేసుకుని వెళ్లగొట్టింది. హౌరా జిల్లాలోని సంక్రైల్‌లో జరిగిన ఈ ఘటన తీవ్ర దుమారం రేపుతోంది. బాధితుడికి 10 ఏళ్ల కుమార్తె ఉండగా.. అతడు సంపాదించే ఆదాయం ఆమె చదువుకు అయ్యే ఖర్చులకు సరిపోలేదు. దీంతో అతడి కిడ్నీ అమ్మేస్తే.. కుమార్తె చదువుతోపాటు కుటుంబ ఆర్థిక సమస్యలు కూడా తీరుతాయని భార్య నమ్మించింది. కుమార్తె భవిష్యత్ నాశనం అయితే అందుకు బాధ్యత అతడిదే అని ఆ భార్య నిత్యం ఘర్షణ పడుతూనే ఉండేది. అయితే ఆమె అంత ఒత్తిడి ఎందుకు చేస్తుందో ఆ భర్త కనిపెట్టలేకపోయాడు. చివరికి తన కూతురి భవిష్యత్తును ఆలోచించి కిడ్నీ అమ్మేసేందుకు అంగీకరించాడు. దీంతో నెలరోజుల పాటు కిడ్నీని అమ్మేందుకు భార్యాభర్తలు వెతికారు.
చివరికి ఆ భర్త కిడ్నీ.. రూ. 10 లక్షలకు అమ్ముడుపోయింది. ఇద్దరూ కలిసి కిడ్నీ కొనే వ్యక్తి వద్దకు వెళ్లి డబ్బు తీసుకుని వచ్చారు. ఆ డబ్బును తన వద్దే పెట్టుకున్న భార్య.. ఉదయాన్నే బ్యాంకులో డిపాజిట్ చేద్దామని నమ్మించింది. కానీ అదేరోజు రాత్రి.. ఇంటి నుంచి ఆమె పారిపోయింది. కొన్ని రోజుల తర్వాత శుక్రవారం తన భార్య బరాక్‌పూర్‌లోని సుభాష్ కాలనీలో రవిదాస్ అనే వ్యక్తితో నివసిస్తున్నట్లు భర్తకు తెలిసింది. ఈ క్రమంలోనే తన కుమార్తెతో కలిసి అక్కడికి చేరుకున్న భర్తను చూసిన ఆ భార్య షాక్ అయింది. వారిని చూసి ఇంట్లోకి వెళ్లి తలుపు గడియపెట్టుకుంది. డబ్బులు ఇవ్వను.. ఏం చేసుకుంటావో చేసుకో అని బెదిరించింది. అంతేకాకుండా విడాకులు పంపిస్తానని బ్లాక్ మెయిల్ చేసింది. కనీసం తన 10 ఏళ్ల కుమార్తెను చూసి కూడా ఆమెపై జాలి చూపించలేకపోయింది. దీంతో తన భార్య, ఆమెతో కలిసి ఉంటున్న పెయింటర్ రవిదాస్‌పై పోలీసులు కేసు నమోదు చేశాడు.

## కొత్తగా 200 వందేభారత్, 100 అమృత్‌భారత్ రైళ్లకు గ్రీన్ సిగ్నల్!



**న్యూఢిల్లీ- నవభూమి:**కంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ 2025-26లో రైల్వేకు రూ.2.65 లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో రూ.2.52 లక్షల కోట్ల సాధారణ ఆదాయాలు, రూ.200 కోట్ల నిర్భయ ఫండ్, అంతర్గత వనరుల ద్వారా రూ.3వేల కోట్లు, బడ్జెటేతర వనరుల ద్వారా రూ.10వేల కోట్లు ఉన్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రయాణికులు, సరకు రవాణా తదితర మార్గాల ద్వారా రైల్వేకు రూ.3.02 లక్షల కోట్ల ఆదాయం సమకూరుతుం దని అంచనా వేస్తున్నారు. కాగా, బడ్జెట్‌లో కొత్త రైళ్ల తయారీకి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ప్రధానంగా 17,500 జనరల్ బోగీలు, 200 వందేభారత్ రైళ్లు, 100 అమృత్‌భారత్ రైళ్లు, 50 నమోభారత్ రైళ్లు తయారీకి నిధులు కేటాయించినట్టు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. బడ్జెట్‌లో రైల్వే కేటాయింపులపై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే నాలుగైదేళ్లలో రూ.4.6 లక్షల కోట్ల విలువైన కొత్త ప్రాజెక్టులు అమలవుతాయని ఆయన తెలిపారు. వీటిలో కొత్త మార్గాలు వేయడం, డబ్లింగ్, నాలుగు లైన్లుగా విస్తరణ, కొత్త నిర్మాణాలు, స్టేషన్ల అభివృద్ధి, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు.. ఇలా చాలా ఉన్నాయని మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు."మార్చి నెలాఖరుకి 1,400 జనరల్ బోగీలు సిద్ధమవుతాయి.... 100 పైవంతెనల నిర్మాణానికి అనుమతులు లభించాయి.. రైల్వే సరకు రవాణా సామర్థ్యం భారీగా పెరిగింది ఇది మార్చి 31 నాటికి 1600 కోట్ల టన్నుల సామర్థ్యానికి చేరుకుని, ప్రపంచంలో చైనా తర్వాత రెండో స్థానంలో ఉంటాం.. ఈ ఆర్థిక సంవత్సరాంతానికి 100 శాతం విద్యుదీకరణ సాధిస్తాం.. రైల్వేల భద్రతకు వ్యయాన్ని రూ.1.08 లక్షల కోట్ల నుంచి రూ. 1.16 లక్షల కోట్లకు పెంచాం... వీటికి పీపీపీ పెట్టుబడులు అదనం.. ఇవి కూడా కలిపితే రైల్వేలకు మొత్తం కేటాయింపు రూ.2.64 లక్షల కోట్లు దాటుతుంది" అని వివరించారు.ఇక, 2024-25 సవరించిన అంచనాల్లో భద్రతకు రూ.1,14,062 కోట్లు కేటాయించగా.. తాజా బడ్జెట్ అంచనాల్లో రూ.1,16,514 కోట్లు కేటాయించారు.. ఏడాదికి 4 వేల కి.మీ. కొత్త లైన్లు వేస్తున్నారు. గడిచిన పదేళ్లలో 31,180 కి.మీ. కొత్త ట్రాక్‌లు సిద్ధమయ్యాయి. కానీ, సిగ్నలింగ్, టెలికం కేటాయింపుల మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. వాటికి కేవలం రూ.6,800 కోట్లేనని, ఇవి ఏ మేరకు సరిపోవని ఇండియన్ రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజినీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్ మాజీ డీజీ పెదవివిరిచారు. వచ్చే ఐదేళ్లలో 44వేల కి.మీ. మార్గంలో 'కవచ్' వ్యవస్థ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారని, ఈ మొత్తం సరిపోదని ఆయన అన్నారు.

## సీతారాములు ఎక్కడున్నారు.. అయోధ్య సమీపంలో దళిత యువతి హత్యాచారంపై ఎంపీ కన్నీరు



**న్యూఢిల్లీ- నవభూమి:**దళిత యువతిని దారుణంగా అత్యాచారం చేసి.. హత్య చేసిన ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ఎంపీ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దళిత యువతిపై హత్యాచారం ఘటన నేపథ్యంలో సీతారాములు ఎక్కడ ఉన్నారని.. మీరు ఎక్కడ ఉన్నారంటూ మీడియా సమావేశంలోనే కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇక ఈ ఘటనలో దళిత యువతి కుటుంబానికి న్యాయం జరగకపోతే.. తాను ఎంపీ పదవికి రాజీనామా చేస్తారని తెలిపారు.
సీతారాములు ఎక్కడున్నారు.. అయోధ్య సమీపంలో దళిత యువతి హత్యాచారంపై ఎంపీ కన్నీరు.ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఫైజాబాద్ నుంచి సమాజ్‌వాదీ పార్టీ తరఫున ఎంపీగా ఎన్నికైన అవధేష్ ప్రసాద్ మీడియా సమావేశంలోనే కన్నీరు పెట్టుకున్నారు. 22 ఏళ్ల దళిత యువతిపై గుర్తు తెలియని వ్యక్తులు అత్యాచారం చేసి.. దారుణంగా చంపిన ఘటనపై ఆయన తీవ్ర భావోద్వేగం అయ్యారు. ఆ యువతి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఆమెకు న్యాయం జరగకపోతే ఎంపీ పదవీకి రాజీనామా చేస్తానని మీడియా సమావేశంలోనే పేర్కొన్నారు. ఇక అవధేష్ ప్రసాద్ మీడియా సమావేశంలోనే ఏడ్చిన వీడియోలు వైరల్ అవుతున్నాయి.అయోధ్య జిల్లాలో జరిగిన ఈ ఘటన నేపథ్యంలో ఆడ పిల్లలను కాపాడుకోవడంలో మనం విఫలం అవుతున్నామని ఈ సందర్భంగా అవధేష్ ప్రసాద్ వెల్లడించారు. ఈ క్రమంలోనే "మర్యాద పురుషోత్తమ రామ, సీతా మాత మీరు ఎక్కడ ఉన్నారు..?" అంటూ మీడియా ముందే రోదించారు. అయోధ్యలోని మిల్కిపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు జరగడానికి కొన్ని రోజుల ముందు ఈ ఘటన చోటు చేసుకోవడం తీవ్ర దుమారం రేపుతోంది. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా.. లోక్‌సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందు ఈ అంశాన్ని లేవనెత్తుతానని అవధేష్ ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ ఘటనలో న్యాయం జరగకపోతే తన ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని పేర్కొన్నారు.
ఇటీవల అయోధ్య జిల్లాలోని ఒక కాలువలో 22 ఏళ్ల యువతి మృతదేహం కనిపించింది. గురువారం రాత్రి ఒక మతపరమైన కార్యక్రమానికి వెళ్లిన ఆ యువతి ఇంటికి తిరిగి రాలేదని బాధితురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ తమ ఫిర్యాదును పోలీసులు పట్టించుకోలేదని వారు ఆరోపించారు. ఆ తర్వాత కాలువలో దొరికిన మృతదేహం దుస్తులు లేకుండా, శరీరంపై గాయాలు కనిపించాయని గుర్తించారు. ఆమెను తాళ్లతో కట్టేశారని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆ యువతిపై అత్యాచారం, హత్య జరిగిందని నిర్ధారించారు.మిల్కిపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గతంలో గెలిచిన అవధేష్ ప్రసాద్.. గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఫైజాబాద్ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. అనంతరం మిల్కిపూర్ ఎమ్మెల్యే పదవికి అవధేష్ ప్రసాద్ రాజీనామా చేశారు. ఈనెల 5వ తేదీన మిల్కీపూర్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు జరగనున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రసిద్ధ అయోధ్య రామమందిరం నిర్మించిన తర్వాత కూడా ఫైజాబాద్ నియోజకవర్గంలో బీజేపీ ఓటమిపాలైంది.

## పాలస్తీనీయులకు అరబ్ దేశాల షాక్.. ట్రంప్ ప్రదిపాదనకు నో!



**వాషింగ్టన్-నవభూమి:** గాజా, వెస్ట్ బ్యాంక్‌లలోని పాలస్తీనీయులను తాత్కాలికంగా ఈజిప్ట్, జోర్డాన్ దేశాలకు తరలించాలనే ఆలోచనను అరబ్ దేశాలు తిరస్కరించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల మాట్లాడుతూ, గాజా ప్రజలు నిరాశ్రయులయ్యారని, వారికి తాత్కాలికంగా లేదా సుదీర్ఘ కాలంపాటు ఆశ్రయం ఇవ్వాలని జోర్డాన్, ఈజిప్ట్ దేశాలను కోరుతానని చెప్పారు. ఆ సమయంలో గాజా ప్రాంతాన్ని పరిశుభ్రం చేయవచ్చునని అన్నారు.అరబ్ దేశాలైన ఈజిప్ట్, జోర్డాన్, సౌదీ అరేబియా, యూఏఈ, కతార్ దేశాల ఉన్నత స్థాయి దౌత్యవేత్తలు, పాలస్తీనా సీనియర్ అధికారి హుస్సేన్ అల్ షేక్ కైరోలో సమావేశమయ్యారు. అనంతరం విడుదల చేసిన ప్రకటనలో, ఇటువంటి ఆలోచనలు ఈ ప్రాంతంలో సుస్థిరతకు ముప్పు తెస్తాయని, ఘర్షణ మరింత విస్తరించే ప్రమాదం ఉందని, ప్రజలు ప్రశాంతంగా జీవించే అవకాశాలు ఉండవని తెలిపారు. ఇజ్రాయెల్, పాలస్తీనా రెండు దేశాల పరిష్కారం ఆధారంగా మధ్య ప్రాచ్యంలో శాంతిని నెలకొల్పేందుకు ట్రంప్ అడ్మినిస్ట్రేషన్‌తో కలిసి పని చేస్తామని పేర్కొన్నారు.

## సూడాన్ మార్కెట్‌లో పారామిలిటరీ దాడులు: 54 మంది మృతి, 158 మందికి గాయాలు



**వాషింగ్టన్-నవభూమి:**సూడాన్ పారా మిలిటరీ దళాలు (ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్) శనివారం ఒందుర్మన్ నగరంలోని ఓ మార్కెట్‌పై విరుచుకుపడ్డాయి. విచక్షణారహితంగా దాడులు చేయడంతో 54 మంది మరణించగా, 158 మంది గాయపడ్డారు. ఈ దాడుల్లో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల విధ్వంసం జరిగింది.ప్రభుత్వ సైన్యం, పారామిలిటరీ అధినేతల మధ్య వైరుధ్యాలు రావడంతో సూడాన్‌లో 2023 ఏప్రిల్ నుంచి అంతర్యుద్ధం జరుగుతున్నది. ఫలితంగా ఇప్పటి వరకు 28 వేల మందికిపైగా మరణించగా, లక్షలాది మంది తమ ఇళ్లను విడిచి పారిపోయారు.

## బాలీవుడ్ నటులపై కేసు



**న్యూఢిల్లీ-నవభూమి:** కోట్లాది రూపాయిల మోసం చేశారనే ఆరోపణలపై బాలీవుడ్ ప్రముఖ నటులు అలోక్ నాథ్, శ్రేయాస్ తల్పాడేతోపాటు క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీకి చెందిన ఐదుగురు సభ్యులపై ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని గోమతి నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు అయింది. క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ పేరుతో లక్షలాది మంది నుంచి కోట్లాది రూపాయిలు వసూలు చేశారని.. అనంతరం ఈ సొసైటీకి చెందిన డైరెక్టర్లు అదృశ్యమయ్యారని బాధితులు పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.
గత ఐదేళ్లుగా తమ నుంచి భారీ ఎత్తున నగదు వసూలు చేశారని.. ఈ నేపథ్యంలో వాటిని వెంటనే తమకు వెనక్కి ఇవ్వాలని ఈ సందర్భంగా బాధితులు డిమాండ్ చేశారు. మరోవైపు ఈ సొసైటీలో పెట్టుబడులు పెట్టేందుకు ఈ ఇద్దరు బాలీవుడ్ నటులు అలోక్ నాథ్, శ్రేయాస్ తల్పాడేలు పలు కార్యక్రమాలు నిర్వహించారని బాధితులు ఆరోపించారు.మరోవైపు ఈ సొసైటీ చేపట్టిన ఓ కార్యక్రమంలో ప్రముఖ నటుడు సోను సూద్ సైతం ముఖ్య అతిథిగా హజరయ్యారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. రూ. 9.12 కోట్లు మేర ఈ ఏడుగురు.. తమను మోసం చేశారని బాధితులు తమ ఫిర్యాదులో వివరించారు.

## యోగా గురువు బాబా రాందేవ్‌పై అరెస్ట్ వారెంట్.. ఎందుకంటే..

**న్యూఢిల్లీ-నవభూమి:**యోగా గురువు, పతంజలి ఆయుర్వేద సంస్థ వ్యవస్థాపకులు బాబా రాందేవ్‌పై అరెస్ట్ వారెంట్ జారీ అయింది. ఆయనతో పాటు పతంజలి ఎండీ ఆచార్య బాలకృష్ణకు కూడా కేరళ హైకోర్టు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ ఇచ్చింది. పతంజలి కంపెనీకి చెందిన దివ్య ఫార్మసీ వైద్య విధానాల మీద తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేశారనే ఆరోపణల మీద కేరళలో కేసు నమోదైంది. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలతో పాటు తప్పుడు ప్రచారాలు చేశారనే అభియోగాల నేపథ్యంలో అక్కడి డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ కేసు నమోదు చేశారు. ఈ కేసుపై పాలక్కడ్ జిల్లా కోర్టు ఇన్వెస్టిగేషన్ చేపట్టింది.ఈ కేసులో విచారణకు హాజరు కావాల్సిందిగా బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణను పాలక్కడ్ కోర్టు ఆదేశించింది. ఫిబ్రవరి 1న ఇన్వెస్టిగేషన్‌కు అటెండ్ కావాలని న్యాయస్థానం ఆదేశించినా వాళు హాజరుకాలేదు. దీంతో బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణ మీద అరెస్ట్ వారెంట్ జారీ చేసింది కోర్టు. ఇదే నెల 15వ తేదీన తిరిగి విచారణ చేపడతామని తెలిపింది. కాగా, జనాలను తప్పుదోవ పట్టించే ప్రకటన నేపథ్యంలో ఇప్పటికే పతంజలికి చెందిన 10 దివ్య ఫార్మసీ ఉత్పత్తుల తయారీ లైసెన్స్ రద్దయ్యాయి.



## ధరలేక పొలంలోనే వదిలేశారుగా..



**బెంగళూరు-నవభూమి:** అన్ని కూరల్లో వినియోగించే కొత్తిమీరకు ప్రస్తుతం ధర లేకపోవడంతో నష్టపోతున్నట్టు పలువురు రైతులు వాపోయారు. ఒక ఎకరా కొత్తిమీర పండించాలంటే 40వేల రూపాయలు ఖర్చు అవుతుందని, నాలుగు నెలలుగా కొత్తిమీర కట్ట కేవలం రూపాయి మాత్రమే పలుకుతుండడంతో నష్టపోతున్నామని పాలూరుకు చెందిన రైతు రంగనాథ్ విచారం వ్యక్తం చేశారు. ఇదివరకు 45రోజులకు కోతకు వచ్చేదని, ప్రస్తుతం హైబ్రీడ్ రకం 30రోజులకే వస్తోందన్నారు. దీంతో పలువురు రైతులు కొత్తిమీర సాగువైపు ఆసక్తి చూపడంతో డిమాండ్ తగ్గిందన్నారు. ఇదివరకు కొత్తమీరను సమీపం లోని తమిళనాడు, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర ప్రాంతాలకు ఎగుమతి చేసే వారమని ఐదారు నెలలుగా డిమాండ్ లేకపోవడంతో దూర ప్రాంతాలకు ఎగుమతి సాధ్యం కావడం లేదన్నారు. కోలారు జిల్లాలో 10వేలకుపైగా ఎకరాలలో పండిస్తుండడంతో ధర తగ్గిందని మరో రైతు అభిప్రాయ పడ్డారు. ఈ తరుణంలో గిట్టుబాటు ధర లేకపోవడంతో కొత్తిమీర పంట ను పశువులకు ఆహారంలా వదిలేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.

## విద్యకు అరకొర నిధులు

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయిస్తున్న నిధులు అంతకంతకూ క్షీణించిపోతున్నాయి. నాణ్యమైన విద్యను అందిస్తామని హామీనిచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ మాటను ఎప్పుడో మర్చిపోయింది. బడ్జెట్‌లో విద్యకు మనం చేస్తున్న కేటాయింపులు ప్రపంచ దేశాలతో పోల్చితే చాలా తక్కువ. విద్యారంగం మీద ప్రాధాన్యం మేరకు ఖర్చు చేస్తున్న దేశాలు చక్కటి అభివృద్ధి సాధిస్తు న్నాయి. అరకొర నిధుల కేటాయింపుతో విద్యాభివృద్ధి అసాధ్యం. జాతీయ విద్యా విధానంలో ప్రమాణాలతో కూడిన ఆధునిక, నాణ్యమైన విద్యను అందిస్తామని మోదీ గ్యారెంటీ పేరుతో విడుదల చేసిన సంకల్ప పత్రంలో బీజేపీ వాగ్దానం చేసింది. పాఠ్యప్రణాళిక ప్రక్రియ, ఉపాధ్యాయ శిక్షణ, మౌలిక వసతుల కల్పన, సాంకేతిక అంశాలను వినియోగిస్తూ జ్ఞాన నైపుణ్యాలను ఆధునికీకరిస్తామని హామీ ఇచ్చింది. జాతీయ విద్యా విధానంలో చెప్పినట్టుగా అత్యుత్తమ పాఠశాల విద్య అందించడానికి పీఎం శ్రీ, ఏకలవ్య పాఠశాలలను అభివృద్ధి చేస్తామని కూడా హామీ ఇచ్చింది. మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ తన మొదటి బడ్జెట్‌లో విద్యారంగాన్ని విస్మరించింది. గణనీయమైన నిధులు, సంస్కరణల వాగ్దానాలు చేసినప్పటికీ అనేక కీలక అంచనాలను అందుకోవడంలో బడ్జెట్ విఫలమైంది. స్థూల జాతీయోత్పత్తిలో విద్యపై ప్రభుత్వ వ్యయం చాలా తక్కువగా కేవలం 2.7 శాతంగానే ఉన్నది. జాతీయ విద్యా విధానం స్థూల జాతీయోత్పత్తిలో 6 శాతాన్ని సిఫారసు చేసింది. విద్య నాణ్యతను ఈ తక్కువ వ్యయం నేరుగా ప్రభావితం చేస్తుంది. బీజేపీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది 2013-14 బడ్జెట్‌లో 3.16 శాతం నిధులను విద్యకు కేటాయించగా, 2024-25లో అది 1.53 శాతానికి తగ్గిపోయింది. ఉన్నతవిద్యకు కేటాయింపులు 2013-14లో 1.6 శాతం ఉండగా 2024-25లో ఒక శాతానికి పడిపోయాయి. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో 2.53 శాతం నిధులను మాత్రమే విద్యకు కేటాయించారు. అందులో పాఠశాల విద్యకు 1.5 శాతం, ఉన్నత విద్యకు 0.988 శాతం నిధులు దక్కాయి. ఈ మాత్రం నిధులతో దేశంలోని 1,50,000 ఉన్నత పాఠశాలల్లోని 10 వేల బడుల్లో అటల్ టింకరింగ్ ప్రయోగశాలలను అభివృద్ధి చేస్తామని, వచ్చే నాలుగేం డ్లలో 40 వేల పాఠశాలలకు విస్తరిస్తామని ప్రతిపాదిం చారు. పాఠశాలలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామని, రూ. 500 కోట్లతో ఏఐ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దాదాపు 10 లక్షలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని నీతి ఆయోగ్ విడుదల చేసిన 'సాత్' (సస్టెయినబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫామింగ్ హ్యూమన్ క్యాపిటల్) నివేదిక తెలిపింది. కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో 33 శాతం అధ్యాపకుల ఖాళీలు, ఐఐటీల్లో 40 శాతం, ఐఐఎంలలో 31.6 శాతం బోధన పోస్టులు ఖాళీగా ఉన్న విషయాన్ని, వాటిని భర్తీచేసే విషయాన్ని కేంద్ర ఆర్థికమంత్రి పట్టించుకోలేదు. ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ 200 విశ్వవిద్యాలయాల్లో భారతీయ యూని వర్సిటీలు మూడు మాత్రమే ఉన్నాయి. నిధుల కేటా యింపు లేకుండా భారతీయ సంస్థలు అంతర్జాతీయంగా పోటీ పడలేని పరిస్థితి ఉన్నది. అవసరాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి అవసరమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు కూడా బడ్జెట్ ప్రాధాన్యం ఇవ్వలేదు. ఉపాధిని పెంపొందించడానికి బలమైన వృత్తి శిక్షణ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల కోసం సిఫారసులు చేసిన ప్పటికీ, స్కిల్ ఇండియా మిషన్ 1.4 కోట్ల మంది వ్యక్తులకు శిక్షణను ఇచ్చినప్పటికీ విద్యా ఫలితాలను మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మార్చడానికి మరింత మద్దతు అవసరమని నిపుణులు చెప్తున్నారు. కొత్తగా పరిశోధన కేంద్రాల స్థాపన, డిజిటల్ విద్యను మెరుగుపరచడానికి, అట్టడుగు వర్గాలకు అవసరమైన సహాయాన్ని అందించడానికి విద్యా రంగానికి మరిన్ని నిధులు కేటాయించాలి. భారత్ తన జీడీపీలో విద్యకు కేటాయిస్తున్న 2.53 శాతం నిధులు ప్రపంచవ్యాప్తంగా సిఫారసు చేసిన ఆరు శాతం కంటే తక్కువ కావడం గమనార్హం. 26 కోట్ల మందికి పైగా పాఠశాల విద్యార్థులున్న దేశంలో, ఉన్నత విద్యకు డిమాండ్ పెరు గుతున్న తరుణంలో విద్యకు ఇంత తక్కువ కేటా యింపులు సరికాదు. బీజేపీ ఎన్నికల వాగ్దానాలకు, ఆచరణలో విద్యా రంగానికి నిధుల కేటాయింపునకు నక్కకు నాకలోకానికి ఉన్న తేడాను తెలుపుతుంది. ఈ అరకొర నిధులతో విద్యారంగాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేం. విద్యారంగం మీద ప్రాధాన్యం మేరకు ఖర్చు చేస్తున్న దేశాలు చక్కటి, వినూత్న ఆర్థిక వ్యవస్థలను నిర్మించుకుంటున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని మన దేశంలో విద్యకు చేసే ఖర్చును రెట్టింపు చేస్తే అద్భుతాలు సృష్టించవచ్చు. ఫలితంగా..భారత్‌లోని మారుమూల ప్రాంతాలనే సంబంధం లేకుండావిద్యార్థులకు నాణ్యమైన బడులు, అందరికీ వనరుల లభ్యత, సమాన అవకాశాలుంటాయి.

# "క్యాన్సర్ నివారణకు అవగాహనే కీలకం"



**ఫిబ్రవరి 4 ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా..**

ఆధునిక జీవనశైలి, క్రమరహిత ఆహారపు అలవాట్లు, ప్రాసెస్ చేసిన జంక్ ఫుడ్ వినియోగం, కాలుష్యం తదితర కారణంగా క్యాన్సర్ కేసులు గత దశాబ్దంలో మన దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పెరిగాయి. ప్రతి సంవత్సరం లక్షల మంది మరణాలకు కారణమయ్యే అత్యంత ముఖ్యమైన ఆరోగ్య సవాళ్లలో క్యాన్సర్ ఒకటి.

**ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం:**

పెరుగుతున్న క్యాన్సర్ ప్రభావంపై దృష్టిని ఆకర్షించడానికి, దానిని ఎదుర్కొనే చర్యలను ప్రోత్సహించడానికి, అవగాహన కల్పించడం, గుర్తింపు, నివారణ, చికిత్సను మెరుగుపరచడానికి కృషి చేసే చర్యలను బలోపేతం చేయడానికి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 2025 యొక్క థీమ్, "యునైటెడ్ బై యూనిక్". ఈ దినోత్సవం 4 ఫిబ్రవరి 2000న ప్యారిస్‌లో యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ క్యాన్సర్ కంట్రోల్ చే నిర్వహించబడిన న్యూ మిలీనియం కోసం జరిగిన ప్రపంచ క్యాన్సర్ సదస్సులోస్థాపించబడింది.

ఈ దినోత్సవ ప్రాముఖ్యత: క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, క్యాన్సర్ గురించి అపోహలను తొలగించడం, క్యాన్సర్ సంబంధిత ప్రచారాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, సకాలంలో కేన్సర్ ను గుర్తిస్తే నూటికి నూరు శాతం నయం చేయొచ్చని అవగాహన కల్పించడమే ఈ రోజు లక్ష్యం.

**క్యాన్సర్ - రకాలు:**

క్యాన్సర్ అనేది శరీరంలోని ఏదైనా అవయవం లేదా కణజాలాన్ని ప్రభావితం చేసే వ్యాధుల యొక్క పెద్ద సమూహం. ఇది అనియంత్రితంగా విభజించే కణాల అసాధారణ పెరుగుదలను సూచిస్తుంది. క్యాన్సర్ ఒక శరీర భాగం లేదా అవయవం లేదా కణజాలం నుండి




మరొకదానికి వ్యాపించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. మానవ శరీరంలోని కణాల పెరుగుదలను ఎప్పుడు ప్రారంభించాలి ? ఎప్పుడు ఆపాలి ? లాంటి సూచనలను కణాలకు వాటిలోని జన్యువులు సమాచారాన్ని పంపుతాయి. ఆరోగ్యవంతమైన కణాలు ఈ సూచనలను పాటిస్తాయి. కానీ క్యాన్సర్ కణాలు వాటిని విస్మరిస్తాయి. సాధారణ కణాలు క్యాన్సర్ కణాలుగా మారినప్పుడు అవి అసాధారణంగా అనేక రెట్లుగా వ్యాప్తి చెందుతాయి. క్యాన్సర్లలో సుమారుగా వందకు పైగా రకాలు ఉన్నాయి. అవి ప్రభావితం చేసే కణజాల రకాన్ని బట్టి వాటిని వర్గీకరిస్తారు. వీటిలో మూడు విస్తృత క్యాన్సర్ వర్గీకరణలు ఉన్నాయి. అవి ఘన (సాలిడ్) క్యాన్సర్లు, రక్త క్యాన్సర్లు, మిశ్రమ క్యాన్సర్లు.

**లక్షణాలు:** క్యాన్సర్ లక్షణాలు వ్యక్తి నుండి వ్యక్తికి మారుతూ ఉంటాయి. ఇవి ఒక వ్యక్తికి ఏ రకమైన క్యాన్సర్ ఉంది? అది ఎంత అభివృద్ధి చెందింది ? అనే దానిపై ఆధారపడి ఉంటాయి.

కారణాలు: క్యాన్సర్ రావడానికి ఒకే ఒక్క కారణం లేదు. కానీ కొన్ని కారకాలు అభివృద్ధి చేసే అవకాశాన్ని పెంచుతాయి. అవి జన్యుకారకాలు, పొగాకు వినియోగం, అనారోగ్యకరమైన ఆహారం, శారీరక నిష్క్రియాత్మకత, పర్యావరణ కారకాలు, పోషకాహారలోపం, కొన్నిరకాల రేడియేషన్లు, కాలుష్యం లాంటివి ప్రధానమైనవి.

**ప్రపంచ గణాంకాలు:**

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా మరణాలకు క్యాన్సర్ రెండవ ప్రధాన కారణం.

క్యాన్సర్ నిర్ధారణ తర్వాత 5 ఏళ్లలోపు జీవించి ఉన్న వారి సంఖ్య 5.35 కోట్లుగా అంచనా వేయబడింది. అంతర్జాతీయ క్యాన్సర్ పరిశోధనా ఏజెన్సీ ప్రపంచ క్యాన్సర్ తాజా గణాంకాల ప్రకారం 2022 సంవత్సరంలో రెండు కోట్లు కొత్త క్యాన్సర్ కేసులు, 97 లక్షల మరణాలు సంభవించాయి. సుమారు 9 మంది పురుషులలో ఒకరు, పన్నెండు మంది మహిళల్లో ఒకరు ఈ వ్యాధితో మరణిస్తున్నారు. గ్లోబల్ క్యాన్సర్ అబ్జర్వేటరీ అంచనా ప్రకారం 2022లో ప్రపంచవ్యాప్తంగా మూడింట రెండు వంతుల కొత్త కేసులు, మరణాలలో పది రకాల క్యాన్సర్‌లను కలిగి ఉన్నాయని చూపిస్తున్నాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా అత్యంత సాధారణంగా సంభవించే క్యాన్సర్. ఇవి 25 లక్షలు కేసులుతో(12.4%) ప్రథమ స్థానంలోనూ, స్త్రీలలో రొమ్ము క్యాన్సర్లు 23 లక్షల (11.6%) కేసులుతో రెండవ స్థానంలో ఉన్నాయి. కొలొరెక్టల్ క్యాన్సర్ 19 లక్షల (9.6% ) కేసులతోను, ప్రోస్టేట్ క్యాన్సర్ 15 లక్షల( 7.3%) కేసులు, పొట్ట క్యాన్సర్ 9.7 లక్షల ( 4.9%) కేసులతో తరువాత స్థానాలలో ఉన్నాయి. పురుషులలో ప్రోస్టేట్, కొలొరెక్టల్ క్యాన్సర్లు సాధారణంగా సంభవించే క్యాన్సర్లలో రెండవ, మూడవ స్థానంలో ఉన్నాయి.

**మరణాలు:** మొత్తం క్యాన్సర్ మరణాలలో 18 లక్షల (18.7%) మరణాలు ఊపిరితిత్తుల క్యాన్సర్, కొలొరెక్టల్ క్యాన్సర్లతో 9 లక్షలు ( 9.3%), కాలేయ క్యాన్సర్లతో 7.6 లక్షలు (7.8%), బ్రెస్ట్ క్యాన్సర్లతో 6.7 లక్షలు( 6.9%), పొట్ట క్యాన్సర్లతో 6.6 లక్షలు (6.8%) మరణాలు సంభవించాయి. మహిళలలో ప్రధాన కారణం రొమ్ము క్యాన్సర్. అదే పురుషుల విషయం వచ్చేసరికి ఊపిరితిత్తుల క్యాన్సరుగా ఉంది.

**మన దేశంలో పరిస్థితి:**

140 కోట్లకు పైగా జనాభా ఉన్న మన దేశంలో క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. 2023 లో మనదేశంలో 14,96,972 క్యాన్సర్ కేసులు నమోదయ్యాయని నేషనల్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నివేదిక చూపిస్తుంది. 2040 నాటికి భారతదేశంలో క్యాన్సర్ కేసులు రెట్టింపు అవుతాయని అంచనా.

ప్రతి సంవత్సరం సుమారు 8 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. వీటిలో నోరు, ఊపిరితిత్తులు, తల, మెడ క్యాన్సర్లతో సహా పొగాకు సంబంధిత క్యాన్సర్లు ప్రబలంగా ఉన్నాయి. ఈ క్యాన్సర్లు చాలావరకు నివారించదగినవి. ఇవి ప్రారంభ జోక్యం, జీవనశైలి మార్పు, పొగాకు విరమణ కార్యక్రమాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతున్నాయి.

క్యాన్సర్ కేసుల పెరుగుదలకు చాలా మంది రోగులు స్టేజ్ 4లో ఉండటం పేలవమైన ఫలితాలకు దారితీస్తుంది. వైవిధ్యమైన జనాభా, ఆరోగ్య సంరక్షణ అసమానతలు ఉన్న మనదేశంలో ప్రారంభ రోగ నిర్ధారణ, చికిత్సకు సమాన ప్రాప్యతను అందించడంలో సవాళ్లను ఎదుర్కొంటోంది. మెరుగైన ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు, ప్రజా అవగాహన ప్రచారాలు, క్యాన్సర్ సంరక్షణ సౌకర్యాల విస్తరణ ద్వారా ఈ అంతరాలను పరిష్కరించే ప్రయత్నాలు ఈ నివారించదగిన వ్యాధిని తిప్పికొట్టడానికి అవసరం.

**అవగాహనే ప్రధానం :**

సాధారణ స్క్రీనింగ్‌లు, ముందస్తుగా గుర్తించడం అనేది మనుగడ రేటును మెరుగుపరచడంలో సహాయపడే రెండు ప్రధాన అంశాలు. ప్రస్తుతం శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, హార్మోన్ థెరపీ, స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంట్లు, ఎమ్ - ఆర్ఎన్ఎ టీకాలు లాంటి అధునాతన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఏదేమైనా వివిధ రకాల క్యాన్సర్లను నివారించవచ్చు. విస్తృతమైన అవగాహన, సకాలంలో జోక్యం చేసుకోవడం ద్వారా క్యాన్సర్ భారాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. అన్నింటికంటే ప్రధానమైంది క్యాన్సర్ను ముందుగా గుర్తించడం.

**జనక మోహన రావు దుంగ**
**ఫోన్: 8247045230**


# విలువలు లేకపోతే వేస్టే!



**పిల్లల పెద్దల యెడగడు మన్ననచే మెలగు సుజన మార్గంబులనీ వెన్నికొని తిరుగుచుండిన నన్ని యెడల నెనబడుదువన్న కుమారా!**

దీని అర్థం, కుమారా! నీవు చిన్నవారిని, పెద్దవారిని చూచిన యెడల మర్యాదతో, విజ్ఞతతో ప్రవర్తించవలెను. మంచివారు నడుచు మార్గములందు నడువు. అట్లు నీవు ప్రవర్తించుచుండిన యెడల లోకమంతటను ప్రఖ్యాతికెక్కగలవు. అందరూ నిన్ను పొగుడుతారు అదే విలువ. అవును తగ్గింపులోనే హెచ్చింపు ఖచ్చితంగా ఉంటుంది. ఎంతగా తగ్గించుకుంటే అంతగా హెచ్చింపబడతాము. తమకు తాము హెచ్చించుకుంటే ఖచ్చితంగా వారు తగ్గించబడతారు. జీవితంలో ప్రత్యక్షంగా గమనించాను. ఇగోలతో పోయి అఘోరించడం కంటే సూపర్ ఇగోతో పోతూ అమూల్యమైన సేవలు అందించవచ్చు. ఎందుకనగా తగ్గింపు ధోరణి గర్వాన్ని దరిచేయనీయదు. దీనికి విరుద్ధంగా గర్వంతో, అహంభావంతో ప్రవర్తిస్తే గతులుతప్పుతాయి. దీన్నే క్లుప్తంగా అతి చేస్తే గతి చెడుతోందంటారు. గర్వం వెనుక నాశనం ఉంటుంది. తగ్గింపు తత్వం, ఇచ్చిపుచ్చుకునే ధోరణి, తదానుభూతి, సంపూర్ణ మూర్తిమత్వ లక్షణాలను ఆపాదించుకుంటూ జీవిస్తే ఖచ్చితంగా విలువలు ప్రతిబింబిస్తాయి.

విలువలతో జీవించడం అంటే పరిమళంతో జీవితాలు గుభాలించడమే! విలువలను కలిగి ఉంటూ విలువలతో జీవించిన ఎందరో మనకు ఆదర్శప్రాయులుగా, మార్గదర్శకులుగా నిలిచిపోయారు. చరిత్రలో వారు నక్షత్రాల వలె వెలుగుతూనే ఉంటారు. దీనికై అనేక ఉదాహరణలను నేను చెప్పగలిగినా, చిన్న సందర్భాలు చెబుతాను. శ్రీరాముని తండ్రి చక్రవర్తి. మామ కూడా



చక్రవర్తే. ఇక తన పట్టాభిషేకమే తరువాయి. అయినా కొన్ని స్వార్థపూరిత ఆలోచనల ఫలితంగా రాజరికాన్ని తృణప్రాయంగా వదిలి తండ్రి ఆజ్ఞను జవదాటకుండా అరణ్యవాసంకై వెళ్ళాడు. విలువలతో ప్రవర్తించాడు. అందుకే ఆదర్శప్రాయుడుగా మిగిలిపోయాడు. ఇలా ఎందరి గూర్చో చెప్పవచ్చు. దీనికి గల ఏకైక కారణం విలువలతో చక్కగా జీవించడమే! మనిషిగా జీవించడం వేరు, మానవత్వ విలువలతో జీవించడం వేరు. ఈ రెండో కేటగిరీకి చెందిన వారే మహాత్ములు. అలాంటి వారిని చూస్తేనే సృష్టి మరియు ప్రకృతి పులకరించిపోతూ తన సృష్టి ధర్మాన్ని నిర్వహిస్తోంది. పంచభూతాలు సైతం వీరికి సపోర్టివ్ గా ఉంటాయి. చరిత్రను మరియు కొందరి జీవిత చరిత్రలను కూలంకుషంగా పరిశీలిస్తే అనేక వాస్తవాలు వెల్లడవుతాయి. విలువలు లేనిది ఏదైనా వేస్టే!.


ఉదాహరణకు, సహజవనంలో చెట్లకు ఉన్న సహజంగా ఉండే పూలపై తుమ్మెదలు, తేనెటీగలు వాలుతూ వాటి మధురిమను ఆస్వాదిస్తాయి. అంతేకానీ బజార్లో అతి సుందరంగా, ఎట్రాక్టివ్ గా ఉండే కృత్రిమ ప్లాస్టిక్ పూల దిక్కే చూడవు కదా.!

ఇష్టపడడం అనేది విలువలకు తార్కాణం. విలువ ఎలా కలుగుతుంది? ఎలా పెరుగుతుంది? అని ఆలోచిస్తే మనం చూపే ప్రేమ, నడవడి, ప్రవర్తన, సంస్కృతి, సమగ్ర మూర్తిమత్వ లక్షణాలతోనేనని స్పష్టంగా చెప్పవచ్చు. సోమరితనం, అతినిద్ర, భయం, కోపం, పనులను చేయకపోవడం, అవినీతి, పనులను సాగదీయడం, ఈర్ష్య, ద్వేషం, అసూయలు విలువలను పూర్తిగా హరించి వేస్తాయి. పతనావస్థకు చేరుస్తాయి. చివరికి అవే పాతాళానికి దారి చూపిస్తాయి. ఇవన్నీ దోషాలుగా చెప్పవచ్చు. అయితే పుణ్యకార్యాలు, సేవాభావం, జ్ఞానం, విద్య, వినయం, శీలం అనేవి విలువలను ప్రతిబింబిస్తాయి. జీవితాలకు తగు అర్థాన్ని కలిగిస్తాయి. నీటిని చూడండి ఎక్కడికైనా, ఎప్పుడైనా సరే తగ్గింపు ధరణితో పారుతూ, భూమిలో ఇంకుతూ తనను భద్రపరిచే ప్రాంతాల్లో (కుంటలు, చెరువులు, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు) చక్కగా ఇమిడిపోతూ అందరికీ అన్ని విధాలుగా ఉపయోగకరంగా ఉంటూ ప్రత్యేక విలువలను కలిగి ఉంటుంది. నీటి లభ్యత లేనప్పుడు దాని విలువ తెలుస్తుంది. మరో ఉదాహరణ, సముద్రంలో దొరికే ఒక రకపు అరుదైన చేప చచ్చినదైనా వేలల్లో ధర పలుకుతుంది. దాని విలువ దానిదే మరి. బ్రతికున్నప్పుడు అన్యాయంగా, అక్రమంగా కోట్లకు కోట్లు సంపాదించి, అఖండ డబ్బులు సంపాదించి మనిషి చచ్చిన తరువాత అతని విలువ సున్నా! అడ్డగోలుగా బ్రతికిండు అందుకే చచ్చిండు అనే పేరు కేవలం విలువలు లేకపోవడం వల్లనే వస్తుంది. పరిపూర్ణ మానవత్వ విలువలతో జీవించి, కాలం చేసిన వారిని కడసారి చూసేందుక, కాడి మోసేందుకు అనేకులు వస్తారు. తమ గాఢమైన శ్రద్ధాంజలి ప్రకటిస్తారు. దీనికి విరుద్ధంగా బ్రతికినవారు చస్తే ఎం జరుగుతుందో చూస్తున్నాము కదా! ఇదే విలువలకు నిదర్శనం. ఒక చిన్న బాటిల్ని మంచినీటితో నింపితే దాని ఖరీదు రూ. 5 ఉండవచ్చు. అదే బాటిల్ లోనే పెట్రోల్ నింపితే దాని విలువ 50 రూపాయలు ఉండవచ్చు. అదే బాటిల్లో పాదరసం పోస్తే దాని విలువ వేలలో ఉంటుంది. ఇక్కడ బాటిల్ ఒకటే. కేవలం దానిలోని పదార్థాలు మాత్రమే మారి విలువలు పెంచాయి. అదే రీతిలో వ్యక్తి అంతర్గత సుగుణాలను, ప్రవర్తనలను బట్టి వ్యక్తి విలువలు మారుతుంటాయి. ఇక్కడ శరీర సౌందర్యం కంటే అంతర్గత ఆత్మ సౌందర్యాలు ఘనమైన విలువలని ఇస్తాయి. గుణగణాలే అంతర్గత సౌందర్యానికి ప్రతిబింబాలు. ఇవే విలువలను ఆపాదిస్తూ పెంపొందిస్తాయి. ఇక మరో చిన్న ఉదాహరణతో ఈ వ్యాసాన్ని ముగిస్తా. ఒక టీచర్ తరగతిలో విద్యార్థులకు 500 రూపాయల నోట్లు చూపిస్తూ, ఇది ఎవరికి కావాలంటే అందరూ కావాలంటూ చేతులెత్తుతారు. టీచర్ అదే నోటును మడిచి ముడతలు చేసిన తర్వాత ఇది ఎవరికి కావాలంటే మరల అందరూ కావాలంటూ చేతులెత్తుతారు. అంటే నోటు నలిగినా దాని విలువ మారలేదు. మన బ్రతుకులు కూడా ఉత్తమ వ్యక్తిత్వం, నడవడి, మూర్తిమత్వ లక్షణాలతో ఉండాలి. అప్పుడే విలువ. అందుకే నడిచేటప్పుడు నడవాలి. తినేటప్పుడు తినాలి. చదివేటప్పుడు చదవాలి. పని చేసేటప్పుడు పని చేయాలి. ఎప్పటి పని అప్పుడే చక్కగా చేయాలి. ఎవరికి నిర్దేశించిన పని, దేనికి నిర్దేశించిన పని వారు నిర్వహిస్తే విలువలు గోచరిస్తాయి. దీనికి విరుద్ధంగా ప్రవర్తిస్తేనే తిప్పలు తప్పవు. చివరిగా విలువల గురించి తెలుసుకోవాలి. విలువలను కలిగి ఉండాలి. విలువలతో ప్రవర్తిస్తూ సమాజంలో విలువలు పెంచుకోవాలి. స్వచ్ఛమైన విలువలతో జీవిస్తే స్వర్గమే సరిహద్దు. ఈ వ్యాసానికి ఎంతోకొంత విలువిస్తారని భావిస్తూ, తదుపరి వ్యాసం విలువల గూర్చి వివరాలుతో రాసే ప్రయత్నం చేస్తా.

**డాక్టర్ యం.ప్రభుదయాల్,**
**మాజీ సెనెట్ మెంబర్ - కాకతీయ యూనివర్సిటీ,**
**జీవిత సభ్యులు - ఐఏటిఇ,**
**మండల విద్యాశాఖ అధికారి - కొత్తగూడెం.**
**సెల్: 9848434497**

## దేవుడి ఉనికికి రుజువేదీ?

భక్తి



భారతీయత తాత్త్వికతను విశ్వవ్యాప్తం చేయడానికి పరిశ్రమించిన మహనీయుడు స్వామి వివేకానంద. కోల్‌కతాలోని ఒక సంపన్న కుటుంబంలో జన్మించిన ఆయనకు తల్లితండ్రులు పెట్టిన పేరు నరేంద్రనాథ్. చిన్న వయసునుంచే ఆయన ఆటపాటల్లో, చదువులో చురుగ్గా ఉండేవారు. గణితం, చరిత్ర, ఫిలాసఫీలో పట్టభద్రుడయ్యాక, న్యాయ విద్యను అభ్యసించారు. కళాశాలలో చదువుతున్నప్పుడే... శ్రీ రామకృష్ణ పరమహంసను కలుసుకున్నారు. అప్పటికి వివేకానందుడి వయసు పద్దెనిమిదేళ్ళు. నాటినుంచి శ్రీరామకృష్ణుల ఆధ్యాత్మిక మార్గదర్శకత్వంలో తనను తాను తీర్చిదిద్దుకున్నారు.

వివేకానందుడు ఎల్లప్పుడూ తార్కికంగా ఆలోచించేవారు. తనకు ప్రశ్నగా అనిపించిన ప్రతిదానికీ సరైన సమాధానాన్ని కోరుకొనేవారు. ఒక రోజు ఆయన శ్రీరామకృష్ణుల దగ్గరకు వచ్చి "మీరు ఎప్పుడూ దేవుడు గురించి మాట్లాడుతూ ఉంటారు. కానీ దేవుడున్నాడని రుజువేమిటి? అలాంటి రుజువు ఏదైనా ఉంటే నాకు చూపించండి" అని అడిగారు.

శ్రీరామకృష్ణులు నవ్వుతూ "దేవుడు ఉన్నాడనడానికి నేనే రుజువు" అన్నారు. ఆ మాటకు తక్షణమే ఏ జవాబు ఇవ్వాలో వివేకానందుడికి తెలియలేదు. అక్కడినుంచి వెళ్ళిపోయారు. మూడు రోజుల తరువాత మళ్ళీ గురువు దగ్గరకు వచ్చి "దేవుడు ఉన్నాడనడానికి మీరే రుజవని చెప్పారు. మరి నాకు దేవుణ్ణి చూపించగలరా?" అని ప్రశ్నించారు.

%వాదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి

"దేవుణ్ణి చూసే ధైర్యం నీకుందా?" అని అడిగారు శ్రీరామకృష్ణులు. ఉంది అన్నారు వివేకానందుడు.

అప్పుడు శ్రీరామకృష్ణులు తన కాలిని చాపి... ఎదురుగా కూర్చున్న వివేకానందుడి ఛాతీ మీద పాదాన్ని పెట్టి నొక్కారు. తక్షణం వివేకానందుడిలో ఏదో కలవరం కలిగింది. సమాధి స్థితిలోకి వెళ్ళిపోయారు. అలా దాదాపు పన్నెండు గంటల సేపు ఆ స్థితిలోనే ఉండిపోయారు. దైవం ఉనికి గురించి సందేహంతో సహా వివేకానందుడి మనసులో ఉన్న ప్రశ్నలన్నిటికీ సమాధానం దొరికింది. పరిపూర్ణమైన జ్ఞానం, అవగాహనతో ఆ స్థితి నుంచి బయటకు వచ్చారు.

ఆ తరువాత... వివేకానందుడు తన జీవితంలో గురువును మరో ప్రశ్న ఎప్పుడూ అడగలేదు. శ్రీరామకృష్ణుల సందేశాన్ని ప్రపంచమంతటా చాటిచెప్పారు. "ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువతరం ఈ దేశానికి అవసరం" అని ప్రకటించిన వివేకానందుడి స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ ఆయన జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా మన దేశం జరుపుకొంటోంది.



అందాన్ని తగ్గించడంలో మొటిమలు ముందుంటాయి. ఇవి రావడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అయితే, పడుకునే ముందు చేసే కొన్ని పొరపాట్లు.. ముఖంపై మొటిమలను పెంచుతాయి. అవేంటో తెలుసుకొని జాగ్రత్తపడితే.. మొటిమలు రాకుండా ఉంటాయి.దిండు కవర్లను మార్చకపోవడం, శుభ్రం చేయకుండా ఎక్కువ రోజులు వాడటం వల్ల మొటిమలు పెరుగుతాయి. చర్మం నుంచి వచ్చే చెమట, బ్యాక్టీరియా, వివిధ రకాల నూనెలు, మృతకణాలు అన్నీ.. దిండ్లపైనే తిష్ఠవేస్తాయి. వాటిని రోజుల తరబడి మార్చకుండా, శుభ్రం చేయకుండా వాడటం వల్ల.. అవన్నీ చర్మ రంధ్రాల్లోకి చేరుతాయి. ఫలితంగా రంధ్రాలు మూసుకుపోయి మొటిమలకు దారితీస్తాయి.



## మొటిమలు కారణాలు

తలకు నూనె పెట్టుకొని రాత్రంతా పడుకుంటే.. జుట్టుకు మేలు కలుగుతుంది. కానీ, ముఖానికి చేటు తెస్తుంది. కుదుళ్లలోని జిడ్డుదనం.. ముఖ చర్మంపై సీబమ్ ఉత్పత్తిని పెంచుతుంది. ఫలితంగా మొటిమలు వచ్చే అవకాశం ఉంటుంది.మేకప్ తొలగించకుండా పడుకున్నా మొటిమలు వస్తాయి. రాత్రంతా మేకప్‌తోనే పడుకుంటే.. అందులోని అవశేషాలు చర్మ రంధ్రాలను మూసేస్తాయి. ఫలితంగా, మొటిమలు ఎక్కువ అవుతాయి.బెడ్రూమ్‌లో ఉండే వాతావరణం కూడా ముఖ సౌందర్యంపై ప్రభావం చూపుతుంది. మరీ వేడిగా, మరీ చల్లగా ఉన్నా.. గదిలో జిడ్డుదనం పెరుగుతుంది. ఇది ముఖంపై మొటిమలకు దారితీస్తుంది.


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5 | హైదరాబాద్ | సోమవారం | 03 । ఫిబ్రవరి । 2025


# అమ్మకు అండ.. బిడ్డకు భరోసా
# ప్రసూతి సెలవులు మీ హక్కు





అమ్మ కావడం ఆడవాళ్లకు ఓ వరం. ఆ వరం అందుకునేవేళ ఆనందంగా, ఆరోగ్యంగా, సౌకర్యంగా బతకాలని అందరూ కోరుకుంటారు. చట్టం కూడా దాన్నే ఆదేశిస్తుంది. పనిచేసే మహిళలకు మాతృత్వపు ఆనందం, ఆరోగ్యం దూరం కాకుండా ఉండేందుకు ప్రసూతి ప్రయోజన చట్టం చేసింది. తల్లి కాబోయే మహిళకు ప్రభుత్వ విభాగాలు, కంపెనీలు సెలవులు, వేతనం, ఇతర సదుపాయాలు కల్పించేలా రక్షణలు ఏర్పాటుచేసింది. ఉద్యోగం పోతుందనే భయం లేకుండా, పుట్టే బిడ్డతో సంతోషంగా గడపమని చెబుతున్నది. ప్రసూతి సదుపాయాల చట్టాన్ని ఎలా ఉపయోగించుకోవాలో ప్రముఖ న్యాయ సహాయకురాలు జి. జ్యోతి రావు తెలియజేసిన వివరాలు పాఠకుల కోసం..

**ప్రసూతి సెలవులు ఎప్పుడు తీసుకోవచ్చు?**

గర్భిణిగా ఉన్నప్పుడు, ప్రసవ సమయంలో, ప్రసవం తర్వాత సెలవులు తీసుకోవచ్చు. గర్భ విచ్ఛిత్తి అయినా, కాబోయే తల్లి ఆరోగ్యం, పుట్టబోయే బిడ్డకు ఇబ్బందులున్నా డాక్టర్ల సలహా మేరకు గర్భం తీయాల్సి వస్తే.. ప్రసూతి ప్రయోజన చట్టం ప్రకారం సెలవులు పొందవచ్చు.

**ప్రసూతి సెలవులు ప్రైవేటు కంపెనీల్లోని ఉద్యోగులకు వర్తిస్తాయా?**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పదిమంది కంటే ఎక్కువ మంది ఉద్యోగులు/ కార్మికులు పనిచేసే ప్రైవేటు సంస్థలు, కర్మాగారాలు, గనులు, దుకాణాలకు ప్రసూతి ప్రయోజన చట్టం వర్తిస్తుంది. ఈ సంస్థల్లోని ఉద్యోగులు, కార్మికులు ప్రసూతి సెలవులు పొందడానికి అర్హులు.

**పెళ్లికాని వాళ్లు ప్రసూతి సెలవులు తీసుకోవచ్చా?**

ప్రసూతి ప్రయోజన చట్టం ద్వారా సెలవులు, వేతనం, సదుపాయాలు పొందడానికి వివాహం, వైధవ్యంతో సంబంధం లేదు. గర్భధారణ అయినట్లుగా వైద్యులు ధ్రువీకరిస్తే చాలు.

**ఈ సెలవులు గరిష్ఠంగా ఎన్ని రోజులు తీసుకోవచ్చు?**

అందరి ఆరోగ్య స్థితి ఒకేలా ఉండదు. అలాగే అందరి ఇళ్లలో ఒకే విధమైన పరిస్థితులు ఉండవు. తల్లి, అత్త సహకారం ఉన్న మహిళలు బిడ్డల ఆలనాపాలనా ఇంట్లో పెద్దవాళ్లకు అప్పగించి ఆఫీస్‌కి వెళ్తుంటారు. కానీ, అందరికీ ఇలాంటి పరిస్థితులు ఉండవు. మరికొంతమంది ప్రసూతి సమయంలో ఆపరేషన్ జరగడం, అనారోగ్యం బారినపడటం వల్ల త్వరగా కోలుకోరు. కాబట్టి ప్రసూతి సెలువులు ముగిసినా విధులకు హాజరయ్యే పరిస్థితి ఉండదు. ఇలాంటి ఆరోగ్య, సామాజిక సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రసూతి సెలవులు పొడిగించుకునేలా చట్టం వెసులుబాటు కల్పించింది.

**ప్రసూతి సెలవుల్లో వేతనం ఎంత ఇస్తారు?**

ప్రసూతి సెలవులన్నీ వేతన సెలవులే. ప్రతి సంస్థ తమ ఉద్యోగినులకు మెడికల్ ఖర్చులు, బోనస్, పిల్లలకు పాలు ఇవ్వడానికి సదుపాయాలు కల్పించాలని ప్రసూతి ప్రయోజన చట్టం నిర్దేశిస్తున్నది. ప్రసూతి ప్రయోజనాల చట్టం స్త్రీలు ఉద్యోగాలు చేయడాన్ని ప్రోత్సహించడమే కాకుండా మాతా శిశు సంక్షేమానికి వసతులు కల్పిస్తుంది. జీతభత్యాలు, ఇంటి అద్దె, వైద్య ఖర్చులకు కోత పెట్టే హక్కు ప్రభుత్వానికి గానీ, ప్రైవేట్ సంస్థలకు గానీ లేదు. కానీ, కార్యాలయానికి హాజరయ్యేందుకు ఇచ్చే ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ లాంటి భత్యాల్లో కోత విధించవచ్చు.

**తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉంటే ముందే ఆఫీసుకు పోవచ్చా?**

ప్రసూతి సెలవులకు గరిష్ఠ పరిమితి ఉంది. కనిష్ఠ పరిమితి అంటూ ఏమీ లేదు. ఆరోగ్యంగా ఉండి, పని చేయగలిగితే కాన్పు అయ్యే రోజు వరకు విధులకు హాజరు కావొచ్చు. ఆ తర్వాత ప్రసూతి సెలవులు తీసుకోవచ్చు. గరిష్ఠంగా సెలవులు వాడుకోదల్చుకోని వాళ్లు, ఆరోగ్యం బాగున్నవాళ్లు ప్రసూతి తర్వాత 18 వారాలు పూర్తికాక ముందే విధులకు హాజరుకావొచ్చు. ప్రసవానికి ముందు ఎనిమిది వారాలే సెలవు తీసుకోవాలనే నిబంధన ఏమీ లేదు. వైద్యులు విశ్రాంతి అవసరమని సూచిస్తే ఎనిమిది వారాల కన్నా ముందు నుంచే సెలవులు తీసుకోవచ్చు.

**సెలవులు పొడిగించుకోవచ్చా?**

ప్రసూతి సెలవులు గరిష్ఠంగా 26 వారాలూ ఉపయోగించుకున్న తర్వాత అవసరాన్ని బట్టి మళ్లీ పొడిగించుకోవచ్చు. కొంతమంది ప్రసవ సమయంలో అరుదైన అనారోగ్య సమస్యలకు గురవుతారు. వాటికి చికిత్స, విశ్రాంతి ఎక్కువ అవసరం. బిడ్డకు కానీ, తల్లికి కానీ అలాంటి ఆరోగ్య సమస్యలు ఉంటే ఈ చట్టం ఎలాంటి ప్రత్యేక సదుపాయాలు కల్పించదు. కానీ, ఆర్జిత సెలవులతో లేదా వేతనం లేని సెలవులతో ప్రసూతి సెలవులను మరో 26 వారాలు పొడిగించుకోవచ్చు. గరిష్ఠంగా 52 వారాల వరకు ఈ చట్టం ద్వారా సెలవులు పొందవచ్చు.

**సెలవులు, వేతనం ఇవ్వకపోతే ఏం చేయాలి?**

ప్రసూతి సెలవులు, వేతనం వర్తించకుండా ఏదైనా సంస్థ ఉద్యోగులతో నియామక సందర్భంలో ఒప్పందం చేసుకుంటే చట్టరీత్యా నేరం. ఇలాంటి నిబంధనలతో నియామక పత్రాలు ఇస్తే వాటిని తిరస్కరించాలి. సంతకం చేయకూడదు. ఆ ఒప్పంద ప్రతిపాదన పట్ల అసమ్మతి తెలియజేస్తూ యాజమాన్యానికి ఉత్తరం రాయాలి. కార్మిక శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలి. లేబర్ కమిషనర్‌ని లేదా కోర్టుని ఆశ్రయించాలి. కొన్ని ప్రైవేటు సంస్థలు, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ఈ నిబంధనలు సంపూర్ణంగా పాటించడం లేదు. ఇలాంటి సంస్థలు ప్రసూతి సెలవులు నిరాకరించినప్పుడు ప్రభుత్వ సంస్థ అయితే పై అధికారులకు ఫిర్యాదు చేయాలి. ప్రైవేటు సంస్థలు అయితే కార్మిక శాఖకు కంప్లయింట్ చేయొచ్చు. అక్కడ న్యాయం జరగకపోతే కోర్టుని ఆశ్రయించవచ్చు.

**ప్రసూతి సెలవుల చట్టం 1961**

పనిచేసే మహిళలకు మానవీయ వసతులు కల్పించాలని, న్యాయపరమైన నిబంధనలు ఉండాలని, ప్రసవ సమయంలో పని నుంచి వెసులుబాటు కల్పించాలని, ప్రభుత్వం ఇతర ప్రయోజనాలు కల్పించాలని భారత రాజ్యాంగం, ఆర్టికల్ 42 స్పష్టం చేస్తున్నది. అంతర్జాతీయ కార్మిక సంస్థ 1952లో తన 103వ సమావేశంలో ప్రసూతి రక్షణ కల్పించాలని నిర్ణయించింది. దానికి లోబడి భారత ప్రభుత్వం 1961లో ప్రసూతి ప్రయోజన చట్టం తెచ్చింది. 2016లో ఈ చట్టంలో కొన్ని సవరణలు చేసింది.

# ప్రేమంటే ఏమిటంటే..



'జనవరి జయం జయం.. ఫిబ్రవరి పెండ్లికి పిలుపు' అని చిన్నప్పటి గేయం. వాలంటైన్ పుణ్యమా అని ఫిబ్రవరి అంతా ప్రేమికుల మాసంగా మారిపోయింది. ఈ నెల కోసం యువత ఏడాదంతా ఎదురు చూస్తూ ఉంటుంది. ప్రేమను వ్యక్తం చేయడానికి, ప్రేమించిన వారితో సమయం గడపడానికి వాలెంటైన్ డేని చాలామంది ఓ ప్రత్యేకమైన సందర్భంగా భావిస్తారు. గిఫ్టులు, టూర్లు ప్లాన్ చేస్తారు. ఫిబ్రవరి 14వ తేదీ ఒక్కరోజులో ప్రపంచవ్యాప్తంగా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందంటే అతిశయోక్తి కాదు. గులాబీలు, చాక్లెట్లు, ఖరీదైన బహుమతుల కొనుగోళ్లతో అన్ని షాపులు బిజీ బిజీ. మనిషిని ఇంతలా వశపరచుకుంటున్న ఈ ప్రేమ ఎక్కడ మొదలవుతుంది? ఎన్ని రకాలుగా ఉంటుందో.. తెలుసుకుందాం.

పరీక్షలఅప్పుడెప్పుడో గజినీ సినిమాలో సూర్య, అసిన్ 'హృదయం ఎక్కడున్నది.. హృదయం ఎక్కడున్నది..' అంటూ ప్రేమ గీతం పాడుకుంటే అందరూ ఫిదా అయ్యారు. ప్రేమ మనిషిలో ఎక్కడ ఉంటుందో తెలుసుకోవడానికి ఒక్కరూ ప్రయత్నించలేదు. సైకాలజిస్టులు మాత్రం ఈ అంశంపైన దృష్టి సారించారు. న్యూయార్క్‌లోని ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ మెడికల్ కాలేజ్‌కి చెందిన బినాక అస్విడో రొమాంటిక్ లవ్‌పై పరిశోధనలో భాగంగా ప్రేమ మెదడులో ఎక్కడ ఉంటుందో తెలుసుకోవడానికి ప్రయత్నించారు. ప్రేమలో ఉన్నవారికి ప్రేయసి లేదా ప్రియురాలు ఫొటో చూపించినప్పుడు మెదడులోని వెంట్రల్ టెగ్మెంటల్ ఏరియా (వీటీఏ), న్యూక్లియస్ అకమ్బన్స్, వెంట్రల్ పల్లిడియం, రఫే న్యూక్లియస్ ప్రాంతాలు ఉత్తేజితమయ్యాయని ఎఫ్.మ్యాగ్నెటిక్ రెజోనెన్స్ ఇమేజింగ్ ద్వారా తెలుసుకున్నారు.

తొలి రోజుల్లో..

వెంట్రల్ టెగ్మెంటల్ ఏరియా రివార్డ్ సిస్టంలో కీలకమైన ప్రాంతం. నూతన ప్రేమికుల్లో ఈ ప్రాంతం బాగా ఉత్తేజితమవుతుందని పరిశోధనలో తేలింది. వెంట్రల్ పల్లీడియం, రఫే న్యూక్లియస్ ప్రాంతాలు 20 ఏళ్ల తర్వాత కూడా ఒకరి పట్ల ఒకరికి ప్రేమ ఉండటానికి కారణమని తెలుస్తుంది. వెంట్రల్ పల్లీడియం అటాచ్‌మెంట్ హార్మోన్లను విడుదల చేసి బంధం నిలబడేలా చేస్తుంది. దీర్ఘకాలిక ప్రేమికుల్లో రఫే న్యూక్లియస్ సెరటోనిన్ హార్మోన్ రిలీజ్ చేసి బంధంలో కుదురుకునేటట్టుగా చేస్తుంది.

మనుషుల్లో ప్రేమ భావన పెంపొందడంలో మెదడులోని రివార్డ్ సిస్టం కీలక పాత్ర పోషిస్తుందని న్యూరోసైన్స్ చెబుతుంది. మెదడులోని హిప్పో క్యాంపస్, మీడియల్ ఇన్సుల, యాంటీరియర్ సింగ్లేట్ భాగాలు రివార్డ్ సిస్టంలో ప్రధాన పాత్ర పోషించి ప్రేమ అనే భావన వృద్ధి చెందేలా చేస్తాయని పరిశోధనలో తేలింది.

**కెమికల్ గడబిడ ..**

ప్రేమ అనే ఫీలింగ్ కలిగినప్పుడు మెదడులో ఏం జరుగుతుందనే దానిపై హార్వర్డ్ మెడికల్ కళాశాల శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. మెదడులో విడుదలయ్యే కొన్ని రసాయనాల ఫలితమే ప్రేమ అని తేల్చి చెప్పారు. ప్రియురాలితో చూపు కలవగానే మెదడులో ఫినెల్ తలామిన్ అనే రసాయనం విడుదలవుతుంది. అరచేతుల్లో చెమట పట్టడం.. మోకాళ్లు వణకడం ఈ హార్మోన్ ప్రభావమే. ఈ లవ్ మాలిక్యూల్ కొద్ది మోతాదులో చాక్లెట్‌లా ఉంటుంది. అందుకనే వాలంటైన్ రోజు చాక్లెట్ల అమ్మకాలు ఊపందుకుంటాయి. ఒక మనిషిపై వ్యామోహం కలగడానికి మెదడు విడుదల చేసే అడ్రినలిన్, డోపమైన్, నారెఫీనెఫ్రిన్ హార్మోన్లే కారణం. నచ్చినవారి చూడగానే శరీరంలో ఈ హార్మోన్లు విడుదలై అనేక స్పందనలు కలిగిస్తాయి. అందుకే ప్రేమికులు గంటల కొద్దీ కబుర్లు చెప్పుకొంటారు. ప్రపంచాన్ని మర్చిపోతారు. ఈ దశలో వీరిలో ఆక్సిటోసిన్ అనే హార్మోన్ రిలీజ్ అవుతుంది. దీని ప్రభావంతో ఒకరిని ఒకరు టచ్ చేయాలని, హగ్ చేసుకోవాలని అనిపిస్తుంది. ఈ హార్మోన్ల ప్రభావం 3 నెలల నుంచి 18 నెలల వరకూ ఉంటుంది. ఆ తర్వాత కూడా ప్రేమ ప్రయాణం దీర్ఘ కాలం కొనసాగితే వాసోప్రెసిన్ అనే హార్మోన్ విడుదల అవుతుంది. ఇది ఇద్దరి మధ్య బంధం మరింత బలపడటానికి దోహదపడుతుంది.

**ఏడు రంగుల వాన**

నేటి యువత ప్రేమ అని అనుకుంటున్నది ప్రేమ కాదు. కేవలం వ్యామోహం మాత్రమే. నిజమైన ప్రేమ అంటే ఏమిటో సైకాలజిస్ట్ స్టర్న్ బెర్గ్ తన త్రిముఖ ప్రేమ సిద్ధాంతంలో వివరించారు. ఇంద్రధనుస్సులో ఏడు రంగులు ఉన్నట్టే ప్రేమకు మౌలికాంశాలు అయిన సాన్నిహిత్యం, వ్యామోహం, నిబద్ధతల కలయికలతో ఏడు రకాల ప్రేమలు పుడతాయని ఆయన వివరించారు. లైకింగ్, ఇన్ ఫ్యాట్, లవ్, ఎంప్టీ లవ్, రొమాంటిక్ లవ్, కంపానియట్ లవ్, ఫటస్ లవ్, కంజుమేటివ్ లవ్ అని ఏడు రకాల ప్రేమలు ఉంటాయని వివరించారు. వీటన్నిటిలోనూ కంజుమెట్ లవ్ అనేది అతి ముఖ్యమైనది. నేటి యువత రొమాంటిక్ లవ్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. అది పరిపూర్ణమైన ప్రేమ కాదు. సాన్నిహిత్యం, వ్యామోహం, నిబద్ధత కలగలిసిన ప్రేమే నిజమైనది, శాశ్వతమైనది. దాన్ని సాధించడం ఎంత కష్టమో, నిలుపుకోవడం కూడా అంతే కష్టం. ప్రేమ స్వరూపాన్ని, పరిపూర్ణత్వాన్ని అర్థం చేసుకున్న వారికి అది ఒక ఎమోషన్‌లా కాకుండా, మోటివేషన్‌లా పనిచేస్తుంది. ప్రేమ సఫలమైనా, విఫలమైనా జీవితంలో ముందుకు తీసుకువెళ్తుంది.

## రోగనిరోధక శక్తి పెంచే
# రుచులివే!





రుతువులు మారే క్రమంలో మన శరీరంపై అనేక రకాల బ్యాక్టీరియాలు దాడి చేస్తూ ఉంటాయి. వీటి దాడులను ఎదుర్కోవటానికి శరీరానికి రోగనిరోధక శక్తి అవసరం. ఈ రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో మనం తినే ఆహారం ప్రధాన పాత్ర పోషిస్తుంది. అలాంటి కొన్ని వంటలు ఎలా చేయాలో మనం తెలుసుకుందాం.

: రోగనిరోధక శక్తి పెంచే రుచులివే!

ఓట్స్ ఫ్రూట్స్ సలాడ్

కావాల్సిన పదార్థాలు:

ఓట్స్- రెండు కప్పులు, దాల్చిన చెక్క పొడి- అర స్పూను, యాపిల్ ముక్కలు- ఒక కప్పు, అరిటిపండు ముక్కలు- ఒక కప్పు, ద్రాక్ష పళ్లు- పది, తేనె- రెండు చెంచాలు, గుమ్మడి గింజలు- చెంచా, నీళ్లు- తగినన్ని.

**తయారీ విధానం**

ఓట్స్‌ను ఒక గిన్నెలో తీసుకొని తగినన్ని నీళ్లు పోయాలి. ఆరు నుంచి ఎనిమిది గంటల పాటు నాననివ్వాలి. ఒకవేళ త్వరగా కావాలనుకుంటే మామూలు నీళ్లకు బదులుగా వేడి నీళ్లు పోస్తే... మూడు గంటల్లో నానిపోతాయి.

నానిన ఓట్స్‌లో ముందుగా యాపిల్ ముక్కలు, అరిటిపండు ముక్కలు, ద్రాక్ష పళ్లు, తేనె, గుమ్మిడి గింజలు కలపాలి.

ఆ మిశ్రమంపై దాల్చిన చెక్క పొడిని చల్లాలి.

**జాగ్రత్తలు**

ఓట్స్‌లో నీళ్లకు బదులుగా పాలు కూడా పోయవచ్చు. దీని వల్ల రుచి మారుతుంది.

కొందరు ఈ సలాడ్‌ను బాగా పలచగా చేస్తారు. అలాంటప్పుడు ఓట్స్‌లో ఎక్కువ నీళ్లు లేదా పాలు పోయాలి.

గుమ్మిడి గింజలతో పాటుగా పొద్దు తిరుగుడు గింజలు, తులసి గింజలను కూడా కలుపుకోవచ్చు.



**అల్లం తులసీ కిచిడీ**

కావాల్సిన పదార్థాలు:బాగా కడిగిన తులసి ఆకులు- రెండు చెంచాలు, తురిమిన అల్లం ముక్కలు: అర చెంచా, బియ్యం- ఒక కప్పు, పెసరపప్పు- అర కప్పు, నెయ్యి- నాలుగు చెంచాలు, కరివేపాకు- రెండు చెంచాలు, జీలకర్ర- అర స్పూను, పసుపు- చిటికెడు, ఉప్పు- తగినంత, నీళ్లు- తగినన్ని.

తయారీ విధానం

ఒక గిన్నెలో బియ్యం, పెసరపప్పు వేసి బాగా కడగాలి. దానిలో నాలుగు కప్పుల నీళ్లు పోయాలి.

తులసి ఆకులు, పసుపు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని కుక్కర్‌లో నాలుగు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి.

ఒక మూకుడులో నెయ్యిని వేడి చేయాలి. దీనిలో జీలకర్ర, అల్లం ముక్కలు, కరివేపాకు వేసి వేయించాలి.

అన్నం, పెసరపప్పు మిశ్రమంలో వేయించిన జీలకర్ర, అల్లం ముక్కలు, కరివేపాకుతో పాటుగా ఉప్పు వేసి బాగా కలపాలి.

**జాగ్రత్తలు**

తులసి ఆకులను వేయించకూడదు. అన్నంతో పాటుగా ఉడకనివ్వాలి. దీని వల్ల తులసి ఆకుల్లోని సారం అన్నంలో కలుస్తుంది.

దీని వల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుంది.

కిమ్చి స్క్రాంబుల్డ్ ఎగ్స్

**కావాల్సిన పదార్థాలు:**

కిమ్చి తయారీకి: సన్నగా తరిగిన క్యాబేజీ- రెండు కప్పులు, ఉప్పు- తగినంత, కారం- చెంచా, వెల్లుల్లి రెబ్బలు- రెండు, అల్లం ముక్కలు- ఒక చెంచా, పంచదార- రెండు **చెంచాలు**

స్క్రాంబుల్డ్ ఎగ్స్ తయారీకి: కోడిగుడ్లు- రెండు, పాలు- పావుకప్పు, బ్రెడ్ ముక్కలు- పావు కప్పు, ఉల్లిపాయ ముక్కలు- రెండు స్పూన్లు, ఉప్పు- చిటికెడు, నూనె లేదా నెయ్యి- ఒక చెంచా.

కిమ్చి తయారీ విధానం:

సన్నగా తరిగిన క్యాబేజీలో ఉప్పు, కారం, వెల్లుల్లి రెబ్బలు, అల్లం ముక్కలు, పంచదార వేసి బాగా కలపాలి. దీనిని ఫ్రిజ్‌లో పెట్టాలి. బాగా ఊరిన తర్వాత బయటకు తీయాలి.

**స్క్రాంబుల్డ్ ఎగ్స్ తయారీ విధానం**

ఒక గిన్నెలో గుడ్లలోని సొనను బాగా కలపాలి. దీనిలో పాలు వేసి మళ్లీ కలపాలి. తర్వాత బ్రెడ్, ఉల్లిపాయ ముక్కలు, ఉప్పు వేసి మిశ్రమంలా చేయాలి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
6 | హైదరాబాద్ సోమవారం 03 । ఫిబ్రవరి । 2025





# జనవరి జీఎస్టీ వసూళ్లలో 12.3 శాతం గ్రోత్.. !

**న్యూఢిల్లీ-నవభూమి:** గతేడాదితో పోలిస్తే జనవరిలో జీఎస్టీ వసూళ్లు 12.3 శాతం వృద్ధి చెంది రూ.1.96 లక్షల కోట్లకు చేరుకున్నాయి. పండుగల సీజన్ తర్వాత వాడకం నెమ్మదించడంతో 2023తో పోలిస్తే 2024 డిసెంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు 7.3 శాతం వృద్ధితో రూ.1.77 లక్షల కోట్ల వద్ద నిలిచాయి. 2024 నవంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు 8.5



శాతం పెరిగినా, డిసెంబర్‌లో నెమ్మదించాయి.

ఇక మొత్తం జీఎస్టీ వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ రూ.36,100 కోట్లు, స్టేట్ జీఎస్టీ రూ.44,900 కోట్లు, ఐజీఎస్టీ వసూళ్లు రూ.1.01 లక్షల కోట్లు, జీఎస్టీ సెస్ వసూళ్లు రూ.13,400 కోట్లు నమోదయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ వసూళ్ల రూపంలో ఆదాయం 11 శాతం వృద్ధి చెంది రూ.11.78 లక్షల కోట్లకు చేరుతుందని కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంట్‌కు సమర్పించిన బడ్జెట్‌లో తెలిపింది.




# ఎంఎస్ఎంఈలకు ఊతం



**న్యూఢిల్లీ- నవభూమి:**దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమల (ఎంఎసఎంఈ) రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈసారి బడ్జెట్‌లో పలు చర్యలు ప్రకటించారు. ఎంఎసఎంఈల వర్గీకరణకు సంబంధించిన పెట్టుబడి పరిమితిని 2.5 రెట్లు, టర్నోవర్ లిమిట్‌ను 2 రెట్లు పెంచారు. రూ.2.5 కోట్ల వరకు పెట్టుబడి, రూ.10 కోట్ల వరకు న్యూఢిల్లీ: దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమల (ఎంఎసఎంఈ) రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈసారి బడ్జెట్‌లో పలు చర్యలు ప్రకటించారు. ఎంఎసఎంఈల వర్గీకరణకు సంబంధించిన పెట్టుబడి పరిమితిని 2.5 రెట్లు, టర్నోవర్ లిమిట్‌ను 2 రెట్లు పెంచారు. రూ.2.5 కోట్ల వరకు పెట్టుబడి, రూ.10 కోట్ల వరకు వార్షిక టర్నోవర్ కలిగిన వాటిని సూక్ష్మ పరిశ్రమగా పరిగణిస్తారు. రూ.25 కోట్ల వరకు పెట్టుబడి, రూ.100 కోట్ల వరకు టర్నోవర్ కలిగినవి చిన్న స్థాయి పరిశ్రమల పరిధిలోకి వస్తాయి. రూ.125 కోట్ల వరకు పెట్టుబడి, రూ.500 కోట్ల వరకు టర్నోవర్ కలిగిన వాటిని మధ్య స్థాయి పరిశ్రమగా పరిగణిస్తారు. ఎంఎసఎంఈలు సామర్థ్యాన్ని విస్తరించడంతోపాటు సాంకేతిక ఆధునీకరణకు, మరింత మూలధన లభ్యత మెరుగుపడేందుకు ఇది దోహదపడనుందని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. వాటి వ్యాపార వృద్ధిపై నమ్మకం పెంచడంతో పాటు యువతకు భారీగా ఉద్యోగాలు కల్పించేందుకు ఇది దోహదపడనుంద న్నారు. ప్రస్తుతం దేశంలో కోటికి పైగా రిజిస్టర్డ్ ఎంఎసఎంఈలు ఉన్నాయి. వీటిల్లో 7.5 కోట్ల మంది పనిచేస్తున్నారు. దేశ తయారీలో 36 శాతం, ఎగుమతుల్లో 45 శాతం వాటా వీటిదేనని ఆమె పేర్కొన్నారు.

సూక్ష్మ పరిశ్రమల తక్షణ ఆర్థిక అవసరాలను తీర్చుకునేందుకు వీలుగా రూ.5 లక్షల క్రెడిట్ లిమిట్‌తో కూడిన క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఉద్యమ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకున్న మైక్రో కంపెనీలకు ఈ కార్డులు అందుబాటులో ఉంటాయని, తొలి ఏడాదిలో 10 లక్షల కార్డులను జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

సూక్ష్మ, చిన్న స్థాయి పరిశ్రమలకు క్రెడిట్ గ్యారెంటీ పథక పరిమితిని ప్రభుత్వం రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచింది. తద్వారా వచ్చే ఐదేళ్లలో రూ.1.5 లక్షల కోట్ల అదనపు రుణాలు ఈ పరిశ్రమలకు అందుబాటులో వస్తాయని తెలిపారు. అంతేకాదు, వాటికి ఆర్థిక సమస్యల్లేకుండా మంచి పనితీరు కనబరుస్తున్న ఎగుమతి ఎంఎసఎంఈలకు రూ.20 కోట్ల వరకు టర్మ్ లోన్ సదుపాయం కల్పిస్తున్నట్లు కేంద్రం వెల్లడించింది.

5 లక్షల మహిళలు, ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం కొత్త పథకాన్ని ప్రకటించారు. దీని ద్వారా వచ్చే ఐదేళ్ల పాటు రూ.2 కోట్ల వరకు టర్మ్ లోన్స్ అందించనున్నారు.

స్టార్టప్‌లకు కూడా క్రెడిట్ గ్యారంటీ పథకం కింద కవరేజీని రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన 27 రంగాలకు రుణా లపై గ్యారెంటీ ఫీజును ఒక శాతానికి తగ్గించారు.

# కీలక టెక్నాలజీ ప్రాజెక్టులకు రూ.18,000 కోట్లు

**న్యూఢిల్లీ- నవభూమి:**కీలక టెక్నాలజీ ప్రాజెక్టులకు ప్రభుత్వం కేటాయింపులు పెంచింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను మొబైల్ ఫోన్లు, ఐటీ హార్డ్‌వేర్, రంగాలకు ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకాల (పీఎల్ఐ)తో పాటు సెమీకండక్టర్ పథకం, ఇండియాఏఐ మిషన్ కోసం వార్షిక ప్రాతిపదికనకీలక టెక్నాలజీ ప్రాజెక్టులకు ప్రభుత్వం కేటాయింపులు పెంచింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను మొబైల్ ఫోన్లు, ఐటీ హార్డ్‌వేర్, రంగాలకు ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకాల (పీఎల్ఐ)తో పాటు సెమీకండక్టర్ పథకం, ఇండియాఏఐ మిషన్ కోసం వార్షిక ప్రాతిపదికన 84 శాతం పెంపుతో రూ.18,000 కోట్లు కేటాయించింది. కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రాజెక్టుల కేటాయింపులను రూ.9,766 కోట్లకు సవరించింది. దేశంలో కృత్రిమ మేధ (ఏఐ) ఆవరణ వ్యవస్థ అభివృద్ధితో పాటు ఇందుకు అవసరమైన మౌలిక వసతులకు ఆర్థిక మద్దతు కల్పించేందుకు ప్రారంభించిన ఇండియాఏఐ మిషన్‌కు ఈసారి కేటాయింపులను 11 రెట్లకు పెంచి రూ.2,000 కోట్లకు చేర్చారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖకు మొత్తం రూ.26,026.25 కోట్లు కేటాయించారు.

# ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచే ఎందుకు మొదలవుతుంది.. కారణాలు మీకు తెలుసా..

**న్యూఢిల్లీ- నవభూమి:**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి సాధారణ బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఇది ఏప్రిల్ 1, 2025 నుంచి మార్చి 31, 2026 వరకు వర్తిస్తుంది. అయితే భారతదేశంలో ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచే ఎందుకు ప్రారంభమవుతుంది, దీనికి గల కారణాలు ఏంటనేది ఇక్కడ తెలుసుకుందాం.

**వ్యవసాయంతో సంబంధం**

భారతదేశంలో ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న ప్రారంభమై, మరుసటి సంవత్సరం మార్చి 31న ముగుస్తుంది. ఇది దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణంగా పంట కాలానికి సరిపోయే షెడ్యూల్ అని నిపుణులు చెబుతున్నారు. మన భారత ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి ఉంటుంది. చారిత్రాత్మకంగా కూడా భారతదేశం వ్యవసాయ దేశం. దేశంలో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రుతుపవనాలు ఉంటాయి. ఇది వ్యవసాయంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రైతులు సాధారణంగా జూన్-జూలైలో పంటలు విత్తడం ద్వారా, అక్టోబర్-మార్చిలో పంట కోస్తారు. ఇలాంటి పరిస్థితిలో ఈ షెడ్యూల్ ప్రకారం పనిచేయడం వల్ల ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రణాళికలు సిద్ధం చేయడం సులభం అవుతుంది.

%వ్యవసాయ విధానాలు, సబ్సిడీలు..ఆ క్రమంలో అంచనా వేసిన పంట ఉత్పత్తి ఆధారంగా, ప్రభుత్వం రాబోయే సంవత్సరానికి వ్యవసాయ విధానాలు, సబ్సిడీలు మొదలైన వాటిని ప్రకటించుకోవచ్చు. ఉత్పత్తి చేసిన ధాన్యాలను జాగ్రత్తగా చూసుకోవచ్చు. దీంతోపాటు నిల్వ చేయడానికి సిద్ధం చేసుకోవచ్చు. ఈ కాలంలో రైతులు, వ్యవసాయ సంబంధిత వ్యాపారాలు లాభాలను ఆర్జిస్తాయి.

# 80కి పైగా కనెక్టెడ్ ఫీచర్లతో కియా సైరోస్ ఆవిష్కరణ.. ఆ మూడు కార్లకు గట్టి పోటీ.. ధరెంతంటే..!




**న్యూఢిల్లీ- నవభూమి:** దక్షిణ కొరియా కార్ల తయారీ సంస్థ కియా ఇండియా .. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సబ్-4 మీటర్ కంపాక్ట్ ఎస్‌యూవీ కియా సిరోస్ కారును దేశీయ మార్కెట్‌లో ఆవిస్కరించింది. ఈ కారు ధర రూ.9 లక్షల నుంచి (ఎక్స్ షోరూమ్) ప్రారంభం అవుతుంది. టాప్ వేరియంట్ కారు ధర రూ.17.80 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఇతర కార్లతో కాంపిటీటివ్‌గా ఉండటంతోపాటు ప్రయాణించే వారికి కంఫర్ట్‌గా, స్పేసియస్‌గా ఉంటుంది. పలు అద్భుతమైన ఫీచర్లు, పవర్ ట్రైన్ ఆప్షన్లలో అందుబాటులో ఉంది. ఇప్పటికే ఈ సెగ్మెంట్‌లో మార్కెట్‌లో ఉన్న మారుతి సుజుకి బ్రెజా , టాటా నెక్సాన్ హ్యుండాయ్ వెన్యూమహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్ఓ ( కార్లకు గట్టి పోటీ ఇస్తుందీ కియా సైరోస్ .

**రెండు ఇంజిన్ ఆప్షన్లతో కియా సైరోస్**

కియా సైరోస్ రెండు ఇంజిన్ ఆప్షన్లు - స్మార్ట్ స్ట్రీమ్ 1.0 లీటర్ టీ-జీడీఐ పెట్రోల్ , 1.5 లీటర్ల సీఆర్‌డీఐ వీజీటీ డీజిల్ ఆప్షన్లలో లభిస్తుంది. టీ-జీడీఐ పెట్రోల్ ఇంజిన్ గరిష్టంగా 120పీఎస్ విద్యుత్, 172ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. సీఆర్‌డీఐ వీజీటీ డీజిల్ ఇంజిన్ గరిష్టంగా 116పీఎస్ విద్యుత్, 250ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. టీ-జీడీఐ పెట్రోల్ ఇంజిన్ కారు 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ లేదా 7-స్పీడ్ డీసీటీ, సీఆర్‌డీఐ వీజీటీ డీజిల్ ఇంజిన్ 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ లేదా 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లలో లభిస్తుంది.కియా సైరోస్ కారు సిక్స్ ట్రిమ్స్- నాలుగు స్టాండర్డ్, రెండు ఆప్షన్లు - హెచ్‌టీకే హెచ్‌టీకే (ఓ) హెచ్‌టీకేం హెచ్‌టీఎక్స్ హెచ్‌టీఎక్స్ం హెచ్‌టీఎక్స్ం (ఓ) ఆప్షన్లలో అందుబాటులో ఉంది.

వేరియంట్ల వారీగా కియో సిరోస్ ధరలు ఇలా (ఎక్స్ షోరూమ్)

కియా సిరోస్ టీ-జీడీఐ పెట్రోల్

హెచ్‌టీకే 6 మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ - రూ.9 లక్షలు

హెచ్‌టీకే (ఓ) 6మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ - రూ.10 లక్షలు

హెచ్‌టీకే ం 6 మాన్యువల్ ట్రాన్స్‌మిషన్- రూ. 11.50 లక్షలు

హెచ్‌టీఎక్స్ 6మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ -రూ.13.30 లక్షలు

హెచ్‌టీకేం 7డీసీటీ - రూ.12.80 లక్షలు

హెచ్‌టీఎక్స్ 7డీసీటీ - రూ.14.60 లక్షలు

హెచ్‌టీఎక్స్ం 7డీసీటీ - రూ.16 లక్షలు

హెచ్‌టీఎక్స్ం(ఓ) 7డీసీటీ %- రూ. 16.80 లక్షలు

కియా సిరోస్ సీఆర్‌డీఐ వీజీటీ డీజిల్

హెచ్‌టీకే (ఓ) 6మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ -రూ.11 లక్షలు

హెచ్‌టీకే ం 6 మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ - రూ.12.50 లక్షలు

హెచ్‌టీఎక్స్ 6మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ - రూ.14.30 లక్షలు

హెచ్‌టీఎక్స్ం 6ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ -రూ.17 లక్షలు

హెచ్‌టీఎక్స్ ం (ఓ) 6ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ - రూ.17.80 లక్షలు

కే1 ప్లాట్‌ఫామ్‌పై రూపుదిద్దుకున్న సబ్-4 మీటర్ కంపాక్ట్ ఎస్‌యూవీ

దేశీయ మార్కెట్‌లోకి అత్యధిక ఫీచర్లతో వస్తున్న సబ్-4 మీటర్ కంపాక్ట్ ఎస్‌యూవీగా కియా సైరోస్ నిలుస్తుంది. హై ఎండ్ వేరియంట్ కార్లు లెవల్-2 అడాస్ ఫీచర్లతో వస్తున్న కార్ల ధరలు ఎక్కువగానే ఉంటాయి. కే1 ప్లాట్‌ఫామ్‌పై ై రూపుదిద్దుకున్న న్యూ కియా ఎస్‌యూవీ ఈ కియా సైరోస్ . కార్నివాల్ లగ్జరీ ఎంపీవీ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఈవీ9 స్ఫూర్తితో రూపుదిద్దుకున్నది కారు. కారు ఫ్రంట్‌లో కియా సిగ్నేచర్ డిజిటల్ టైగర్ ఫేస్‌తో సిగ్నేచర్ స్టార్ మ్యాప్ ఎల్ఈడీ లైటింగ్ (హెడ్ ల్యాంప్స్, డీఆర్ఎల్స్), రేర్‌లో ఎల్-షేప్డ్ ఎల్ఈడీ టెయిల్‌ల్యాంప్స్ ఉంటాయి. 17-అంగుళాల క్రిస్టల్ కట్ అల్లాయ్ వీల్స్ ఉంటాయి. కియా లోగో ప్రొజెక్షన్‌తోపాటు ఫ్లష్ డోర్ హ్యాండిల్స్, పడల్ ల్యాంప్స్ ఉంటాయి.

30-అంగుళాల ట్రినిటి పనోరమిక్ డిస్‌ప్లే ప్యానెల్‌తో సైరోస్

కియా సైరోస్ ) కారు 30-అంగుళాల ట్రినిటి పనోరమిక్ డిస్‌ప్లే ప్యానెల్ (ఇన్‌ఫోటైన్‌మెంట్, క్లైమేట్ కంట్రోల్, ఇన్‌స్ట్రుమెంట్ ప్యానెల్), వైర్‌లెస్ ఆపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, కనెక్టెడ్ కార్ నేవిగేషన్ కాక్‌పిట్, అల్లాయ్ పెడల్స్, 64 కలర్ అంబియెంట్ మూడ్ లైటింగ్, ఫోర్ వే పవర్డ్ డ్రైవర్ సీట్, హార్మన్ కార్డోన్ 8-స్పీకర్ సౌండ్ సిస్టమ్, వైర్‌లెస్ చార్జర్, డ్యుయల్ పేన్ పనోరమిక్ సన్‌రూఫ్ ఉంటాయి. సబ్-4 మీటర్ కంపాక్ట్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లోనే తొలిసారి ఫస్ట్, సెకండ్ రో సీట్లన్నీ వెంటిలెటెడ్‌గా ఉంటాయి. సెకండ్ రో సీట్లు సైతం తొలిసారి స్లైడింగ్, రీసైక్లింగ్ ఫీచర్లు జత చేశారు.

22 కంట్రోలర్ ఆటోమేటిక్ అప్‌డేటింగ్ ఫీచర్స్ ఇలా ఈ సెగ్మెంట్‌లోనే తొలిసారి ఓవర్ ది ఎయిర్ (ఓటీఏ) సాఫ్ట్‌వేర్ అప్‌డేట్స్, 22 కంట్రోలర్ల ఆటోమేటిక్ అప్‌డేటింగ్ వంటి 80కి పైగా కనెక్టెడ్ ఫీచర్లతో వస్తోంది కియా సైరోస్ ఇందులో కార్ సెంటర్-అసిస్టెడ్ నావిగేషన్ సౌకర్యం కూడా ఉంటుంది. లెవల్ 2 అడాస్ లో ఫార్వర్డ్ కొల్లిషన్ అవాయిడెన్స్ అసిస్ట్, లేన్ కీప్ అసిస్ట్, 360-డిగ్రీ కెమెరా విత్ బ్లైండ్ వ్యూ మానిటర్, స్మార్ట్ క్రూయిజ్ కంట్రోల్, విత్ స్టాప్ అండ్ గో తదితర ఫీచర్లతోపాటు 16 అటానమస్ ఫీచర్లు ఉంటాయి.కియా సైరోస్‌లో కియా ఇండియా సేఫ్టీపై ప్రత్యేక అటెన్షన్ కలిగి ఉంటుంది. సిక్స్ ఎయిర్‌బ్యాగ్స్‌తోపాటు ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, హిల్ స్టార్ట్ అసిస్ట్ కంట్రోల్, వెహికల్ స్టెబిలిటీ మేనేజ్‌మెంట్ 20 స్టాండర్డ్ సేఫ్టీ ఫీచర్లు జత చేశారు. కియా కనెక్ట్ 2.0, ఎస్వోఎస్ ఎమర్జెన్సీ సపోర్ట్, రియల్ టైం డయాగ్నస్టిక్స్, స్టోలెన్ వెహికల్ ట్రాకింగ్ ఫీచర్లూ ఉంటాయి.

# విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసానికి ఇలా నిర్మలమ్మ బడ్జెట్ రిలీఫ్..!



**న్యూఢిల్లీ- నవభూమి:**వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌కు సమర్పించారు. భారతీయ విద్యార్థుల్లో అత్యధికులు ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాలకు వెళుతున్నారు. విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసం కోసం వెళుతున్న భారతీయ విద్యార్థులకు నిర్మలా సీతారామన్ పన్నుల్లో రాయితీ కల్పించారు. విదేశీ చెల్లింపుల మీద టాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్ (టీసీఎస్)ను సవరించారు. సవరించిన టీసీఎస్ ప్రభావం విదేశాల్లో విద్యాభ్యాసం చేసే విద్యార్థులపై ఎలా ఉంటుందో తెలుసుకుందామా..!

విదేశీ చెల్లింపులపై రివైజ్డ్ టీసీఎస్ రేట్స్ ఇలా..

విదేశీ విద్యాభ్యాసం కోసం గుర్తింపు పొందిన ఆర్థిక సంస్థలు, ధృవీకృత చారిటబుల్ సంస్థల నుంచి తీసుకున్న విద్యా రుణాలకు ఆదాయం పన్ను చట్టంలోని 80ఈ సెక్షన్ వర్తిస్తుంది.

- రూ.7 లక్షల వరకూ విదేశీ చెల్లింపులకు టీసీఎస్ వర్తించదు.
- రూ.7 లక్షలపై చిలుకు విదేశీ చెల్లింపులకు టీసీఎస్ వర్తించదు.
- విద్యాయేతర అవసరాల కోసం / 80ఈ సెక్షన్ కిందకు రాని సంస్థ నుంచి తీసుకున్న విద్యారుణం రూ.7 లక్షలు దాటితే 5 శాతం టీసీఎస్ వర్తిస్తుంది.
- ఆదాయం పన్ను చట్టం 206సీ (ఐజీ) సెక్షన్ కింద ఒక ఆర్థిక సంవత్సరంలో విద్యార్థి రూ. 7 లక్షల వరకూ తీసుకున్న రుణంపై ఆథరైజ్డ్ డీలర్లు తప్పనిసరిగా 0.5శాతం టీసీఎస్ వసూలు చేస్తారు. ఆదాయం పన్ను చట్టంలోని 80ఈ సెక్షన్ కింద విద్యార్థులు తీసుకునే విద్యా రుణం రూ.7 లక్షలు దాటితే 0.5 శాతం టీసీఎస్ చెల్లించాల్సి ఉంటుంది.

టీసీఎస్ రేట్ల తగ్గింపుతో విదేశాల్లో విద్యాభ్యాసం చేసే విద్యార్థులు, వారి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుంది. విదేశీ ఉన్నత విద్యాభ్యాసం సులభతరం అవుతుంది. భారతీయ విద్యార్థుల విద్యాభ్యాసం, వృత్తి నైపుణ్య విభాగాలను బలోపేతం చేయాలని కేంద్ర బడ్జెట్ (2025-26)లో నిర్దేశించారు.

# ‘తయారీ’కి పెద్దపీట



‘భారత్‌లో తయారీ’ కార్యక్రమానికి ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. ఇందుకోసం జాతీయ తయారీ మిషన్ (ఎన్ఎంఎం) పేరుతో ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. వ్యాపార, వాణిజ్య విధానాలను సులభతరం చేయడం, ఖర్చులు తగ్గించడం, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ముందుగానే ఉద్యోగులను సిద్ధం చేయడం, అవసరాలకు తగ్గట్టు క్రియాశీలకంగా స్పందించేలా ఎంఎసఎంఈలను ప్రోత్సహించడం, టెక్నాలజీ అందుబాటు, నాణ్యమైన ఉత్పత్తుల తయారీ ఈ మిషన్ ప్రధాన లక్ష్యాలన్నారు. చిన్న, మధ్య తరహా కంపెనీల (ఎస్ఎంఈ)తో పాటు పెద్ద తరహా కంపెనీలూ ఈ మిషన్ పరిధిలోకి వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు వివిధ మంత్రిత్వ శాఖల సమన్వయంతో ఈ మిషన్ ద్వారా తయారీ రంగంలో ఉన్న కంపెనీలకు విధానపరమైన మద్దతుతో పాటు నిర్వహణపరమైన సేవలు అందుతాయని ఆర్థిక మంత్రి ప్రకటించారు. అంతర్జాతీయ అవసరాలకు అనుగుణంగా మన దేశ తయారీ రంగాన్ని అనుసంధానం చేయడమే ఈ మిషన్ ప్రధాన లక్ష్యమన్నారు.మన దేశం నుంచి ఎగుమతుల ప్రోత్సాహానికి ఆర్థిక మంత్రి సీతారామన్ ఈ బడ్జెట్‌లో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం ఎగుమతుల ప్రోత్సాహక మిషన్ (ఈపీఎం) పేరుతో మరో ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ మిషన్ కోసం రూ.2,250 కోట్లు కేటాయించారు. కేంద్ర ఆర్థిక, వాణిజ్య, ఎంఎసఎంఈల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా ఈ మిషన్‌ను నిర్వహిస్తాయి. ఎగుమతిదారులకు తేలిగ్గా రుణాలు అందేందుకు, విదేశాల వాణిజ్యేతర సుంకాల భారం మన ఎగుమతులపై పడకుండా ఉండేందుకు కూడా ఈ మిషన్ దేశీయ కంపెనీలకు సహకరిస్తుంది. అంతర్జాతీయ వాణిజ్య లావాదేవీల డాక్యుమెంటేషన్, ఆర్థిక అవసరాల కోసం ‘భారత్ ట్రేడ్‌నెట్ (బీటీఎన్) పేరుతో ప్రభుత్వ రంగంలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టును ఏర్పాటు చేయబోతున్నట్టు ఆర్థిక మంత్రి ప్రకటించారు. అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా ఈ భారత్ ట్రేడ్ నెట్ ప్రాజెక్టు ఉంటుందన్నారు.

# పాన్ కార్డు దరఖాస్తు చేయడం.. స్టేటస్ చెకింగ్ వచ్చా..




**న్యూఢిల్లీ- నవభూమి:**ఆధార్ కార్డు తర్వాత అత్యంత ముఖ్యమైన గుర్తింపు కార్డు పాన్ కార్డు. బ్యాంకింగ్ సర్వీసెస్ పొందాలన్నా, ఏ ఆర్థిక లావాదేవీ చేయాలన్నా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల కోసం పాన్ కార్డు తప్పనిసరి. దేశంలో బ్యాంక్ అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరికీ పాన్ కార్డు ఉండే ఉంటుంది. ఎందుకంటే బ్యాంకు ఖాతా కావాలంటే పాన్ కార్డు సమర్పించాల్సిందే. మరి మీ పాన్ కార్డు స్టేటస్ ఏంటని ఎప్పుడైనా చెక్ చేసుకున్నారా.. ఇది ఎందుకంత ముఖ్యమో తెలుసా.. ఆ విషయం తెలుసుకునేందుకు మీరు ఎక్కడెక్కడికో వెళ్లనవసరం లేదు. ఇప్పుడు మీ మొబైల్‌లోనే చాలా సులభంగా పాన్ కార్డు స్టేటస్ చెకింగ్ చేయవచ్చు. ఇదే కాదు. కొత్తగా పాన్ కార్డుకు దరఖాస్తు చేసుకునేవారు, ఇది వరకే అప్లై చేసి వేచిచూస్తున్నవారు, పాన్ కార్డు వివరాలు మార్చుకునేవారు ఇలా సింపుల్‌గా ఫోన్ ద్వారానే పూర్తిచేసుకోవచ్చు. అదెలాగో చూద్దాం.

పాన్ కార్డు లేకపోతే బ్యాంక్ ఖాతా తెరవలేము. ఇది లేకపోతే ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు అందవు. ఐడెంటిటీ ప్రూఫ్, టాక్స్ ఫైలింగ్, పెట్టుబడులు, బీమా, బ్యాంకింగ్, పెద్ద మొత్తంలో ఆర్థిక లావాదేవీలు చేయాలంటే ఇప్పుడు ఆధార్ కార్డుతో పాటు పాన్ కార్డు కచ్చితంగా ఉండాల్సిందే. అందుకే పిల్లల నుంచి పెద్దల వరకూ ప్రతి ఒక్కరికీ పాన్ కార్డు చాలా విలువైనది. దేశంలోని ప్రతి ఒక్కరి ఆదాయ వ్యవహారాలు పాన్ కార్డు ద్వారా చాలా ఈజీగా తెలుసుకోవచ్చు. పాన్ నెంబర్ (ఆల్ఫా-న్యూమరికల్ కోడ్)ను డూప్లికేట్ చేయడం అసాధ్యం. కాబట్టి పాన్ కార్డు లేని వారు కచ్చితంగా తీసుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. ఆధార్ పాన్ కార్డులు లింక్‌ను తప్పనిసరి చేసింది.

**మొబైల్‌లో పాన్ కార్డు స్టేటస్ ఇలా చెక్ చేయండి..**

1. ఉపయోగించి..

ముందుగా మీరు దరఖాస్తులో ఇచ్చిన ఫోన్ నెంబర్‌లో SMS యాప్‌ను తెరవండి. SMS యాప్ నుంచి 57575కు"NSDLPAN <15-, అని టైప్ చేయండి.

కొన్ని సెకన్ల వ్యవధిలోనే పాన్ కార్డు స్టేటస్ గురించి అన్ని వివరాలతో కూడిన %SMS% వస్తుంది.

2. మొబైల్ యాప్ ని ఉపయోగించి..

గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ స్టోర్ నుంచి NSDL/UTIITSL యాప్‌ను డౌన్‌లోడ్ చేయండి

యాప్‌ను తెరిచి “PAN”పై క్లిక్ చేశాక Track PAN Status”ని ఎంచుకోండి.

అప్లికేషన్‌లో మీ దరఖాస్తు సంఖ్య, పేరు, పుట్టిన తేదీని పూరించండి.

తర్వాత Submitµµ బటన్‌ను నొక్కండి.

మీ PAN కార్డ్ స్టేటస్ కనిపిస్తుంది.

3. NSDL పోర్టల్ ద్వారా కూడా పాన్ కార్డు స్టేటస్ తనిఖీ ..

ముందుగా NSDL ట్రాకింగ్ పోర్టల్?కు వెళ్లండి.

PAN Card Status పై క్లిక్ చేసి పాన్ నెంబరు, క్యాప్చా కోడ్ టైప్ చేయండి.

సబ్మిట్ బటన్ నొక్కగానే మీ పాన్ కార్డు స్టేటస్ వివరాలు వస్తాయి.

మొబైల్‌లో పాన్ కార్డుకు ఇలా దరఖాస్తు చేసుకోండి..

గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ స్టోర్ నుంచి NSDL PAN యాప్ డౌన్లోడ్ చేసుకోండి.

న్యూ అకౌంట్ క్రియేట్ చేసి పేరు, పుట్టిన తేదీ, ఫోన్ నెంబర్, ఈ మెయిల్ వంటి వివరాలు ఇవ్వాలి.

వ్యక్తిగత వివరాలు ఇన్‌కమ్, అడ్రస్ వివరాలు ఇవ్వాలి.

తర్వాత గుర్తింపు కార్డు, అడ్రస్ ప్రూఫ్, బర్త్ సర్టిఫికేట్ వంటి డాక్యుమెంట్లు స్కాన్ చేసి సాఫ్ట్ కాపీలు సమర్పించాలి

క్రెడిట్/డెబిట్/నెట్ బ్యాంకింగ్ లేదా యూపీఐ ద్వారా దరఖాస్తు ఫీజు చెల్లించాలి.

చివరగా ఒకసారి చెక్ చేసుకుని సబ్మిట్ చేయండి. 6 వారాల వ్యవధిలో పాన్ కార్డు మీ ఇంటికి వచ్చేస్తుంది.

మొబైల్‌లో పాన్ కార్డు మోడిఫికేషన్ కోసం..

NSDL PAN యాప్‌లో అకౌంట్‌లోకి లాగిన్ అవండి.

Modify PAN Details ఆప్షన్ సెలెక్ట్ చేసుకోండి.

ఏ వివరాలు మార్పులు చేయాలనుకుంటున్నారో చేయండి. తర్వాత అప్ డేట్ చేయండి.

ఏ వివరాలు మారుస్తున్నారో అందుకు సంబంధించిన ధృవపత్రం స్కాన్ చేసి సమర్పించాలి.

క్రెడిట్/డెబిట్/నెట్ బ్యాంకింగ్ లేదా యూపీఐ ద్వారా పేమెంట్ చేయాలి.

చివరగా ఒకసారి చెక్ చేసుకుని సబ్మిట్ చేయండి.

# మహిళలకు బ్యాడ్ న్యూస్.. బంగారం ధర ఎంతకు చేరిందంటే..



**ముంబై-నవభూమి:** బంగారం ధరలు మహిళలకు షాక్ ఇస్తున్నాయి. ఆదివారం(02-02-2025) ఉదయం 06:30 గంటల సమయానికి దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.77,600 ఉండగా.. 24 క్యారెట్ల తులం గోల్డ్ ధర రూ.84,640కు చేరుకుంది. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.77,450 ఉండగా.. 24 క్యారెట్ల తులం పుత్తడి ధర రూ.84,490కు చేరింది. ఇక దేశ ఆర్థిక రాజధాని ముంబైలోనూ 22 క్యారెట్ల 10 పుత్తడి ధర రూ.77,450 ఉండగా.. 24 క్యారెట్ల తులం గోల్డ్ ధర రూ.84,490గా ఉంది.

**వెండి ధరలు ఇలా..**

అలాగే వెండి ధర సైతం భారీగా పెరిగింది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.99,500కు చేరింది. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో కేజీ వెండి ధర రూ.1,07,000 వద్ద కొనసాగుతోంది. ముంబైలో కిలో వెండి ధర రూ.99,500గా ఉంది.

ప్రధాన నగరాల్లో పరిస్థితి ఇది.. (22, 24 క్యారెట్ల ధరలు)


కోల్‌కతా- రూ.77,450, రూ.84,490
చెన్నై- రూ.?77,450, రూ.84,490
జైపూర్- రూ.77,600, రూ.84,640
భువనేశ్వర్- రూ.77,450, రూ.84,490
బెంగళూరు- రూ.77,450, రూ.84,490
ఢిల్లీ- రూ.77,600, రూ.84,640
హైదరాబాద్- ధర రూ.77,450, రూ.84,490
ముంబై- రూ.77,450, రూ.84,490

# పన్ను మినహాయింపులతో నష్టాలకు బ్రేక్



**ముంబై-నవభూమి:** ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన బడ్జెట్‌పై మార్కెట్ పెదవి విరిచింది. బడ్జెట్ ప్రతిపాదనల్లో రిటైల్ ఇన్వెస్టర్లు, ఈక్విటీ మార్కెట్లకు చెప్పుకోదగిన ప్రోత్సాహకాలేవీ లేకపోవడం మార్కెట్ వర్గాలను నిరాశపరిచింది. అయితే రూ.12 లక్షల వార్షికాదాయంపై ఆదాయపు పన్ను పూర్తి మినహాయింపు ఇవ్వడం, ఐటీ శ్లాబ్‌లను సవరించడం వంటి ప్రతిపాదనలు మార్కెట్‌ను భారీ నష్టాల నుంచి కాపాడాయి. మొత్తం మీద తీవ్రమైన ఆటుపోట్లతో సాగిన ట్రేడింగ్‌లో చివరికి సెన్సెక్స్ కేవలం 5.39 పాయింట్ల లాభంతో 77,505.96 వద్ద ఫ్లాట్‌గా ముగిసింది. ఇంట్రాడేలో 892 పాయింట్ల మేరకు ఊగిసలాడింది. నిఫ్టీ మాత్రం 26.25 పాయింట్ల నష్టంతో 23,482.15 వద్ద ముగిసింది. బీఎసఈ మిడ్‌క్యాప్ సూచీ 0.49 శాతం నష్టపోగా స్మాల్‌క్యాప్ సూచీ 0.28 శాతం లాభపడింది.

**14 బడ్జెట్లలో 7 సార్లు లాభాలు:**నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం 2014 నుంచి ఇప్పటికి 14 బడ్జెట్లు ప్రవేశపెట్టగా ఏడు బడ్జెట్ల సమయంలో సెన్సెక్స్ పాజిటివ్ రాబడులు అందించింది. ఆ 14లో రెండు తాత్కాలిక బడ్జెట్లున్నాయి. ఈ ఏడాది బడ్జెట్ శనివారం రావడంతో మార్కెట్ ఈ రోజు పని చేసింది. గతంలో కూడా 2020 ఫిబ్రవరి 1న, 2015 ఫిబ్రవరి 28న శనివారం అయినా బడ్జెట్ కారణంగా మార్కెట్లు పని చేశాయి.



## మరదలిపై హత్యాచారం కోసం.. రూ.40,000 లోన్ తీసుకున్న బావ



**లక్నో- నవభూమి:**తనతో సంబంధం ఉన్న మరదలు అడ్డు తొలగించుకునేందుకు బావ కుట్రపన్నాడు. ఇద్దరితో కలిసి ఆమెపై సామూహిక అత్యాచారం చేసి హత్య చేశాడు. కిల్లర్స్‌కు డబ్బులు ఇచ్చేందుకు రూ.40,000 లోన్‌గా తీసుకున్నాడు. దర్యాప్తు చేసిన పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పెళ్లైన ఆశిష్‌కు భార్య చెల్లెలైన మరదలుతో వివాహేతర సంబంధం ఏర్పడింది. బ్లాక్‌మెయిల్ చేయడంతో ఆమె అడ్డు తొలగించుకోవాలని అతడు భావించాడు.కాగా, మరదలు హత్య కోసం ఆసుపత్రి ఉద్యోగి శుభమ్ సహాయాన్ని ఆశిష్ కోరాడు. ఆ తర్వాత మరో సహచరుడు దీపక్ వీరికి తోడయ్యాడు. రూ.30,000 ఇస్తే ఆమెను చంపుతామని వారు చెప్పారు. దీంతో ఆశిష్ రూ.40,000 లోన్ తీసుకున్నాడు. అడ్వాన్స్‌గా పది వేలు వారికి చెల్లించాడు. మరదలి హత్య తర్వాత మిగతా రూ.20,000 ఇస్తానని చెప్పాడు.జనవరి 21న ఆశిష్, శుభమ్, దీపక్ కలిసి ఆ మహిళను స్కూటర్‌పై మీరట్‌లోని నాను కాలువ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ ఆమెపై వారు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత చున్నీతో గొంతు నొక్కి ఆ మహిళను హత్య చేశారు. పెట్రోల్ పోసి ఆమె మృతదేహాన్ని తగులబెట్టారు.

## సెప్టిక్ ట్యాంక్ మరణాలకు బాధ్యులు వారే.. మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు



**న్యూఢిల్లీ- నవభూమి:**సెప్టిక్ ట్యాంక్ మరణాలపై మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ట్యాంక్ క్లీన్ చేస్తోన్న సమయంలో ప్రమాదవశాత్తూ కార్మికులు మృతి చెందితే సదరు ఇంటి యజమానులే బాధ్యులని, బాధిత కుటుంబాలకు వారే పూర్తి పరిహారం చెల్లించాలని హైకోర్టు స్పష్టం చేసింది. చెన్నై మున్సిపల్ కార్మికుడు మృతి కేసులో ఈ మేరకు మద్రాస్ హైకోర్టు తీర్పు చెప్పింది. కేసు వివరాల్లోకి వెళ్తే.. చెన్నై వినాయగపురానికి చెందిన యోగేశ్‌బాబు.. తన ఇంట్లో సెప్టిక్ ట్యాంక్ నిండటంతో 2013 సెప్టెంబరులో దానిని క్లీన్ చేయించారు. ఇందుకు చెన్నై మహానగర కార్పొరేషన్ కార్మికులను పిలిపించారు. వీరిలో మునుసామి అనే కార్మికుడు ట్యాంక్ శుభ్రం చేస్తుండగా విషవాయువు సోకి అస్వస్థతకు గురై మృతి చెందారు.దాంతో బాధితుడి కుటుంబసభ్యులకు యోగేశ్‌బాబు పరిహారంగా రూ.55 వేలు అందజేశారు. కానీ, ఆ కుటుంబానికి రూ.10 లక్షల పూర్తి పరిహారం అతడే చెల్లించాలని చెన్నై మున్సిపల్ కార్పొరేషన్ నోటీసు పంపింది. ఈ నోటీసులను యోగేశ్‌బాబు కోర్టులో సవాల్ చేసి.. దానికి తనేలా బాధ్యుడ్ని అవుతానని వాదించారు. తాజాగా, శనివారం ఈ కేసు విచారణకు రాగా.. ప్రైవేట్ వ్యక్తుల సెప్టిక్ ట్యాంకు శుభ్రం చేస్తుండగా ప్రమాదం జరిగితే, దానికి వారే బాధ్యులని, బాధిత కుటుంబానికి పూర్తి పరిహారం వాళ్లే చెల్లించాలని చెన్నై కార్పొరేషన్ తరఫున న్యాయవాది వాదనలు వినిపించారు.అంతేకాదు, ఆ మొత్తాన్ని కార్పొరేషన్ ఒకవేళ బాధిత కుటుంబానికి అందజేస్తే... యజమాని ఆ మేరకు కార్పొరేషన్‌కు దానిని చెల్లించాలని, ఇందుకు సంబంధించిన జీవోను మున్సిపల్ శాఖ జారీచేసిందని ఆయన వివరించారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తులు.. చెన్నై కార్పొరేషన్ వాదనతో ఏకీభవించారు. పిటిషనర్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఓ వ్యక్తి మృతికి బాధ్యుడయ్యారని పేర్కొంది. నిబంధనల మేరకు నోటీసు పంపిన కార్పొరేషన్.. బాధిత వ్యక్తి కుటుంబానికి పరిహారం అందజేసిందని తెలిపింది. కాబట్టి ఆ మొత్తాన్ని పిటిషనర్ నుంచి వసూలు చేయడానికి కార్పొరేషన్ చర్యలు తీసుకోవచ్చని ధర్మాసనం తీర్పు చెప్పింది.

## 'చోళీ కే పీచే క్యా హై' సాంగ్‌కు వరుడు డ్యాన్స్..

### పెళ్లి రద్దు చేసిన వధువు తండ్రి



**న్యూఢిల్లీ- నవభూమి:** పెళ్లిలో సరదాగా తన ఫ్రెండ్స్‌తో కలిసి డ్యాన్స్ చేసిన వరుడికి వధువు తండ్రి షాక్ ఇచ్చాడు. 'చోళీ కే పీచే క్యా హై' సాంగ్‌కు వరుడు డ్యాన్స్ చేయడంపై ఆగ్రహం చెందాడు. దీంతో పెళ్లిని రద్దు చేసి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. విస్తూపోయే ఈ సంఘటన దేశ రాజధాని ఢిల్లీలో జరిగింది. పెళ్లికుమారుడు తన కుటుంబం, బంధువులతో కలిసి ఊరేగింపుగా పెళ్లి వేదిక వద్దకు చేరుకున్నాడు. అయితే సరదాగా డ్యాన్స్ చేయాలని స్నేహితులు ఒత్తిడి చేశారు. 'చోలీ కే పీచే క్యా హై' సాంగ్ ప్లే చేయడం, ఫ్రెండ్స్ డ్యాన్స్ చేయడంతో వరుడు కూడా వారితో కలిశాడు. ఆ పాటకు తగ్గట్టుగా హావభావాలతో డ్యాన్స్ చేశాడు.

కాగా, వరుడి డ్యాన్స్ చూసి వధువు తండ్రి ఆగ్రహంతో రగిలిపోయాడు. పెళ్లి తంతును వెంటనే ఆపించాడు. పెళ్లికొడుకు చర్యల వల్ల తమ కుటుంబ విలువలకు అవమానం జరిగిందని ఆరోపించాడు. పెళ్లిని రద్దు చేశాడు.మరోవైపు పెళ్లి ఆపేయాలన్న తండ్రి నిర్ణయంతో పెళ్లికూతురు ఏడ్చింది. ఆమె తండ్రికి నచ్చజెప్పేందుకు వరుడు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. పెళ్లి రద్దు చేసిన ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అలాగే పెళ్లికొడుకు, అతడి కుటుంబంతో మాట్లాడవద్దని, వారిలో ఎలాంటి సంబంధాలు వద్దని తన కుమార్తెకు తెగేసి చెప్పాడు.కాగా, ఈ వార్తకు సంబంధించిన పత్రిక క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో కొందరు నెటిజన్లు సీరియస్‌గా, మరికొందరు ఫన్నీగా స్పందించారు.

## మళ్లీ మాదే విజయం.. ఓటమి భయంతో బీజేపీ గూండాయిజం : కేజ్రీవాల్



**న్యూఢిల్లీ-నవభూమి:**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో మళ్లీ విజయం తమదేనని ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ అన్నారు. ఆప్ చారిత్రాత్మక విజయం దిశగా దూసుకెళ్తుండగా.. బీజేపీ పరిస్థితి రోజురోజుకు దిగజారిపోయిందని ఎద్దేవా చేశారు. ఓటమి భయంతో బీజేపీ నేతలు ఢిల్లీలో గూండాయిజం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలపై దాడులు చేస్తున్న బీజేపీ శ్రేణులపై చర్యలు తీసుకోకుండా పోలీసులకు ఆదేశాలు వెళ్లాయని కేజ్రీవాల్ విమర్శించారు.ఢిల్లీలో ఈ విధమైన ఎన్నికలను ప్రజలు ఇంతకుముందు ఎప్పుడూ చూడలేదని కేజ్రీవాల్ అన్నారు. బీజేపీ గూండాయిజానికి వ్యతిరేకంగా అందరం ఏకం కావాల్సిన అవసరం ఉందని ఢిల్లీ ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ గూండాయిజాన్ని దేశం దృష్టికి తెచ్చేందుకు ప్రత్యేక హ్యాష్‌ట్యాగ్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ లేదా అధికార యంత్రాంగం దాడులు చేసినా, వేధింపులకు గురిచేసినా ఈ హ్యాష్‌ట్యాగ్ ద్వారా సమాచారం ఇవ్వాలని కేజ్రీవాల్ కోరారు.మీకు జరగకపోయినా ఏదైనా ఘటన మీ దృష్టికి వస్తే 'అమిత్ షా గుండాగిరి హ్యాష్‌ట్యాగ్'ను వాడి తమకు సమాచారం ఇవ్వాలని కేజ్రీవాల్ సూచించారు. పోలీసులు మీతో తప్పుగా వ్యవహరించినా, అధికారులు లేదా బీజేపీ నేతలు మిమ్మల్ని వేధింపులకు గురిచేసినా హ్యాష్‌ట్యాగ్ ద్వారా తెలియజేయాలన్నారు. అమిత్‌షా ఢిల్లీ ప్రజలపై ఏ విధంగా గూండాగిరి చేస్తున్నరో దేశం మొత్తం చూస్తున్నదని వ్యాఖ్యానించారు. బీజేపీ మనలను భయపెట్టడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా మనం బెదరవద్దని సూచించారు.అంతేగాక, ఢిల్లీ ఎన్నికలకు ముందు మురికివాడల్లో నివసించే, ఆర్థికంగా బలహీనులైన వర్గాల వారి ఓటు హక్కును తొలగించడానికి పెద్ద కుట్ర జరుగుతోందని అర్వింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. అంతేకాదు సర్వెంట్ క్వార్టర్స్, ధోబీ ఘాట్లు, మురికివాడల్లో నివసించేవారి నుంచి తనకు చాలా కాల్స్ వస్తున్నాయని, ఓటర్లకు రూ.3000 చొప్పున ఇస్తున్నారని ఆయన అన్నారు.

## టోల్ ఫీజు ఎగ్గొట్టేందుకు డ్రైవర్ యత్నం.. సిబ్బందిపైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు



**చండీగఢ్- నవభూమి:**టోల్ ఫీజు ఎగ్గొట్టేందుకు ఆర్టీసీ బస్సును డ్రైవర్ వేగంగా నడిపాడు. ఈ నేపథ్యంలో అక్కడున్న సిబ్బందిపైకి ఆ బస్సును దూకించాడు. ఆ టోల్ బూత్ వద్ద ఉన్న సీసీటీవీలో ఇది రికార్డైంది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. హర్యానాలోని గురుగ్రామ్‌లో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్ర ఆర్టీసీకి చెందిన ఒక బస్సు గురుగ్రామ్ నుంచి సోహ్నా వైపు వెళ్తున్నది. ఘమ్రోజ్ టోల్ బూత్ వద్ద ముందున్న కారు బయలుదేరింది.


కాగా, టోల్ రుసుం ఎగ్గొట్టేందుకు డ్రైవర్ ప్రయత్నించాడు. దీంతో బస్సును వేగంగా నడిపాడు. పక్కనే ఉన్న ఇద్దరు టోల్ సిబ్బంది మీద నుంచి దూసుకెళ్లాడు. దీంతో వారిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మరోవైపు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు నిర్లక్ష్యంగా బస్సును నడిపిన డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. టోల్ బూత్ వద్ద ఉన్న సీసీటీవీలో రికార్డైన ఫుటేజ్‌ను పరిశీలించారు. దీని ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. కాగా, టోల్ ఫీజు ఎగ్గొట్టేందుకు సిబ్బందిపైకి బస్సును నడిపి దూసుకెళ్లిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## వీరందరి ఆశల మీద నీళ్లు పోసిన నిర్మలమ్మ




**న్యూఢిల్లీ- నవభూమి:**వేతన జీవికి పన్ను మినహాయింపు విషయంలో సిక్సర్ కొట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలమ్మ.. కొన్ని కీలక రంగాలకు కేటాయింపుల విషయంలో మాత్రం నిర్దయతో వ్యవహరించారని చెప్పాలి. కీలక రంగాలకు సంబంధించిన కేటాయింపులు తక్కువ చేయటం ద్వారా.. ప్రజల మీదా పడుతుందన్న మాట వినిపిస్తోంది. అందుకు నిదర్శనంగా కొన్ని రంగాలను చేసిన కేటాయింపుల్ని చూస్తే.. పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్న భావన కలుగుతుంది. ఇక్కడో ఆసక్తికర విషయాన్ని ప్రస్తావించాలి. కొన్ని రంగాలకు తాము పెద్ద పీట వేసినట్లుగా చెప్పుకున్నప్పటికి.. తీరా కేటాయింపుల లెక్కల్లోకి వెళ్లినప్పుడు గత ఏడాది కేటాయింపుల కంటే తక్కువగా ఉండటం కనిపిస్తుంది. దీంతో.. నిర్మలమ్మ మాటలకు చేతలకు మధ్యనున్న వ్యత్యాసం ఔరా అనేలా చేస్తోంది. ఉదాహరణకు కొత్త ఉడాన్ పథకాన్ని తాము షురూ చేస్తున్నట్లుగా తన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలమ్మ పేర్కొన్నారు. దేశీయ విమానయానాన్ని పెంచటమే లక్ష్యమని చెప్పారు. రానున్న పదేళ్లలో 4 కోట్ల మందికి విమాన ప్రయాణాన్ని కల్పించటమే లక్ష్యంగా పేర్కొన్నారు. ఇందులో భాగంగా మరో 120 మార్గాల్లో విమాన ప్రయాణాలు అందుబాటు లోకి వస్తాయని వెల్లడించారు. ఇదంతా విన్నంతనే వావ్ అనిపిస్తుంది. మరి.. నిధుల కేటాయింపు చూస్తే.. నిర్మలమ్మ మాటలకు చేతలకు తేడా ఇట్టే అర్థమవుతుంది. గత ఏడాది ఉడాన్ పథకానికి రూ.800 కోట్లు కేటాయిస్తే.. ఈసారి కొత్త ఉడాన్ పథకానికి రూ.540 కోట్లు మాత్రమే కేటాయించటం అవాక్కు అయ్యేలా చేస్తుంది. కొత్తగా అని చెప్పి.. పాత వాటి కంటే తక్కువ నిధుల కేటాయింపు దేనికి నిదర్శనం? అన్నది ప్రశ్నగా మారింది. గత ఏడాదితో పోలిస్తే ఈ రంగానికి 32 శాతం తక్కువగా నిధుల్ని కేటాయించారని చెప్పాలి. మోడీ ప్రభుత్వంలో విదేశీ వ్యవహారాలకు పెద్ద పీట వేసినట్లుగా చెబుతారు. తాజా బడ్జెట్ కేటాయింపుల్ని చూస్తే ఆశించినంతగా జరగలేదు సరి కదా.. గత ఏడాది కంటే తక్కువ నిధుల్ని కేటాయించటం కనిపిస్తుంది. గత ఏడాది విదేశాంగ శాఖకు రూ.25,277 కోట్లు కేటాయిస్తే.. ఈ ఏడాది రూ.20,516 కోట్లు మాత్రమే కేటాయింపులు జరపటం కనిపిస్తుంది.గత బడ్జెట్ తో పోలిస్తే ఈసారి రూ.4761 కోట్లు తక్కువన్నమాట. మొత్తం బడ్జెట్ లో ఒక శాతం నిధుల కేటాయింపు మాత్రమే జరగటం గమనార్హం. విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొనే మహిళల గురించి బడ్జెట్ ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించినప్పటికీ.. వాటి కేటాయింపులు కేవలం రూ.కోటి మాత్రమే కావటం చూస్తే.. నిర్మలమ్మ మాటలకు చేతలకు మధ్యనున్న తేడా ఇట్టే అర్థమవుతుంది. ప్రపంచం మొత్తం మాట్లాడుకుంటున్న ఏఐ రంగానికి పెద్దపీట వేస్తామని చెబుతూనే.. కేటాయింపులు మాత్రం నామమాత్రంగా ఉండటం ఆశ్చర్యానికి గురి చేసేలా చేసింది.

## డర్టీ సీన్ తీస్తుండగా బాల్కనీ నుంచి పడి నటి మృతి!



**వాషింగ్టన్-నవభూమి:**ఇది విచిత్రమైన మరణం. ప్రముఖ శృంగార తార విషాద మరణం సంచలనమైంది. బ్రెజిల్‌లోని హోటల్ బాల్కనీ నుండి పడి 27 ఏళ్ల ఓన్లీఫ్యాన్స్ పోలిస్టార్ మరణించింది. 'అన్నా పాలీ'గా పాపులరైన అన్నా బీట్రిజ్ పెరీరా అల్వెస్ అనే పోలిస్టార్ ఆన్‌లైన్ అలిల్ట్ కంటెంట్ సైట్ కోసం రియో డి జనీరోలో త్రీసమ్ లిక్స్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నప్పుడు ఈ సంఘటన జరిగింది. ఆ మేరకు 'ది యుఎస్ సన్' కథనం ప్రచురించింది. నాలుగు నక్షత్రాల హోటల్ కాంప్లెక్స్ ప్రాంగణంలో పోలీసులు అన్నా మృతదేహాన్ని కనుగొన్నారు. ఒక డెడ్లీ డర్టీ సీన్ తీసేందుకు ఆమె తలకిందులుగా భంగిమను ప్రదర్శించాల్సి వచ్చింది. కానీ బాల్కనీ నుంచి జారిపడి మరణించిందని యుఎస్ సన్ పేర్కొంది. అన్నాతో కలిసి సన్నివేశ చిత్రీకరణలో ఉన్న ఇద్దరు వ్యక్తులు కూడా సంఘటన స్థలంలోనే ఉన్నారు. ఒక పోలీసు అధికారి పోలిస్టార్ మృతదేహాన్ని షీట్‌తో కప్పారు. పట్టుబడిన ఇద్దరు నటులు ఘటనపై విరుద్ధమైన వివరణలు ఇచ్చారని పోలీసులు చెబుతున్నారు. అయితే మొదటి రౌండ్ విచారణ తర్వాత వారిని విడిచిపెట్టారు. అన్నా మృతదేహాన్ని ఆమె మరణానికి ఖచ్చితమైన కారణాన్ని తెలుసుకోవడానికి శవపరీక్ష కోసం పంపారు. ఆమె మరణించిన హోటల్ గూగుల్ ఫోటోగ్రాఫ్ ని కూడా యుఎస్ సన్ విడుదల చేసింది. కేసు దర్యాప్తు కొనసాగుతున్నందున హోటల్ కాంప్లెక్స్‌లోని సిసిటివి కెమెరాలను స్కాన్ చేస్తున్నారు. సమగ్ర దర్యాప్తులో నిజానిజాలు బయటపడాల్సి ఉంది.

## కెనడాకు షాకిచ్చిన ట్రంప్.. యూఎస్‌కు కౌంటర్ ఇచ్చిన ట్రూడో!



**వాషింగ్టన్- నవభూమి:**అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత డొనాల్డ్ ట్రంప్ తన్నదైన నిర్ణయాలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచదేశాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఈ సమయంలో కొన్ని దేశాలు తీవ్ర ఆందోళన కూడా వ్యక్తం చేస్తున్నాయి. ఎదురుతిరిగిన కొలంబియా వంటి దేశాలకు ట్రంప్ సుంకాలతో షాకిచ్చి దారిలోకి తెచ్చుకుంటున్నారు. ఈ విషయంలో మిత్రదేశం, శత్రుదేశం, న్యూట్రల్ దేశం అనే తేడాలు లేకుండా ట్రంప్ తనదైన దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రధానంగా మొదటి నుంచీ కెనడా, మెక్సికో దేశాల పేర్లు ప్రస్థావిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో తాజాగా కెనడాకు షాకిస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. అయితే.. అదే స్థాయిలో యూఎస్ కు కెనడా కౌంటర్ ఇవ్వడం గమనార్హం. అవును... రెండో సారి అధికారం చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ తన పాలనలో సంచలన నిర్ణయాలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇందులో ప్రధానంగా.. సుంకాల విషయంలో ఏమాత్రం తగ్గేదేలే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇందులో భాగంగా... కెనడా, మెక్సికోలపై తాను చేసిన వ్యాఖ్యలను నిజం చేస్తున్నారు.. ఆ మేరకు తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా... కెనడా, మెక్సికోలపై సుంకాలు విధించే ఉత్తర్వులపై తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన ట్రంప్... నేడు కెనడా, మెక్సికో దిగుమతులపై 25 శాతం, చైనాపై 10 శాతం సుంకాల అమలుకు సంతకం చేసినట్లు తెలిపారు. ఫెంటనిల్ తో సహా తమ దేశ పౌరులను చంపే చట్టవిరుద్ధమైన, ప్రాణాంతకమైన మాదక ద్రవ్యాల ముప్పు కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తనకు అమెరికన్లను రక్షించాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. అందరికీ భద్రత కల్పించడం అధ్యక్షుడిగా తన బాధ్యత అని.. చట్టవిరుద్ధ వలసదారులను, డ్రగ్స్ ను తమ సరిహద్దుల్లోకి రాకుండా చేస్తానని వెల్లడించారు. ఈ మేరకు తాను ఎన్నికల ప్రచారంలో మాటిచ్చానని చెప్పిన ట్రంప్.. ఆ మాటకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఇలా తమ దేశం వస్తువులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం సుంకాలు విధించడంపై కెనడా స్పందించింది. కెనడా దిగుమతులపై ట్రంప్ టారిఫ్ విధించిన గంటల్లోనే కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో కౌంటర్ ఇచ్చారు. ఇందులో భాగంగా... 155 బిలియన్ డాలర్ల యూఎస్ వస్తువులపై 25 శాతం సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. కెనడియన్ ఎనర్జీ ప్రొడక్ట్స్ మినహా కెనడా, మెక్సికో నుంచి దిగుమతయ్యే అన్ని వస్తువులపై ట్రంప్ 25 శాతం పన్ను విధించిన నేపథ్యంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## కాలేజీ టాయిలెట్‌లో విద్యార్థిని ప్రసవం.. ఆ తర్వాత..!



**తంజావూరు-నవభూమి:**ఓ కాలేజీ విద్యార్థిని వివాహం కాకుండానే గర్భం దాల్చింది. నెలల నిండే వరకు విషయం ఎవరికీ తెలియకుండా జాగ్రత్తపడింది. చివరికి గత శుక్రవారం పురటినొప్పులు రావడంతో కాలేజీ టాయిలెట్ లోకి వెళ్లి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. అనంతరం బిడ్డను చెత్తకుండీలో పడేసి వచ్చి క్లాస్‌రూమ్‌లో కూర్చుంది. తమిళనాడు రాష్ట్రం లోని తంజావూరు జిల్లా లో ఈ అమానవీయ ఘటన చోటుచేసుకుంది. అయితే రక్తస్రావం ఎక్కువై ఆమె క్లాస్‌రూమ్‌లో పడిపోవడంతో విషయం బయటికి వచ్చింది.వివరాల్లోకి వెళ్తే.. తంజావూరు జిల్లా కుంభకోణంలోని ఓ ప్రభుత్వ మహిళా కాలేజీలో చదువుతున్న 20 ఏళ్ల విద్యార్థిని వివాహం కాకుండానే గర్భం దాల్చింది. విషయం తెలిస్తే సమాజం నిందిస్తుందనే భయంతో నెలలు నిండే వరకు ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడింది. గత శుక్రవారం క్లాస్‌రూమ్‌లో ఉన్న ఆమెకు పురిటి నొప్పులు రావడంతో టాయిలెట్‌లోకి వెళ్లింది. అక్కడ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. యూట్యూబ్‌లో చూసి తనే బొడ్డు తాడును కత్తిరించుకుంది. అనంతరం శిశువును తీసుకెళ్లి కాలేజీ ఆవరణలోని చెత్తకుండీలో పడేసింది.ఆ తర్వాత ఏమీ తెలియనట్లుగా వచ్చి క్లాస్‌రూమ్‌లో కూర్చుంది. కానీ రక్తస్రావం తీవ్రం కావడంతో కళు తిరిగి పడిపోయింది. ఇది గమనించిన కాలేజీ అధ్యాపకులు, సిబ్బంది ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు ఆమెకు ప్రసవం జరిగిందని చెప్పడంతో అంతా షాకయ్యారు. ఆపై వైద్యులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. శిశువును ఏం చేశావని విద్యార్థినిని వైద్యులు ప్రశ్నించడంతో కాలేజీ ఆవరణలోని చెత్తకుండీలో వేసినట్లు చెప్పింది.వెంటనే కాలేజీలో ఉన్న సిబ్బందిని అప్రమత్తం చేయగా చెత్తకుండీలో పడివున్న శిశువును తీసుకుని ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ తల్లీబిడ్డ ఇద్దరికీ వైద్యులు ట్రీట్‌మెంట్ చేశారు. ప్రస్తుతం ఇద్దరూ క్షేమంగా ఉన్నారని చెప్పారు. కాగా ఈ అమానవీయ ఘటనపై నాచ్చియార్ కోయిల్ స్టేషన్ మహిళా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సదరు విద్యార్థినికి ఇప్పుడు 20 ఏళ్లు ఉన్నాయని, ఆమె తన సమీప బంధువుతో ప్రేమలో పడిందని, ఫలితంగానే ఆమె గర్భంగా దాల్చిందని పోలీసులు తెలిపారు.సమాజం నిందిస్తుందనే భయంతో గర్భం విషయం ఎవరికీ తెలియకుండా ఇద్దరూ జాగ్రత్తపడ్డారని పోలీసులు చెప్పారు. బాధితురాలు గర్భం దాల్చడానికి కారణమైన యువకుడు కూడా మేజరే అని, అతడు విద్యార్థినితో తనకు ఉన్న సంబంధం నిజమేనని ఒప్పుకున్నాడని తెలిపారు. ఆమెను వివాహం చేసుకునేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని అతడు చెప్పినట్లు వెల్లడించారు. ఇద్దరూ మేజర్లు కావడంవల్ల వారిపై ఎలాంటి కేసు నమోదు చేయలేదని అన్నారు.

### మతం ఉద్రిక్తత: మమతా కులకర్ణి

## పదవి హుష్ కాకి!



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** ప్రయాగ్ రాజ్ (యూపి)-మహా కుంభమేళా సాక్షిగా వింతలు, విచిత్రాలు బయటపడ్డాయి. 2000 కోట్ల డ్రగ్స్ స్కామ్ లో ప్రముఖురాలిగా వార్తలకెక్కిన వివాదాస్పద నటి మమతా కులకర్ణిని మహామండలేశ్వర్‌గా నియమించిన విషయం కుంభమేళా సాక్షిగా బయటపడటంతో స్వామీజీల్లో దీనిపై బోలెడంత రచ్చ సాగింది. చాలా మంది ప్రముఖ స్వామీజీలు, గౌరవనీయ మాతాజీలు మమతాకు కట్టబెట్టిన పదవి గురించి ప్రశ్నించడం మొదలు పెట్టారు. దీంతో ఇది దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. మమతా కులకర్ణికి గౌరవనీయమైన మహామండలేశ్వర్ పదవిని కట్టబెట్టడంపై సంస్థలోని అనేక మంది సభ్యుల నుండి ప్రతిఘటన ఎదురైంది. చిత్ర పరిశ్రమలో నటి మమతా కులకర్ణి గతాన్ని ఉటంకిస్తూ చాలా మంది ఆమె నియామకాన్ని ప్రశ్నించారు. ఈ తప్పుడు నిర్ణయం స్వామీజీల గ్రూప్‌లో తీవ్ర విభేదాలకు దారితీసింది. చివరికి వారి నాయకత్వం చర్య తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీఎస్ఆర్ రాజీనామాపై పెద్దిరెడ్డి కిన్నార్ అఖాడాలో ప్రముఖ వ్యక్తి, ప్రసిద్ధ లింగమార్పిడి హక్కుల కార్యకర్త అయిన లక్ష్మీ నారాయణ్ త్రిపాఠిని తన విధుల నుండి తొలగిస్తారని పుకార్లు వినిపించాయి. అయితే మమతా కులకర్ణికి కట్టబెట్టిన గౌరవ పదవి నుంచి తొలగించాలనే త్రిపాఠి నిర్ణయం చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది. మమతా గురించి తమకు తెలియకుండానే మహామండలేశ్వరిగా చేశారని అఖాడా ప్రత్యారోపణలు చేసింది. గత శుక్రవారం మమతా కులకర్ణి ప్రయాగ్‌రాజ్‌లోని సంఘం ఘాట్‌లో పిండ్ దాన్‌చేశారు. ఈ సందర్భంగా మమతా మాట్లాడుతూ...ఇది మహాదేవ్, మహా కాళి ఆదేశం.. నా గురువు ఆదేశం.. వారు ఈ రోజును ఎంచుకున్నారని తెలిపారు. అయితే లక్ష్మీ నారాయణ్ సారథ్యంలోని అఖాడా వెర్షన్ వేరొకలా ఉంది. లక్ష్మీ నారాయణ్ కు ప్రతిదీ తెలిసే జరిగిందనేందుకు ప్రూఫ్ ఉంది.కిన్నర్ అఖాడా మమతా కులకర్ణిని మహామండలేశ్వర్ చేయబోతోందని అఖాడా సభ్యులు ప్రకటించారు. ఆమెకు శ్రీ యమై మమతా నందగిరి అని పేరు కూడా పెట్టారు. ఒకటిన్నర సంవత్సరాలుగా కిన్నర్ అఖాడాతో , నాతో సంప్రదింపులు జరుపుతోందని లక్ష్మీ నారాయణ్ అన్నారని కథనాలొచ్చాయి. మమతా కోరుకుంటే ఏ భక్తి మూర్తి పాత్రనైనా పోషించడానికి అనుమతి ఉందని వారు అన్నారు. కానీ ఇప్పుడు అందుకు విరుద్ధంగా తనను పదవి నుంచి అఖాడా తొలగించింది. మాజీ నటి మమతా కులకర్ణి గురువు లక్ష్మీ నారాయణ్ త్రిపాఠిని కిన్నార్ అఖాడా నుండి బహిష్కరిస్తున్నట్లు జూనా అఖాడా మీడియాకు ఒక ప్రకటనలో ప్రకటించింది. మతపరమైన అంతర్గత ఉద్రిక్తతల గురించి జూనా అఖాడాకు తెలిసిన తర్వాత ఈ నిర్ణయం వెలువడిందని కథనాలొచ్చాయి. ఇంతలోనే మమతా కులకర్ణిని పదవి నుంచి తొలగిస్తున్నట్టు గురువు లక్ష్మీ నారాయణ్ ప్రకటించడం చర్చనీయాంశమైంది.

## ఇంటివాడైన విక్రమ్ వీర ధీర సూరన్ డైరెక్టర్.. వెడ్డింగ్‌లో సందడి



సిద్దార్థ్ నటించిన చిన్నా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు కోలీవుడ్ యంగ్ డైరెక్టర్ ఎస్‌యూ అరుణ్ కుమార్ ప్రస్తుతం విక్రమ్ హీరోగా నటిస్తోన్న వీర ధీర సూరన్ సినిమాను డైరెక్ట్ చేస్తున్నాడు. ప్రొఫెషనల్‌గా నిలదొక్కుకునే ప్రయత్నంలో ఉన్న ఈ టాలెంటెడ్ డైరెక్టర్ వ్యక్తిగత జీవితంలో కీలక ముందడుగు వేశాడు. ఎస్‌యూ అరుణ్‌కుమార్ వివాహం మధురైలో ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో ఘనంగా జరిగింది. కుటుంబసభ్యులు, స్నేహితులు, ఇండస్ట్రీ ప్రముఖుల సమక్షంలో సతీమణితో కలిసి ఏడడుగులు వేశాడు ఎస్‌యూ అరుణ్ కుమార్. ఈ వేడుకకు తెలుగు, తమిళంలో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న టాప్ సెలబ్రిటీలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. విక్రమ్, సిద్దార్థ్, విజయ్ సేతుపతి, ఎస్ జె సూర్య, వీర ధీర సూరన్ హీరోయిన్ దుషారా విజయన్, డైరెక్టర్ విఘ్నేశ్ శివన్‌తోపాటు పలువురు ప్రముఖులు ఈవెంట్‌కు హాజరయ్యారు. ఈ సెలబ్రిటీలంతా ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తున్న ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్నాయి. వీర ధీర సూరన్ మార్చి 27న విడుదల కానుంది. ఈ చిత్రాన్ని ఏపీలో శ్రీలక్ష్మి మూవీస్, తెలంగాణలో ఎన్‌వీఆర్ బ్యానర్లు విడుదల చేయనున్నాయి. ఈ చిత్రంలో కోలీవుడ్ భామ దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య, పాపులర్ మలయాళ నటుడు సూరజ్ వెంజరమూడు కీలక పాత్రలు పోషిస్తున్నారు.








## సామ్ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్.. హిట్ పక్కానా..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రీసెంట్‌గా సిటడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. సినిమాల నుంచి చిన్న బ్రేక్ తీసుకున్న సామ్.. రీసెంట్ గా ఆ సిరీస్ తో ఓ రేంజ్ లో అలరించింది. బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్ మరో కీలక పాత్ర పోషించిన ఆ సిరీస్.. అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ సిటడెల్‌లో సామ్.. తన యాక్టింగ్ తో ఓ రేంజ్ లో మెప్పించింది. విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు అందుకుంది. ఇప్పుడు మరో వెబ్ సిరీస్ రక్త బ్రహ్మండ్- ది బ్లడీ కింగ్ డమ్ లో నటిస్తున్న విషయం తెలిసిందే. రీసెంట్ గా ఆ సిరీస్ మేకర్స్.. ఆదిత్య రాయ్ కపూర్ ను తమ సెట్స్ లోకి ఆహ్వానించారు. ఇప్పుడు ప్రభాస్ రూట్ లోనే.. రాజవంశ కుటుంబం నేపథ్యంలో రక్త్ బ్రహ్మండ్ సిరీస్ రూపొందుతున్నట్లు తెలుస్తోంది. సామ్ యువరాణి రోల్ పోషిస్తున్నట్లు సమాచారం. ఫాంటసీ సిరీస్ గా రూపొందుతున్న రక్త్ బ్రహ్మండ్.. ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవ్వనుండగా.. రిలీజ్ డేట్ ను ఇంకా అనౌన్స్ చేయలేదు. తుంబాడ్ ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకత్వం వహిస్తున్నారు. రక్త్ బ్రహ్మండ్ ను ఫ్యామిలీ మ్యాన్, సిటడెల్ సిరీస్ ల డైరెక్టర్లు రాజ్ అండ్ డీకే నిర్మిస్తున్నారు. దీంతో మరోసారి సామ్.. రాజ్ అండ్ డీకే తో వర్క్ చేస్తున్నట్లు అయింది. ఇప్పటికే ఫ్యామిలీ మ్యాన్, సిటడెల్ లో సమంత నటించిన విషయం తెలిసిందే. అయితే హిట్ కాంబో రిపీట్ అవుతుండడంతో.. రక్త్ బ్రహ్మండ్ వెబ్ సిరీస్ పై అప్పుడే మంచి అంచనాలు నెలకొన్నాయి. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ది ఫ్యామిలీ మ్యాన్ లో విరోధి రాజి పాత్రలో కనిపించిన సమంత నటనకు మంచి ప్రశంసలు అందుకుంది. ఆ పాత్ర చివరకు మరణించినప్పటికీ, ప్రేక్షకుల మదిలో ఎప్పటికీ గుర్తుండిపోతుంది. సిటాడెల్ హనీ బన్నీతో కూడా సామ్ ప్రశంసలు దక్కించుకుంది. మస్ట్ వాచ్ వెబ్ సిరీస్ అని అంతా కొనియాడారు. అయితే 2023లో ఖుషి, శాకుంతలం సినిమాలు తర్వాత దాదాపు రెండు సంవత్సరాలుగా సమంత ఏ సినిమాలోనూ కనిపించలేదు. ఓటీటీలో ఇప్పటికే మంచి ప్రశంసలు అందుకుంటున్నా.. సిల్వర్ స్క్రీన్ పై ఆమెను చూడడానికి మరికొంత సమయం వేచి ఉండాల్సి వస్తుందని అర్థమవుతుంది. మా ఇంటి బంగారం మూవీ అనౌన్స్మెంట్ ఇచ్చినా ఇంకా ఎలాంటి అప్డేట్ రాలేదు.




## అల్లు అర్జున్.. ఇప్పుడు ప్రభాస్ రూట్‌లోనే..



ఇప్పుడు సుమారు ఐదేళ్ల తర్వాత పుష్ప రాజ్ గెటప్ నుంచి బయటకు వచ్చారు. టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ రీసెంట్ గా పుష్ప 2: ది రూల్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. సుకుమార్ దర్శకత్వం వహించిన ఆ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. సీక్వెల్ కు మించిన విజయం సాధించారు. ఇప్పుడు సుమారు ఐదేళ్ల తర్వాత పుష్ప రాజ్ గెటప్ నుంచి బయటకు వచ్చారు. : ది రూల్ తర్వాత మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ లేదా తమిళ దర్శకుడు అట్లీతో అల్లు అర్జున్ సినిమా ఉంటుందని ఎప్పటి నుంచో జోరుగా ప్రచారం జరుగుతోంది. కానీ ఎవరితో ముందు వర్క్ చేస్తారన్న విషయంలో ఇంకా ఎలాంటి క్లారిటీ రాలేదు. శ్రద్ధాకు కితాబు అదే సమయంలో త్రివిక్రమ్ దర్శకత్వంలోనే అల్లు అర్జున్ తన నెక్స్ట్ సినిమా చేయనున్నారని ఫిల్మ్ నగర్ లో టాక్ వినిపిస్తోంది. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మించనున్నారు. త్రివిక్రమ్ తో మూవీ విషయంలో పలు అప్డేట్స్ కూడా ఇచ్చారు నాగవంశీ. స్క్రిప్ట్ వర్క్ చివరి దశకు కూడా వచ్చిందని ఆ మధ్య తెలిపారు. అయితే త్రివిక్రమ్ తో మూవీ అయ్యాక.. అట్లీతో బన్నీ వర్క్ చేస్తారని టాక్ వినిపించింది. కానీ తాజాగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. అల్లు అర్జున్ ఒకేసారి రెండు చిత్రాలకు వర్క్ చేయడానికి అంగీకరించారని దిల్ రాజు ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ తెలిపారు. పెద్ద హీరోలు, మిడ్ రేంజ్ హీరోలు వరుసగా మరిన్ని చిత్రాల్లో నటించినప్పుడు మాత్రమే చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని అన్నారు. అయితే నిజమేనని చెప్పాలి. ప్రస్తుతం టాలీవుడ్ లో ప్రభాస్ మాత్రమే వరుస సినిమాల్లో నటిస్తున్నారు. ఏడాదికి కచ్చితంగా రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చి సందడి చేస్తున్నారు! మిగతా కొందరు స్టార్ హీరోలు ఒక్కో సినిమాకు రెండు లేదా మూడేళ్లు కేటాయిస్తున్నారు.

అయితే ప్రతి హీరో రెండు లేదా మూడు సంవత్సరాల పాటు ఒక సినిమా చేయడం కంటే ఎక్కువ మూవీస్ లో నటించాలి. అప్పుడే నిర్మాతలకు లాభాలు అందిస్తూ.. కార్మికులకు ఉపాధి కల్పించిన వారు అవుతారు. ఇప్పుడు అల్లు అర్జున్ దాన్ని అర్థం చేసుకున్నారని.. ప్రభాస్ రూట్‌ను ఫాలో అవుతున్నట్లు క్లియర్‌గా తెలుస్తోంది.

## చైతూని మ్యాచ్ చేయలేకపోయా: సాయి పల్లవి



అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి హీరో హీరోయిన్లుగా నటించిన రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ తండేల్. చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై అందరికీ భారీ అంచనాలున్నాయి. గీతా ఆర్ట్స్2 బ్యానర్ లో బన్నీ వాసు ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మించాడు. చైతూ కెరీర్లోనే హయ్యెస్ట్ బడ్జెట్ తో తండేల్ రూపొందింది. ఫిబ్రవరి 7న రిలీజ్ కానున్న ఈ సినిమా ప్రమోషన్స్ ఓ రేంజ్ లో జరుగుతున్నాయి. ఇప్పటికే సినిమా నుంచి ట్రైలర్ కూడా రిలీజ్ అయింది. ట్రైలర్ రిలీజయ్యాక తండేల్ పై ఉన్న అంచనాలు నెక్ట్స్ లెవెల్ కు చేరుకున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కానున్న తండేల్ సినిమాని అన్ని ప్రధాన నగరాల్లో ఈవెంట్లు చేసి మరీ ప్రమోట్ చేస్తున్నారు. శ్రద్ధాకు కితాబు ఇదిలా ఉంటే ఈ చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా సాయి పల్లవి తన కో స్టార్ అయిన నాగ చైతన్యను ఆకాశానికెత్తేసింది. తండేల్ లో నాగచైతన్య ఓ సీక్వెన్స్ లో చేసిన పెర్ఫార్మెన్స్ ను మ్యాచ్ చేయడానికి తాను రీ టేక్ చేయాల్సి వచ్చిందని సాయి పల్లవి తెలిపింది. పల్లవి మాటల్ని బట్టి చూస్తే చైతన్య తనలోని నటుడిని ఏ రేంజ్ లో బయటపెట్టాడో అర్థమైపోతుంది. ఈ సినిమా కోసం నాగ చైతన్య ఎంతో కష్టపడి జుట్టు, గెడ్డం పెంచి మేకోవర్ చేశాడని ఆల్రెడీ అందరికీ తెలుసు. ఇప్పుడు సాయి పల్లవి చెప్పిన దాన్ని బట్టి చూస్తుంటే తండేల్ కోసం నాగ చైతన్య ప్రాణం పెట్టాడని అర్థమవుతోంది. నాగ చైతన్య, సాయి పల్లవి కలిసి గతంలో లవ్ స్టోరీ సినిమా చేశారు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్టైంది. ఇప్పుడు మరోసారి వీరిద్దరూ కలిసి చేస్తుండటంతో తండేల్ పై అంచనాలు నెక్ట్స్ లెవెల్ లో ఉన్నాయి. ఇదిలా ఉంటే తండేల్ కు ఇప్పటికే భారీ హైప్ వచ్చేసింది. ఇప్పటికే రిలీజైన మూడు పాటలు ఒకదాన్ని మించి మరొకటి చార్ట్ బస్టర్లుగా నిలిచాయి. దేవీ శ్రీ ప్రసాద్ సంగీతమందించిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఇవాళ గ్రాండ్ గా జరగనుండగా, ఈ ఈవెంట్ కు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చీఫ్ గెస్టుగా హాజరు కాబోతున్నాడు.

## మహేశ్‌బాబు, జక్కన్న ఎస్ఎస్ఎంబీ 29 షూట్‌కు ప్రియాంకా చోప్రా బ్రేక్.. కారణమిదే..!



టాలీవుడ్, బాలీవుడ్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇండియన్ మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి ఎస్ఎస్ఎంబీ 29 ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ రామోజీఫిలింసిటీలో కొనసాగుతున్నట్టు ఇప్పటికే ఫిలింనగర్ సర్కిల్‌లో వార్తలు రౌండప్ చేస్తున్నాయి. తాజాగా మరో ఆసక్తికర అప్‌డేట్ తెరపైకి వచ్చింది. ప్రియాంకా చోప్రా షూటింగ్ నుంచి బ్రేక్ తీసుకుందట. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కనిపించింది ప్రియాంకా చోప్రా. తాజా టాక్ ప్రకారం స్వల్ప విరామం తీసుకున్న ప్రియాంకా చోప్రా తన సోదరుడు సిద్దార్థ్ చోప్రా వెడ్డింగ్ కోసం ముంబై వెళ్లిందని సమాచారం. అయితే ప్రియాంకా చోప్రా లేనప్పటికీ షూటింగ్‌కు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు జక్కన్న మహేశ్‌బాబుపై వచ్చే ట్రాక్‌ను షూట్ చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఇక త్వరలోనే వెడ్డింగ్ పూర్తి చేసుకుని హైదరాబాద్‌కు తిరిగొస్తుందట. ఆ వెంటనే షూట్‌లో చేరిపోనున్నట్టు తెలుస్తోంది. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ మూవీని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. తుఫాన్ తర్వాత ప్రియాంకా చోప్రా తెలుగులో ఫుల్ లెంగ్త్ రోల్‌లో నటిస్తోన్న తొలి సినిమా ఇదే కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ సినిమాకు తీసుకుంటున్న రెమ్యునరేషన్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తాజా కథనాల ప్రకారం జక్కన్న ప్రాజెక్ట్ కోసం ప్రియాంకా చోప్రా ఏకంగా రూ.30 కోట్లు తీసుకుంటుందని ఇప్పటికే వార్తలు వచ్చాయి.






## యువ బ్యాటర్ గొంగడి త్రిషకు ప్రత్యేక అభినందనలు : హరీశ్‌రావు



హైదరాబాద్ : అండర్ -19 టీ20 వరల్డ్ కప్ విజేతగా నిలిచిన టీమిండియా జట్టుకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం భారతదేశానికి ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఈ గెలుపు ప్రతిభ, కృషి, దృఢ సంకల్పాన్ని ప్రదర్శిస్తుందన్నారు. తెలంగాణ ముద్దుబిడ్డ గొంగడి త్రిష.. ఈ టోర్నీలో 300 కంటే ఎక్కువ పరుగులు చేయడమే కాకుండా 10 వికెట్లు తీసి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిందన్నారు. ఆమెకు ప్రత్యేక అభినందనలు. గొంగడి త్రిష భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుందని హరీశ్‌రావు పేర్కొన్నారు.
వుమెన్స్ అండర్-19 టీ20 వరల్డ్ కప్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్?లో భారత్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. సఫారీ జట్టు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని, టీమిండియా అమ్మాయిలు 11.2 ఓవర్లలో 1 వికెట్? కోల్పోయి ఛేదించారు. గొంగడి త్రిష 33 బంతుల్లో 44 పరుగులు (8ఐ4) చేసి నాటౌట్‌గా నిలిచింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 82 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల విజృంభనతో సఫారీ జట్టు విలవిల్లాడింది. మికీ వాన్ (23 పరుగులు)టాప్ స్కోరర్?. నలుగురు ప్లేయర్లు పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. భారత జట్టు బౌలర్లలో త్రిష 3, పరునిక, ఆయూషి, వైష్ణవి తలో 2, షబ్నమ్ 1 వికెట్ తీశారు.

## అదరగొట్టిన అమ్మాయిలు..




వుమెన్స్ అండర్-19 టీ20 వరల్డ్ కప్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ విజయంతో వరుసగా రెండోసారి అండర్ 19 వరల్డ్ కప్‌లో టీమిండియా గెలుపొందింది. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్?లో భారత్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. సఫారీ జట్టు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని, టీమిండియా అమ్మాయిలు 11.2 ఓవర్లలో 1 వికెట్? కోల్పోయి ఛేదించారు. గొంగడి త్రిష 33 బంతుల్లో 44 పరుగులు (8ఐ4) చేసి నాటౌట్‌గా నిలిచింది.
అంతకుముందు బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 82 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల విజృంభనతో సఫారీ జట్టు విలవిల్లాడింది. మికీ వాన్ (23 పరుగులు)టాప్ స్కోరర్?. నలుగురు ప్లేయర్లు పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. భారత జట్టు బౌలర్లలో త్రిష 3, పరునిక, ఆయూషి, వైష్ణవి తలో 2, షబ్నమ్ 1 వికెట్ తీశారు.

అదరగొట్టిన తెలంగాణ అమ్మాయి త్రిష

ఈ టోర్నీలో తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష అద్భుతంగా రాణించింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో దుమ్మురేపింది. ఈ టోర్నీలో సెంచరీ బాదేసింది. ఫైనల్?లోనూ మూడు వికెట్లతో రాణించి, విజయానికి కారణమై అందరి దృష్టిని ఆకర్షించింది. ఇక ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా గొంగడి త్రిష నిలిచింది.



## విజయీభవ.. దక్షిణాఫ్రికాతో అమీతుమీ తేల్చుకోనున్న భారత్




కౌలాలంపూర్: వరుస విజయాలతో మహిళల అండర్-19 ప్రపంచకప్ టోర్నీలో ఫైనల్ చేరిన యువ భారత జట్టు.. ఈ టోర్నీలో ఆదివారం బ్యూమస్ ఓవల్ వేదికగా జరుగబోయే టైటిల్ పోరులో దక్షిణాఫ్రికాతో అమీతుమీ తేల్చుకోనుంది. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో ఈ టోర్నీ బరిలో నిలిచిన మన అమ్మాయిలు.. ఆడిన ఆరు మ్యాచ్‌లలో సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించి అజేయంగా నిలిచారు.
రెండో ఎడిషన్‌నూ సొంతం చేసుకోవాలనే లక్ష్యంతో బరిలోకి దిగిన టీమ్‌ఇండియా.. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో దుమ్ము రేపుతోంది. ముఖ్యంగా భారత బౌలర్ల ధాటికి ప్రత్యర్థి జట్లు బెంబేలెత్తుతున్నాయి. లెఫ్టార్మ్ స్పిన్నర్లు వైష్ణవి శర్మ, అయూశీ శుక్లాతో పాటు పరుణిక సిసోడియా, పేసర్ జోషిత ధాటికి టీమ్‌ఇండియాతో ఆడిన జట్లు కనీసం వంద పరుగులు కూడా (ఒక్క ఇంగ్లండ్ తప్ప) చేయలేదంటే మన బౌలింగ్ ఎంత పటిష్టంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**